ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

శుక్రవారం, నవంబర్ 26, 2021

FRIDAY, THE 26TH NOVEMBER, 2021

15వ శా.స. 7వ సమావేశం, సంపుటి–8 సంచిక–4

15th L.A. 7TH SESSION, VOL–8 NO- 4

శక సంవత్సరం–1943, కార్తీకం–22

22-KARTHIKAM, 1943 – S.E.

శాసనసభ సచివాలయం
వెలగపూడి
అమరావతి – 522 238.

LEGISLATURE SECRETARIAT

VELAGAPUDI

AMARAVATI- 522 238.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

గౌరవ సభాపతి	ః	శ్రీ తమ్మినేని సీతారాం
గౌరవ ఉప సభాపతి	ః	శ్రీ కోన రఘుపతి
కార్యదర్శి	ః	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు
ఉప కార్యదర్శులు	ః	శ్రీ ఎం.విజయరాజు
		శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
		శ్రీ కె.రాజకుమార్
		శ్రీమతి ఆర్.వనితారాణి
సహాయ కార్యదర్శులు	ః	శ్రీ కె.వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
		శ్రీమతి కె.భారతి
		శ్రీమతి డి.విజయ కుమారి
		శ్రీమతి జి.భారతలక్ష్మి
		శ్రీ ఆర్.శ్రీనివాసరావు
		శ్రీమతి వై.వి.రజని
		శ్రీ వి.విశ్వనాథం
		శ్రీ ఎం.ఈశ్వరరావు
		శ్రీమతి ఎన్. ఇందిరా కుమారి
చీఫ్ రిపోర్టర్	ః	శ్రీమతి ఆర్.ఎస్.శైలజ

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

(15వ శాసనసభ)

(ఏడవ సమావేశం – ఏడవ రోజు)

శుక్రవారం, నవంబర్ 26, 2021

సభ ఉ.గం.9.07లకు ప్రారంభమైనది

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

విషయ సూచిక

		పుట సంఖ్య
1. సభ ప్రారంభం (ఉ.గం.9.07లకు)	....	5
2. గౌ.సభాపతిచే ప్రకటనలు	....	5
3. వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు	....	5–9
4. గౌ. సభాపతిచే భారత రాజ్యాంగ దినోత్సవం గురించి ప్రకటన	....	9–10
5. వాగ్రూప ప్రశ్నలు–సమాధానాల కొనసాగింపు	....	10–39
5. సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు	....	40–41
5. ఆదాయ, వ్యయ అంచనాలు (2021–22) సభకు సమర్పణ	....	41–42
6. ద్రవ్య వినిమయ బిల్లు ప్రవేశపెట్టుట, ఆమోదం (The Andhra Pradesh Appropriation (No.4) Bill, 2021)	....	42–43
7. గౌరవ ముఖ్యమంత్రిచే ప్రకటన (రాయలసీమలోని కడప, చిత్తూరు, అనంతపురం జిల్లాలతోబాటు నెల్లూరు జిల్లాలో కురిసిన వర్షాల గురించి)	....	43–54
8. ప్రభుత్వ బిల్లు ప్రవేశపెట్టుట, ఆమోదం (The Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2021)	....	55–56
9. విద్యపై లఘు చర్చ	....	56–98
10. గౌరవ సభాపతిచే ప్రకటనలు	....	98–99
11. సభా కార్యక్రమాల గణాంకాలు	....	99–100
12. సభ నిరవధిక వాయిదా(సా.5.05ని.లు)	....	100

అనుబంధం

సభా సమక్షంలో ఉంచబడిన నక్షత్రపు మరియు నక్షత్రపు గుర్తు లేని ప్రశ్నలు–సమాధానాలు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

శుక్రవారం, నవంబర్ 26, 2021

* * *

(సభ ఉదయం 9.07గంటలకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్షస్థానం వహించారు.)

ప్రకటనలు

MR.SPEAKER: Important announcement, All the Members are requested not to bring Cell phones into the House.

రాష్ట్రంలో నెలకొన్న భారీ వర్షాలు, వరదల కారణంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సహాయక చర్యలు చేపట్టేందుకు గాను పలువురు మంత్రులు జిల్లాలకు వెళ్లిన కారణంగా సభ అనుమతితో వారికి సంబంధించిన ప్రశ్నలు 2(42), 5 (45), 6(46), 7(47), 9 (49) and 10 (50) are deemed to have been answered.

ILLEGAL MINING OF SAND

L.A.Q.No.1362 (42)

Notice given by:
Sri Atchamnaidu Kinjarapu, M.L.A.
Sri Gorantla Butchaiah Chowdary, M.L.A.
Sri Nimmakayala China Rajappa, M.L.A.
Sri Anagani Satya Prasad, M.L.A.
Dr. Dola Sree Bala Veeranjaneya Swamy, M.L.A.

Will the Minister for Panchayat Raj and Rural Development & Mines & Geology be pleased to state:

QUESTION

a) whether the Government has noticed the unscientific mining by using Mechanized methods by violating the Rules by M/s JP Power Ventures Ltd., under Sustainable Sand Mining Management Guidelines, 2016; and
b) if so, the measures taken by the Government in this regard?;

Sri Peddireddy Ramachandra Reddy (Minister for Panchayat Raj and Rural Development & Mines & Geology)

a) No Sir.

b) Does not arise.

METERS TO AGRICULTURE PUMP SETS

L.A.Q.No.1367 (45)

Notice given by:
Dr. Nimmala Rama Naidu, M.L.A.

Sri Yeluri Sambashiva Rao, M.L.A.
Sri Ashok Bendalam, M.L.A.
Sri Anagani Satya Prasad, M.L.A.
Sri Atchamnaidu Kinjarapu, M.L.A.

Will the Minister for Energy, EFS&T be pleased to state:

QUESTION

a) whether the Government has noticed the resentment of farmers on fixing of Meters to Agriculture Pump sets in the State;
b) if so, the details of number of meters fixed to the Agriculture Pump sets so far and the expenditure incurred for purchase of Meters?

Sri Balineni Srinivasa Reddy (Vasu) (Minister for Energy, EFS&T)

a) No Sir. There is no resentment from the farmers on fixing of Meters to Agriculture Pump sets in the State.

b) the implementation of the scheme started from Srikakulam District as a pilot project. Accrodingly work for fixing of meters to Agriculture services was completed in Srikakulam District.

District	No. Of meters fixed to Agl. Pump sets	Expenditure incurred for purchase of meters
Srikakulam	25783	Rs.4.71Cr

POWER SUBSIDY TO AQUA FARMERS

L.A.Q.No.1399 (46) **Notice given by:**
Sri Mudunuri Naga Raja Vara Prasad Raju, M.L.A.
Sri Ponnada Venkata Satish Kumar, M.L.A.
Sri Grandhi Srinivas, M.L.A.

Will the Minister for Energy be pleased to state:

QUESTION

a) whether the Government continuing subsidy on power to the Aqua Farmers in the State;
b) if so, the quantum of amount spent by the Government from June, 2019 to till date; and
c) the quantum of amount allocated on the said scheme during 2014-2019?

Sri Balineni Srinivasa Reddy (Vasu) (Minister for Energy, EFS&T)

a) Yes Sir.

b) The quantum of amount spent by the Government from June 2019 to till date is Rs.1906.88Crs.

c) The quantum of amount allocated to the Aqua farmers during 2014-2019 is Rs.441.87Crs.

EROSION OF COASTAL AREAS OF RAZOLE CONSTITUENCY

L.A.Q.No.1405 (47) **Notice given by:**
Sri Rapaka Vara Prasada Rao, M.L.A.

Will the Minister for Energy be pleased to state:

QUESTION

a) whether it is a facvt that the sea shoreline has been eroded in Antarvedi Pallipalem Village, Sakhinetipalli Mandal of Razole Constituency;
b) whether it is also a fact that the nearby residencial areas have been inundated due to the coastal erosion; and
c) if so, the measures to be taken by the Government to prevent the same?

Sri Balineni Srinivasa Reddy (Vasu) (Minister for Energy, EFS&T)

a) Yes.

b) Yes, nearby residencial areas i.e., Pandly colony, Nidhi area, Gram Panchayath area of Antarvedi Pallipalem Village have been inundated due to the coastal erosion.

c) A detailed study by the Expert Committee will be taken up to take preventive measures for arresting coastal erosion.

WAKF PROPERTIES IN THE STATE

L.A.Q.No.1354 (49) **Notice given by:**
Dr. Dola Sree Bala Veeranjaneya Swamy, M.L.A.
Sri Ashok Bendalam, M.L.A.
Sri Atchamnaidu Kinjarapu, M.L.A.
Sri P.G.V.R. Naidu, M.L.A.

Will the Deputy Chief Minister (Minorities Welfare) be pleased to state:

QUESTION

a) whether the Government has noticed the encroachment of Wakf properties in the State;
b) the district-wise details of Wqf properties in the State; and
c) if so, the particulars of encroachments and the action being taken to protect the Wakf Properties?

Sri Amzath Basha Shaik Bepari (Deputy Chief Minister (Minorities Welfare)

a) Yes Sir,

b. & c. Statement annexed.

ANNEXURE

STATEMENT SHOWING THE DISTRICT WISE DETAILS OF WAQF PROPERTIES AND PARTICULARS OF ENCROACHMENTS

Sl. No.	Name of the District	No. of Waqf Institutions	Total Extent Ac-cts	Total Encrochments Ac-cts
1	2	3	4	5
1	Srikakulam	41	1671.22	1376.69
2	Vizianagaram	36	23.54	0
3	Visakhapatnam	80	7800.61	4399.37
4	East Godavari	185	1810.7	1659.17
5	West Godavari	137	971.23	667.31
6	Krishna	372	2663.56	984.08
7	Guntur	309	3670.83	797.03
8	Prakasam	237	4321.52	3299.25
9	SPSR Nellore	208	1279.5	1040.21
10	Chittoor	186	6671	4894.19
11	Anantapuramu	330	10340	7087.45
12	YSR Kadapa	277	1960.27	371.46
13	Kurnool	1104	22599.9	5017.99
	Total	**3502**	**65783.83**	**31594.2**

NEERU-CHETTU PROGRAMME

L.A.Q.No.1432 (50) **Notice given by:**

Dr. Dola Sree Bala Veeranjaneya Swamy, M.L.A.
Sri Atchamnaidu Kinjarapu, M.L.A.
Sri Anagani Satya Prasad, M.L.A.
Sri Gorantla Butchaiah Chowdary, M.L.A.

Will the Minister for Water Resources Department be pleased to state:

QUESTION

a) whether it is a fact that bills for the works done under Neeru-Chettu programme are not settled;
b) if so, the District-wise details of works done under the said programme together with the amounts; and
c) the time by which the said bills will be settled?

Sri Poluboina Anil Kumar (Minister for Water Resources (Irrigation)

a) Bills for the works done under Neeru-Chettu programme are being settled as per the procedure.

b) District wise details are Annexed.

c) The V&E authorities have verified 766 Nos of works in all Districts and furnished the report. Out of all the 766 works, total amount of recovery proposed as Rs.22.66Crores in 595 works and Rs.6.49Crores towards rejection of 150 Nos of substandard quality of works. Total amount proposed for recovery / rejection works out to Rs.29.15Crores in 766 works. The total estimate cost of 766 works is Rs.106Crores. The V&E authorities have also stated that large irregularities observed in Neeru-Chettu works in V&E report. The Government ordered for verification of all works of 28,857 Nos (excluding 766 Nos verified by the V&E) by the teams constituted by the District Collectors with the Engineers of Engineering Departments other than WRD. Soon after completion of the verification of the works the payment will be done.

ANNEXURE

The District wise and Category wise details of the bills to be settled under Neeru-Chettu Programme

S. No	Name of the District	1) Structures, gates and repairs by taking approval from the competent authority		2) De-siltation in accordance with the directions and approval of competent authority		3) Other works		Total (1+2+3)	
		No of the Works	Amount Rs. in Works	No of the Works	Amount Rs. in Works	No of the Works	Amount Rs. in Works	No of the Works	Amount Rs. in Works
1	Srikakulam	573.00	1740.37	550.00	2859.48	493.00	718.65	1616.00	5318.50
2	Vizianagaram	197.00	1176.36	147.00	495.60	259.00	1656.12	603.00	3328.08
3	Visakhapatnam	253.00	1692.18	204.00	1131.75	258.00	1626.33	715.00	4450.26
4	East Godavari	247.00	1601.80	268.00	1620.30	203.00	1470.64	718.00	4692.75
5	West Godavari	1224.00	7837.72	1315.0	6359.27	314.00	977.12	2853.00	15174.1
6	Krishna	330.00	1529.36	928.00	4403.01	1549.0	7271.28	2807.00	13203.7
7	Guntur	183.00	1500.10	264.00	1186.98	124.00	841.51	571.00	3528.59
8	Prakasam	607.00	4088.25	467.00	2430.41	492.00	2313.09	1566.00	8831.74
9	Nellore	1844.00	12948.4	510.00	2739.77	1070.0	6529.33	3424.00	22217.5
10	Chittoor	2873.00	11428.6	362.00	845.34	2151.	7400.55	5386.00	19674.4
11	YSR Kadapa	723.00	5835.92	846.00	5549.73	354.00	2992.37	1923.00	14378.0
12	Kurnool	1128.00	9164.96	2506.	20904.5	1815.	16685.5	5449.00	46754.9
13	Anantapur	441.00	3883.37	341.00	2532.39	444.00	2773.27	1226.00	9789.03
	Total	**10623.00**	**64427.3**	**8708.00**	**53058.50**	**9526.00**	**53255.70**	**28857.00**	**170741.00**

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ः భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈ రోజు ఉదయం గం.11.00లకు కమిటీ హాలు నెం.1లో డా.బాబాసాహెబ్ అంబేడ్కర్ గారి సేవలను స్మరించుకునే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైనది. సభ్యులందరూ ఈ కార్యక్రమానికి హాజరు కావలసినదిగా కోరుచున్నాము.

భారత రాజ్యాంగ దినోత్సవం

395 అధికరణలు, 22 భాగాలు, 8 షెడ్యూళ్లు కలిగి ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల సుదీర్ఘకాలం పాటు రచింపబడిన భారత రాజ్యాంగాన్ని 1949వ సంవత్సరం నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది.

ఆనాటి భారత సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితుల పట్ల పూర్తి అవగాహన కలిగి, ప్రపంచ రాజ్యాంగాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, రాజ్యాంగ రచనా సంఘం అధ్యక్షులుగా తమ కర్తవ్యాన్ని సమర్థవంతంగా నిర్వహించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ 125వ జయంతిని పురస్కరించుకొని రాజ్యాంగం ఆమోదింపబడిన నవంబరు 26వ తేదీని రాజ్యాంగ దినోత్సవంగా భారత ప్రభుత్వం 2015లో ప్రకటించింది. అప్పటినుండి ప్రతి సంవత్సరం నవంబరు 26వ తేదీన మనం రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నాం.

రాజ్యాంగంలో పొందు పరచబడిన ఆదేశ సూత్రాలను అనుసరించి దేశంలోని బలహీన వర్గాలు, వృద్ధులు, మహిళలు, బాలల సంక్షేమం కోసం పాటుపడే బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. ఈ బాధ్యతను గుర్తెరిగి నవరత్నాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ సంక్షేమ రాజ్యస్థాపనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోని మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా మన ప్రభుత్వం నిలిపింది అని చెప్పడానికి నేను చాలా గర్వపడుతున్నాను.

రాజ్యాంగం మనకు ప్రసాదించిన హక్కులు, అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు పౌరులందరూ తమ బాధ్యతలను గుర్తెరిగి నడుచుకుంటూ రాజ్యాంగ నిర్మాతలు ఆశించిన ఆదర్శవంతమైన సమాజాన్ని స్థాపించగలరు అని ఆకాంక్షిస్తూ 72వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గౌరవ సభ్యులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

ఉ. 9.10

MR.SPEAKER: Now, let us take up Question Hour. Question No.1394 (41).

వైయస్ఆర్ కాపు నేస్తం

ప్రశ్న నం.1394 (41)

సర్వశ్రీ జక్కంపూడి రాజా, పర్వత శ్రీ పూర్ణ చంద్రప్రసాద్, కొట్టు సత్యనారాయణ, కిలారి వెంకట రోశయ్య – ఎమ్మెల్యేలు

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) 2019 నుండి ఇప్పటివరకు వైఎస్ఆర్ కాపు నేస్తం పథకం క్రింద లబ్ధి పొందిన వ్యక్తుల సంఖ్య వివరాలేమిటి?

ఆ) అయితే, సదరు పథకం క్రింద ప్రభుత్వం ఖర్చు చేసిన విధుల వివరాలేమిటి?

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ) గారి సమాధానం

వరుస సంఖ్య	సంవత్సరం	చెల్లింపు చేయబడిన లబ్ధిదారుల సంఖ్య
1.	2019-20	3,27,349
2.	2020-21	3,27,244
మొత్తం		6,54,593

2019-20 మరియు 2020-21 సంవత్సరాలకు వైఎస్సార్ కాపు నేస్తం క్రింద మొత్తం 6,54,593 మంది కాపు లబ్ధిదారులు ప్రయోజనం పొందారు.

2019-20, 2020-21కు గాను కాపు నేస్తం కింద కాపు కమ్యూనిటీకి సంబంధించి కాపు, తెలగ, బలిజ, ఒంటరి మహిళలకు ఆర్థిక సహాయం నిమిత్తం ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డిబిటి) ద్వారా రూ.981.89కోట్ల మొత్తం విడుదల చేయడమయింది.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ः జక్కంపూడి రాజా, పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్.

(ఇరువురు సభ్యులు అందుబాటులో లేరు)

శ్రీ కొట్టు సత్యనారాయణ (SRI KOTTU SATYANARAYANA) (తాడేపల్లిగూడెం)ः ధన్యవాదాలు అధ్యక్షా. ఈ రోజు ఏ రాష్ట్రం అయినా, గతంలో ఎన్ని రాజ్యాలు చూసినా రామరాజ్య పాలన జరగాలని ప్రతి ఒక్కరూ కోరుకున్నా, సమ సమాజ పాలన జరిగినప్పుడే అది రామరాజ్యంగా, ప్రజలందరూ సంతోషపడే పరిపాలనగా గుర్తిస్తారు. కాపు నేస్తం పేరు మీద ప్రభుత్వం ముందుకొచ్చి గత రెండు సంవత్సరాల నుంచి ఆర్థిక సహకారం అందిస్తోంది. ఇది ఎన్నికల్లో ఇచ్చిన హామీ కాదు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు రాష్ట్రంలో కాపు, ఒంటరి, బలిజ, తెలగ, సామాజిక వర్గాలన్నింటినీ ఒకే కులంగా గుర్తించారు. ఇది రాష్ట్రంలోనే అతి పెద్ద సంఖ్య కలిగిన కులంగా గుర్తింపబడింది. సాధారణంగా మా గ్రామాల్లో కాపు వర్గాలకు సంబంధించిన స్త్రీలు ఎక్కువగా బయటకు రాకుండా, కుటుంబ కట్టుబాట్లు కానీయండి, ఆచార వ్యవహారాలు కానీయండి, ఆర్థికంగా ఎంత వెనకబడి ఉన్నా ఆ వెనుకబాటుతనాన్ని బయటకు చూపించకుండా వాళ్లల్లో వాళ్లే మధనపడి సరిపెట్టుకుని, ఎక్కడ కూడా కుటుంబ గౌరవం తగ్గకుండా ఉండాలనే ఆలోచనతో వ్యవహరిస్తున్న తీరును గౌరవ ముఖ్యమంత్రిగారు గమనించి, ఆయన అధికారంలోకి వచ్చిన తరవాత నవరత్నాల పేరుతో చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో ఈ కాపు నేస్తం లేదు. ఆయన

ముఖ్యమంత్రి అయిన తరవాత ఈ నవరత్నాలన్నీ ప్రకటించిన తేదీకి ఇవ్వడం వలన ప్రజలంతా ఎంతో సంతోషపడుతున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు 45నుంచి 60సంవత్సరాల మధ్య వయసున్న అక్క చెల్లెమ్మలకు వైఎస్సార్ చేయూత ద్వారా ఏ విధంగా మనం సాయం చేస్తున్నామో, అదే విధంగా కాపు సామాజికవర్గం వారు కూడా ఆర్థికంగా బలపడలేదు కాబట్టి, వారి జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడే విధంగా వారికి కూడా కాపు నేస్తాన్ని అమలుచేద్దామని, ముఖ్యమంత్రిగారు ఎన్నికల హామీగా కాకుండా అధికారంలోకి వచ్చిన తరవాత ప్రజల అవసరాలను గుర్తించి కాపు సామాజికవర్గానికి కాపు నేస్తం పథకాన్ని కూడా అందించడం వలన మా కాపు సామాజికవర్గమంతా చాలా సంతోషపడుతున్నారు.

2014లో నారా చంద్రబాబునాయుడుగారు, అత్యధిక సంఖ్యా బలం కలిగిన కాపుల ఓట్లన్నీ గంపగుత్తగా వేయించుకునేందుకు కొన్ని హామీలిచ్చి, ఆనాడు కాపు సామాజిక వర్గానికి చెందిన పెద్దలెవ్వరూ వెళ్లి వారిని అడక్కుండానే, ఆయనేదో కాపు సామాజిక వర్గాన్ని ఉద్ధరించడానికి అన్నట్టు కాపులను బీసీ కులంలో కలుపుతాను, బీసీ స్టేటస్ ఇస్తానని ప్రజలను వంచించారు. అంతే కాదు, సంవత్సరానికి రూ.1000కోట్లు ఇస్తానని, ఐదు సంవత్సరాల కాలంలో రూ.5,000కోట్లకు బదులు ఆయన ఇచ్చిన మొత్తం రూ.1844.77కోట్లు. అంటే, బీసీ స్టేటస్ ఇస్తానని గాలికొదిలేయడం, ప్రజలను మోసం చేయడం. కాపు సామాజిక వర్గాన్ని మోసం చేయడమే కాకుండా, మా కులానికి సంబంధించిన పెద్దలు ముద్రగడ పద్మనాభం గారు, ఆనాడు ఆయన నిస్వార్థంగా, "అయ్యా చంద్రబాబునాయుడు గారూ మేము కోరుకోకపోయినప్పటికీ మీరు కాపులను బీసీల్లో చేరుస్తానని ఆనాడు ఉదారంగా హామీ ఇచ్చారు, ఇచ్చిన హామీ ప్రకారం మా సోదరులంతా మిమ్మల్ని గెలిపించారు, మా విశ్వాసాన్ని మేము చూపెట్టుకున్నాం, కానీ మీరు ఇచ్చిన మాటను నిలబెట్టుకోకుండా మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు, దయచేసి అలా చేయకండి. మా జాతిని ఉద్ధరించేలా, మేము కొంచెం ఆర్థికంగా ఎదిగేలా, చదువుకున్న మా పిల్లలకు ఉద్యోగాలు రావాలనే ఉద్దేశంతో మీరు "బీసీ రిజర్వేషన్" ఇస్తానన్నారు, దానిని మీరు అమలుచేయండని" ఆనాడు ముద్రగడ పద్మనాభంగారు కోరారు. కోరడమే కాకుండా దానికి సంబంధించి వారందరి ప్రోత్సాహంతో దీనిని ఒక ఉద్యమంలా తీసుకురావాలనే ప్రయత్నం చేసినప్పుడు.... ఈ సమావేశాల్లోనే చూశాము. సభలో గౌరవ సభ్యులెవరూ అనని మాటను అన్నట్లుగా చంద్రబాబునాయుడుగారు చిత్రీకరించి, రాజకీయ లబ్ధి కోసం బయటికెళ్లి ప్రచారం చేయడం, ఎల్లో మీడియా ప్రచార మాధ్యమాలతో ప్రజల్లోకి ఒక తప్పుడు సమాచారాన్ని తీసుకెళ్లే (బెల్) ప్రయత్నం చేశారు. కానీ, ఆనాడు ముద్రగడ పద్మనాభం గారి కుటుంబ సభ్యులు "కాపులను బీసీల్లో చేర్చాలన్న ఉద్యమంలో" భాగస్వాములైతే వారి భార్యను, కోడలిని, కొడుకును, సభలో ఉచ్ఛరించడానికి ఉపయుక్తం కాని భాష, తిట్లతో వాళ్లను పట్టుకుని ఏ రకంగా తీసుకెళ్లారో మనకు తెలుసు. మొన్న నారా చంద్రబాబునాయుడు గారి బయట ప్రచారాన్ని చూసిన తరవాత ముద్రగడ పద్మనాభంగారు ఒక లేఖ రాశారు. "నారా చంద్రబాబునాయుడుగారూ, మీరు అనని మాటను అన్నట్టుగా బయటకొచ్చి ప్రచారం

చేస్తున్నారు, ఆరోజు మీరు ఇచ్చిన వాగ్ధానాన్ని నెరవేర్చండయ్యా, మా వాళ్లకు ఉపకారం చేయండయ్యా, మేమంతా ఆర్థికంగా వెనకబడి ఉన్నామయ్యా, మీరు గనుక బీసీ స్టేటస్ ఇచ్చినట్లయితే మీ కాళ్లు కడిగి నెత్తిమీద చల్లుకుంటామయ్యా" అని శాంతియుతంగా ఆరోజు ఆయన చెప్పిన సందర్భం. ఇవాళ ఆయన అడుగుతున్నారు. ఆనాడు నా భార్యను, కోడలిని, కొడుకును ఏ రకంగా మీరు చిత్రీకరించారో, ఈరోజు ఏమీ లేకుండా, మీరు ప్రజల్లో ఏదో సానుభూతి పొందడానికి ఇటువంటి డ్రామాలు వేస్తున్నారా అని ఆయన ఈరోజు నిలదీస్తున్నారు. ఈ రోజు మనవి చేసేదేమంటే, ముఖ్యమంత్రిగారు ఎంతో ఉదారంగా, కాపు సామాజిక వర్గానికి సంబంధించి 6,54,593మందికి రూ.981.89కోట్లు కాపు నేస్తం ద్వారా ఈ రెండు సంవత్సరాల్లో అందజేయడమే కాకుండా, తాడేపల్లిగూడెంలో జగన్మోహన్‌రెడ్డిగారు పాదయాత్రకు వచ్చినప్పుడు కాపులకు సంవత్సరానికి రూ.2,000కోట్లు ఇస్తామని చెప్పారు. ఎందుకంటే పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం నుంచి తూర్పు గోదావరి జిల్లా వరకు కాపు సామాజిక వర్గానికి ఎక్కువ సంఖ్యా బలం ఉంది.

ఉ. 9.20

మొట్టమొటిసారిగా పెద్దలు అందరూ వచ్చి సత్యనారాయణ గారూ మనం జగన్మోహన్ రెడ్డి గారిని కలవాలి, ఇవాళ కాపు ఉద్యమం జరుగుతోంది కదా దీనిపై జగన్మోహన్ రెడ్డి గారి అభిప్రాయం ఏమిటో తెలుసుకుందామని అన్నారు. జగన్మోహన్ రెడ్డి గారి దగ్గరి నుంచి ఏమైనా హామీ పొందుదామని నా దగ్గరకు వచ్చారు. అందరం కలిసి జగన్మోహన్ రెడ్డి గారి దగ్గరకు వెళ్లి అడిగినపుడు, జగన్మోహన్ రెడ్డి గారు ఎంత నిజాయితీగా మాట్లాడారంటే, "నారా చంద్రబాబు నాయుడు మాదిరిగా అవసరార్థం వాడుకుని మోసం చేసే ఆలోచన నేను చేయను, ఏమి చేసినా నిజాయితీగా ప్రజల్లో నిలబడిపోయే విధంగా ఆలోచించి చేద్దామని" అన్నారు. దానికి మా కాపు సామాజిక వర్గ సోదరులంతా ఆశ్చర్యపోయారు.

కాపులను బీసీ కేటగిరిలో చేర్చమని చెబుతున్నారు, ఇది రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న అంశం కాదు, దీనికి సంబంధించి కేంద్రంలో నేషనల్ బీసీ కమీషన్ రిపోర్ట్ వచ్చిన తరవాత, పార్లమెంట్‌లో పదవ షెడ్యూల్‌లో చేర్చిన తరవాత గానీ మనం డిక్లేర్ చేయడానికి వీలు కాదు. దీనికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తే మనం చేసుకోవచ్చు. మన ప్రభుత్వం వచ్చిన తరవాత దీనిపై తగిన ప్రయత్నాలు చేద్దామని నిజాయితీగా చెప్పారు.

బయటకు వచ్చి మా వాళ్లందరితో మేము మాట్లాడుకుంటే నిజంగా చంద్రబాబు నాయుడు గారికి, జగన్మోహన్ రెడ్డి గారికి ఎంతో వ్యత్యాసం ఉందని, జగన్మోహన్ రెడ్డి గారిలో ఎంతో నిజాయితీ ఉందని అనుకున్నాం. ఆయన పాదయాత్ర చేస్తున్నారు ఎన్నికలు దగ్గరలో ఉన్నాయి. అయినా, ఏదో ఉదారంగా మాట ఇచ్చేసి, ఎన్నికలు అయిపోయిన తరవాత చూసుకుందాం అనే ఆలోచన చేయకుండా, నిజాయితీగా ఆయన ఆలోచనా విధానం చూసిన తరవాత, వారు కోరుకున్నది

నెరవేరుతుందని అనిపించక పోయినా జగన్మోహన్ రెడ్డి గారి దగ్గర ఉన్న నిజాయితీని అందరం మెచ్చుకున్నాం. ఆ తరవాత జగ్గంపేటలో జరిగిన మీటింగ్‌లో జగన్మోహన్ రెడ్డి గారు అనౌన్స్ చేశారు.

Kapu Welfare Development Corporation ద్వారా గత ఇరవై ఆరు నెలల నుంచి వివిధ పథకాల ద్వారా రూ.5,657.08 కోట్ల లబ్ధి చేకూర్చాము. ఇతర పథకాల ద్వారా 59,63,420 మంది కాపు సామాజిక వర్గానికి చెందిన లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా రూ.12,124.57 కోట్లు అందించాము.

గత ఐదు సంవత్సరాల తెలుగుదేశ ప్రభుత్వ పరిపాలనా కాలంలో ఏ కార్యక్రమం చేసినా లంచం లేకుండా, వారి స్వార్థం లేకుండా, ఏ పథకం అమలు జరిగేది కాదు. లక్ష రూపాయల రుణం కావాలంటే రూ.10,000లో, రూ.15,000లో లంచం సమర్పించుకుంటేనే జన్మభూమి కమిటీ సభ్యులు సంతకం పెట్టేవారు. పింఛను మంజూరు చేయాలన్నా అదే పరిస్థితి.

ఇవాళ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి పరిపాలనలో ఏ పథకమైనా పారదర్శకంగా, లంచాలకు తావు లేకుండా, రాజకీయాల ప్రమేయం లేకుండా, కుల మతాలకు అతీతంగా న్యాయం చేయాలనే దృక్పథంతో మన ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టారు. లబ్ధిదారులు ఎవరూ ఎవరి దగ్గరకు వెళ్లకుండా వారి ఇళ్ల వద్దకే కాపు నేస్తం పథకం ద్వారా కాపు సామాజిక వర్గానికి న్యాయం చేసే విధంగా వాలంటీర్, సచివాలయ వ్యవస్థ ఉందని తెలియజేస్తున్నాను.

కాపు నేస్తం పథకం ద్వారా మన ముఖ్యమంత్రి గారు చేస్తున్న సహకారానికి మేమంతా చాలా సంతోషంగా ఉన్నాం. కాపు సామాజిక వర్గం తరఫున, కాపు, ఒంటరి, బలిజ వర్గాల తరఫున ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. కాపు సామాజిక వర్గానికి చెందిన యువకులను ముఖ్యమంత్రి గారు ఆదుకుంటున్నారు. కాపు నేస్తం పథకంతోపాటు కాపు యువతకు ఆర్థిక సహకారం అందించే విధంగా, కాపులకు సంబంధించి గతంలో ఉన్న పథకాలు కూడా అమలు చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కిలారి వెంకట రోశయ్య (SRI KILARI VENKATA ROSAIAH)(పొన్నూరు): అధ్యక్షా, కాపు నేస్తం పథకం కింద ఎంత మంది లబ్ధి పొందారో మంత్రి గారు వివరించారు. ఈ రాష్ట్రంలో అత్యధిక సామాజిక వర్గం కాపు సామాజిక వర్గం ఉంటుందని అందరికీ తెలిసి విషయమే. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎన్నో దశాబ్దాలుగా కాపులు చాలా వెనుకబడి ఉన్నారు. కాపులు ఏమైనా లబ్ధి పొందారు అంటే అది రాజశేఖర్ రెడ్డి గారి హయాంలోనే. ఈరోజు జగన్మోహన్ రెడ్డి గారి హయాంలో కాపులకు ఎంతో కొంత లబ్ధి చేకూరుతోంది.

రాజకీయ లబ్ధి పొందడానికి కాపులను గత ప్రభుత్వం ఉపయోగించుకుందని ఇప్పుడే గౌరవ సభ్యులు కొట్టు సత్యనారాయణ గారు చెప్పారు. ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి గారు ఏదైతే మాట ఇచ్చారో ఆ మాటల్లో ఎంతో నిజాయితీ ఉంది. గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు గారు కాపుల

ఓట్లను వాడుకోవడం కోసం కాపులకు బీసీ స్టేటస్ ఇస్తానని ఓట్లు పొందిన తరవాత నిలువునా మోసం చేసిన వైనం ఈ రాష్ట్ర ప్రజలందరూ గమినించారు. కాపులకు బీసీ స్టేటస్ ఇవ్వడంలో రాజ్యాంగపరమైన చిక్కులు ఉన్నాయని, అది సాధ్యపడదని నిజాయితీగా జగన్మోహన్ రెడ్డి గారు చెప్పారు. కాపులందరినీ ఆర్థికంగా ఆదుకుంటానని, సంవత్సరానికి రూ.2,000 కోట్ల చొప్పున ఐదు సంవత్సరాలకు పది కోట్ల రూపాయలు ఇస్తానని, అంత కన్నా ఎక్కువే ఇస్తానని కూడా చెప్పారు. ఈ రెండున్నర సంవత్సరాలల్లో వివిధ పథకాల ద్వారా కాపులకు దాదాపు రూ.12,000 కోట్లకు పైగా అందించారు.

రాష్ట్రంలో 27, 28 మంది కాపులు ఎన్నికల్లో గెలుపొంది ఎమ్మెల్యేలుగా ఈ సభలో ఉన్నారు. రాష్ట్రంలో ఎంతమంది కాపు సామాజిక వర్గం ఉన్నారో దానికి అనుగుణంగానే కాకుండా జగన్మోహన్ రెడ్డి గారు అంతకన్నా ఎక్కువ సీట్లు ఇచ్చారు. అందులో ఎక్కువ మందే గెలుపొందారు. గత ప్రభుత్వంలో కాపు సామాజిక వర్గ శాతానికి అనుగుణంగా సీట్లు ఇవ్వలేదు. కాపు సామాజిక వర్గానికి రాజ్యాంగ పరంగా, రాజకీయ పరంగా ఎప్పుడూ పదవులు ఇవ్వలేదు. కానీ జగన్మోహన్ రెడ్డి గారి మంత్రివర్గంలో ఒక ఉప ముఖ్యమంత్రి పదవి, ఐదుగురు మంత్రులు కాపు సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారు.

గత ప్రభుత్వం ఏ విధంగా కాపులను మోసం చేస్తూ వచ్చిందో, రాజకీయంగా వాడుకోవాలని ప్రయత్నం చేసిందో అందరికీ తెలుసు. ఆనాడు ముద్రగడ పద్మనాభం గారిని వేధించి, వారి కుటుంబ సభ్యులను రోడ్డుకీడ్చి, వారిని పోలీసులచే కొట్టించి, బూతులు తిట్టించి రోడ్డు మీద పడేశారో రాష్ట్రం మొత్తం చూసింది. నిన్న కూడా సభలో జరగని సంఘటన జరిగినట్లుగా బయట దొంగ ఏడుపు ఏడ్చి రాష్ట్రం మొత్తం తిరగాలనే ఒక ప్రయత్నం చేశారు. ఈనాడు చంద్రబాబు నాయుడు గారు చేసిన విధంగా ఆనాడు దముద్రగడ పద్మనాభం గారు చేయలేదు. రాజకీయంగా వాడుకోవాలని, రాజకీయంగా లబ్ధి పొందాలని ముద్రగడ పద్మనాభం గారు ప్రయత్నం చేయలేదు. చంద్రబాబు నాయుడు గారు ఏదైతే మాట ఇచ్చిన మాటను నిలబెట్టుకోమని ముద్రగడ పద్మనాభం గారు కోరారు.

ముద్రగడ పద్మనాభం జేఏసీలో గుంటూరు తరఫున నేను కూడా పని చేశాను. ఆనాడు ప్రతి పక్ష నాయకుడిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి గారి దృష్టికి కూడా తీసుకొచ్చాం. ఇవాళ వారు కాపులకు రాజకీయంగా ఏ విధంగా ప్రాముఖ్యత ఇస్తున్నారో మనకు తెలుసు.

ఆనాడు మంజునాథ కమిటీ వేసి ఆ కమిటీ రిపోర్టుపై చైర్మన్ గారి చేత సంతకం చేయించ కుండా, కమిటీ సభ్యులచే సంతకాలు పెట్టించి డూప్లికేట్ రిపోర్టులు తీసుకొని, ఆ రిపోర్టును కేంద్ర ప్రభుత్వానికి చంద్రబాబు నాయుడు గారు పంపడం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. కేంద్ర ప్రభుత్వం Economically Weaker Sections (EWS) కు పది శాతం రిజర్వేషన్ ఇస్తే అందులో ఐదు శాతం కాపు రిజర్వేషన్‌కు ఇస్తామని ఎన్నికల ముందు మార్చి 2019న చెప్పారు. EWS Scheme లో కాపులకు ఐదు శాతం రిజర్వేషన్ ఇస్తామని మరలా కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. “కాపులను బీసీల్లో

చేరుస్తామని చెప్పారు, మరలా ఈడబ్ల్యూఎస్‌లో ఐదు శాతం అడుగుతున్నారు, అసలు కాపులు బీసీలా? ఓసీలా? " అని కేంద్ర ప్రభుత్వం నుంచి లేఖ వచ్చింది.

ఉ. 9.30

చంద్రబాబునాయుడుగారు ఆ లేఖను దాచిపెట్టి ఎక్కడా చెప్పకుండా ఎన్నికల్లో లబ్ధి పొంది కాపులను ఏ విధంగా మోసం చేశారో మనందరం చూశాం. ఆరోజు EWSకి 5శాతం రిజర్వేషన్ అన్నారు. ఫార్వర్డ్ క్యాస్ట్‌ల్లో చాలా కులాలు ఉన్నాయి. కాపులలో ఆర్థికంగా వెనుకబడిన కులాలు చాలా ఉన్నాయి. సామాజిక వర్గాల్లో గొడవలు సృష్టించే ప్రయత్నం ఆనాడు చేశారు. "మంజునాథ" కమిటీ రాష్ట్రంలో ప్రతి జిల్లాకు పర్యటించింది. గుంటూరు జిల్లాకు వచ్చినప్పుడు నేను వారిని కలిసి "కాపులు వెనుకబడిపోయారని" చెబితే వారు "ఇది కాపుల కోసం వేసిన కమిషన్ కాదు, మీకు ఎవరు చెప్పారు" అని అన్నారు. కాపులను చంద్రబాబునాయుడుగారు ఏవిధంగా మోసం చేశారో ఈ రాష్ట్ర ప్రజలందరూ తెలుసుకున్నారు. అంత ఉద్యమం జరిగినా కూడా చంద్రబాబునాయుడుగారికి అనుబంధంగా ఉన్న వ్యక్తులు కాపుల గురించి ఎక్కడా మాట్లాడలేదు. ఇవాళ ఎవరి ప్రమేయం లేకుండా అన్ని సంక్షేమ పథకాలు ప్రతి గ్రామంలో నేరుగా వాలంటీర్ వ్యవస్థ ద్వారా కాపులందరికీ అందుతున్నాయి. జగన్మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజున ఒక్కటే మాట చెప్పారు "నా ప్రభుత్వంలో అందరూ నా వాళ్లే, ఏ ఒక్క వర్గానికో, ఏ ఒక్క మతానికో, ఏ ఒక్క కులానికో నేను పరిమితం కానని" చెప్పారు. దానికి అనుగుణంగానే వారు పని చేస్తున్నారు. కానీ గత ప్రభుత్వం అలా చేయలేదు. అందరూ నా వాళ్లే అని జగన్మోహన్‌రెడ్డిగారంటే, దానికి విరుద్ధంగా "నా వాళ్లే కావాలి, నా వాళ్లే లబ్ధి పొందాలి, నా వాళ్లే ఉండాలి" అన్న విధంగా వారు గతంలో పనిచేయడం జరిగింది. కానీ ఈ రోజు రాష్ట్రంలో ఎన్ని ఎలక్షన్లు జరిగినా జగన్మోహన్‌రెడ్డిగారు సామాజిక న్యాయం పాటించడం వలన అత్యధిక మెజారిటీ వచ్చింది. అంబేడ్కర్ జయంతి రోజున రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నాం. దానికి అనుగుణంగా సామాజిక న్యాయంతోపాటు అంబేడ్కర్ ఆశయాలు ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు పాటిస్తున్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా ఈ రాష్ట్రంలో అన్ని వర్గాలను సమన్యాయంతో పాలించాలి, సమన్యాయంతో చూడాలనే ఉద్దేశం జగన్మోహన్‌రెడ్డి గారిది. ఇవాళ రాష్ట్రంలో కాపు నేస్తం కింద 6,54,000 మందికి రూ.989కోట్లు మంజూరు చేశారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా 26లక్షల మందికి రూ.5057కోట్లు మంజూరు చేశారు. రైతు భరోసా కింద రూ.12,000కోట్లు మంజూరు చేశారు. ముఖ్యమంత్రి గారు ఆ రోజు సంవత్సరానికి రూ.2000కోట్లు చొప్పున ఐదు సంవత్సరాలలో రూ.10,000కోట్లు ఇస్తామని మాట ఇచ్చారు. కానీ ఇప్పటికే రూ.12,650కోట్లు ఇచ్చారు. అదే గత తెలుగుదేశ ప్రభుత్వం ఐదు సంవత్సరాలకు రూ.5000కోట్లు ఇస్తామని వారు రూ.1844కోట్లు మాత్రమే ఇచ్చారు. ఎంత వ్యత్యాసం ఉందో చూడండి. వారు ఇంకా ప్రజలను మోసం చేస్తున్నారు. ఇవాళ కాపులను వారు ఓటు బ్యాంకుగా మార్చుకోవాలనే ప్రయత్నం చేశారు, అది తిరగబడింది. కానీ జగన్మోహన్‌రెడ్డిగారు మాట ఇచ్చిన ప్రకారం పని చేస్తున్నారు. మేము ఒక్కటే చెబుతున్నాం. ఇవాళ జగన్మోహన్‌రెడ్డిగారు కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా పని

చేస్తున్నారు. కాపులను పైకి తీసుకు రావాలని, ఒక్క కాపులనే కాదు, మిగతా సామాజిక వర్గాల్లో ఉన్న వారందరికీ సామాజిక న్యాయం చేయాలనేది జగన్మోహన్‌రెడ్డిగారి ఆశయం. వారి ఆశయం నెరవేర్చుటకు మేమందరం కృషి చేస్తామని తెలియజేస్తున్నాను. నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ (SRI CHELLUBOINA SRINIVASA VENOGOPALA KRISHNA) : అధ్యక్షా, గౌరవ సభ్యులు కాపు నేస్తం ద్వారా కాపు సామాజిక వర్గానికి జరుగుతున్న మేలు గురించి చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన తరవాత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు తీసుకున్న నిర్ణయాలను చాలా చక్కగా వివరించారు. గత పాలకులకు ఉన్న ఆలోచన ధోరణి, నేడు మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారికి ఉన్న ఆలోచన ధోరణికి మధ్య ఉన్న తేడాను స్పష్టంగా వారు తెలియజేశారు. చంద్రబాబునాయుడు గారు ఓట్ల కోసం ఎలా సత్యదూరమైన మాటలు మాట్లాడారో, చెప్పింది ఏదీ చేయకర్లేదు, ఓట్లు వేసిన వారు మళ్లీ మనల్ని అడగలేరనే భావన ఆయనది అయితే, ఇచ్చిన మాట మీద నిలబడాలి, రాజకీయాల్లో ఒక చరిత్ర సృష్టించాలి అనే ఆలోచన వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డిగారిదని సభ్యులు చెప్పినప్పుడు చాలా ఆనందం వేసింది. కాపు నేస్తం గురించి సభ్యులు కొట్టు సత్యనారాయణ గారు చెప్పారు. "కట్టుబాట్ల ముసుగులో కాపు మహిళ పడుతున్న కష్టాన్ని" ముఖ్యమంత్రిగారు మనసుతో చూశారు. అందుచేత 45సంవత్సరాలు పైబడి, 60 సంవత్సరాల లోపు మహిళలకు కుటుంబ భారం పెరిగిన నేపథ్యంలో వారిని ఆదుకోవాలని ముఖ్యమంత్రిగారు భావించారు. ఆ మహిళ, కుటుంబాన్ని గొప్పగా చూసుకోవడం, తన ఆత్మ గౌరవం దెబ్బతినకుండా ఉండటం కోసం సంవత్సరానికి రూ.15000లు చొప్పున ఐదు సంవత్సరాలకు రూ.75000లు ఇస్తున్నారు. కాపు నేస్తం ద్వారా అనేక మంది మహిళలు చిరు వ్యాపారులుగా మారి వారు కుటుంబ పోషణ చేసుకుంటున్నారని స్పష్టంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. కాపు నేస్తం ద్వారా 2019-20 సంవత్సరానికి గాను 2,56,966 అప్లికేషన్లు వచ్చాయి. అందులో 2,35,873 మంది అర్హులైన లబ్ధిదారులు ఉన్నారు. ముఖ్యమంత్రిగారు ఒక్కటే ఆలోచించారు. కాపు నేస్తం ప్రకటించిన నాటికి, ఇంకా కొంతమంది అప్లికేషన్లు పెట్టుకోలేదు, వాళ్లు మిస్ అవ్వడానికి వీలు లేదని, పేదరికాన్ని ప్రామాణికంగా తీసుకొని, ఆరోజు ఆ పథకాన్ని పొందలేని వారిని వెతికి మళ్లీ లబ్ధి చేకూర్చారు. రెండవ విడతలో 1,02,232 మంది అప్లై చేసుకుంటే 91,476మంది అర్హులు అయ్యారు. కాపు నేస్తం ద్వారా మొదటి సంవత్సరం రూ.491.02కోట్లు మంజూరు చేశారు. 2020-21 సంవత్సరానికి సుమారు 3,27,244మందికి రూ.490.87కోట్లు మంజూరు చేశారు. వీరి కష్టాలు చూసి ప్రత్యేకమైన కార్పోరేషన్ల ద్వారా రెండు సంవత్సరాలకు రూ.981.89లు మంజూరు చేశారు. ప్రభుత్వానికి కాపు సామాజిక వర్గం పట్ల, సామాజిక అభివృద్ధి పట్ల పూర్తిగా చిత్తశుద్ధి ఉంది. కాపు సామాజిక వర్గంలో పేదరికంలో ఉన్న వారిని ఆదుకొనేందుకు , వివిధ సంక్షేమ పథకాల ద్వారా వారికి ఇచ్చిన లబ్ధి గురించి గౌరవ సభ్యులు ఇప్పుడే చెప్పారు.

జగనన్న అమ్మ ఒడి ద్వారా 3,81,185 మంది తల్లులు వారి పిల్లలను గొప్పగా చదివించుకోవాలని వారి కోసం రూ.143.56కోట్లు మంజూరు చేసి వారి ఆశను ముఖ్యమంత్రిగారు తీర్చారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

జగనన్న వసతి దీవెన ద్వారా 96,739మందికి రూ.189.29కోట్లు ఇచ్చారని మీ ద్వారా సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా 1,28,119 మందికి రూ.354.14కోట్లు, మంజూరు చేశారు. విదేశీ విద్య ద్వారా 533 మందికి రూ.29.45కోట్లు, వైఎస్సార్ పెన్షన్ పథకం ద్వారా 60సంవత్సరాలు పైబడిన వృద్ధులు 4,11,331 మందికి రూ.2384.91కోట్లు, వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా 7,04,048 మంది డ్వాక్రా సంఘాల్లోని మహిళలకు రూ.653.60కోట్లు, కాపు నేస్తం ద్వారా 3,27,349 మందికి రూ.981కోట్లు వైఎస్సార్ నేతన్న నేస్తం ద్వారా నేత నేసుకునే 2,577మందికి రూ.12.40కోట్లు, చేదోడు పథకం ద్వారా 14,021 మందికి రూ.14.02కోట్లు, వాహన మిత్ర ద్వారా సుమారు 29,957మందికి రూ.83.47కోట్లు, వైఎస్సార్ రైతు భరోసా ద్వారా చిన్న, సన్నకారు రైతులు 7,85,700 మందికి గాను రూ.2,550.19కోట్లు మంజూరు చేశారు.

ఉ.9.40

రైతులకు పంట నష్టం జరిగినప్పుడు అదే సీజన్‌లో వారిని ఆదుకునే గొప్ప కార్యక్రమాన్ని ఏ ప్రభుత్వాలు చేపట్టలేదు. ముఖ్యమంత్రి గారి ఉద్దేశం రైతును గొప్పగా చూడాలని. చిన్న, సన్నకారు రైతులు, కాపు సోదరులను ఆదుకోవడం కోసం ఇన్‌పుట్ సబ్సిడీ 1,71,360 మందికి సుమారు రూ.131.90కోట్లు మంజూరు చేశారు. మొదటి విడతలో సున్నా వడ్డీ ద్వారా 5,42,523 మందికి రూ.101.74 కోట్లు, రెండవ విడతలో సున్నా వడ్డీ ద్వారా 8,42,854 మందికి రూ.202.46కోట్లు, వై.ఎస్.ఆర్ క్రాప్ ఇన్సూరెన్స్ ద్వారా 3,04,451 మందికి రూ.371.25 కోట్లు మంజూరు చేశారు. వై.ఎస్.ఆర్ బీమా 8,151 మందికి రూ.132.87కోట్లు మంజూరు చేశారు. ఆసరా ద్వారా 37,765 మందికి రూ.22.85కోట్లు మంజూరు చేశారు. మధ్యవర్తులు, దళారీ వ్యవస్థ, లంచానికి ఆస్కారం లేకుండా అర్హతే ప్రామాణికంగా ఒక గొప్ప పథకాన్ని పేదవాడికి అందించారు. గతంలో ఆర్తితో అరిచిన ద్రౌపదీ దేవిని రక్షించిన శ్రీకృష్ణుడిలా ఎవరికి కష్టం వస్తే వాళ్లు తలుచుకుంటే వాళ్ల ఖాతాలో డిబిటి ద్వారా మొత్తం లబ్ధిదారులు 47,88,663 మందికి రూ.9359.98కోట్లు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారి ప్రభుత్వం కాపు సోదరులకు మంజూరు చేసింది. నాన్–డిబిటి ద్వారా వై.ఎస్.ఆర్.సంపూర్ణ పోషణ ద్వారా 1,50,800 మందికి రూ.144.05కోట్లు మంజూరు చేశారు. పేదరికంతో ఇళ్ల పట్టాలు లేక ఇబ్బంది పడుతున్న కాపు సోదరులను గత ప్రభుత్వాలు స్పృశించలేదు. అటువంటి వారిని ఎంపిక చేసి 2,56,424 మందికి సుమారుగా రూ.2,160కోట్లతో ఇళ్ల పట్టాలు మంజూరు చేసిన విషయాన్ని తమ ద్వారా సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. పేదలకు ఆరోగ్యం క్షీణించో లేకపోతే పెద్ద రోగాలు వస్తే అదొక శాపంగా ఉండేది. కుటుంబాలు, కుటుంబాలే నాశనమైపోయేవి. వై.ఎస్.ఆర్.ఆరోగ్యశ్రీ పేదవాడికి ఒక సంజీవిని. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదవాడికి ఆరోగ్య భద్రత ఇచ్చిన ప్రభుత్వంగా నాడు రాజశేఖర్‌రెడ్డిగారు, నేడు

జగన్మోహన్‌రెడ్డిగారు నిలిచిపోయారు. ఈ రోజు కొన్ని ప్రోసీజర్స్ మళ్లీ తీసుకువచ్చారు. పేదవాడి ప్రాణం విలువ తెలుసుకుని పేదవాడు ఆరోగ్యంగా ఉంటేనే గొప్పగా బ్రతుకుతాడు అనే ఆలోచన చేసి ముఖ్యమంత్రి గారు సుమారుగా 1,16,797 మందికి రూ.289.02కోట్లు మంజారు చేశారు. బడికి వెళ్లే పిల్లవాడు సమయానికి ఆకలి వేస్తే చదువు మీద ధ్యాస ఉండదని అమ్మకంటె గొప్పగా ఆలోచన చేసి జగనన్న గోరుముద్ద ద్వారా 2,84,024 మంది విద్యార్థులకు రూ.123.20కోట్లు మంజూరు చేశారు. జగనన్న విద్యా కానుక ద్వారా 3,66,600 మందికి సుమారుగా రూ.50.53కోట్లు, వెరసి నాన్–డిబిటి ద్వారా 1,17,465 మందికి రూ.2,766.80కోట్లు మంజూరు చేశారు. వెరసి మొత్తం పైన చెప్పిన అన్ని పథకాలలో 59,63,308 మంది లబ్ధిదారులకు రూ.13,26,78,000 మంజూరు చేశారు. సమాజంలో ఎక్కడైనా పేదరికంతో ఇబ్బందిపడేవారు ఉంటే వారిని స్పృశించి అందరితో సమానంగా ఉండేలా కాపు సోదరుల అభివృద్ధి కోసం చేస్తున్న ఈ ప్రభుత్వ ప్రయత్నాన్ని కాపు సోదరులందరూ సద్వినియోగ పరుచుకుంటారని ఆశిస్తున్నాను. ఆనాడు చంద్రబాబునాయుడు గారు ఏ విధంగా కాపు సోదరులను మోసగించారో కొట్టు సత్యనారాయణగారు, రోశయ్య గారు సవివరంగా వివరించారు. ఈ ప్రభుత్వం వాస్తవమే మాట్లాడుతుంది. ఈ ప్రభుత్వ పాలకుడు జగన్మోహన్‌రెడ్డి గారు సత్యానికి నిదర్శనం. రాజకీయాలలో సత్యాన్ని వశించే వారి సంఖ్య అల్పం అయిపోతే, సత్య యుగాన్ని మళ్లీ ప్రారంభించిన నాయకులు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారు అని చెప్పడానికి ఆనందంగా ఉంది. ధన్యవాదాలు అధ్యక్ష.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) **:** ప్రశ్న నెం.1384 (43) మినిస్టర్ ఫర్ పంచాయతీ రాజ్.

వైయస్ఆర్ ఆసరా పథకం

ప్రశ్న నెం.1384(43)

సర్వశ్రీ /శ్రీమతి కె.వి. ఉషశ్రీ చరణ్, విడదల రజనీ, ఆర్.కె రోజా, విశ్వసరాయి కళావతి, రెడ్డి శాంతి, జొన్నలగడ్డ పద్మావతి – ఎం.ఎల్.ఏ.లు.,

గౌరవనీయులైన పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలో వై.ఎస్.ఆర్. ఆసరా పథకం క్రింద ఇప్పటివరకు లబ్ధి పొందిన డ్వాక్రా మహిళల సంఖ్య వివరాలు ఏమిటి;

ఆ) అయితే, అందుకు సంబంధించిన సంవత్సరం వారీగా మరియు కమ్యూనిటీ వారీగా వివరాలు;

ఇ) దాని కోసం ఖర్చు చేసిన మొత్తం ఎంత?

గౌరవనీయులైన పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి) గారి సమాధానం

అ) మహాశయా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటివరకు 78,75,539 మంది డ్వాక్రా మహిళలు వైఎస్ఆర్ ఆసరా పథకం క్రింద లబ్ధి పొందారు.

ఆ) సంవత్సరం వారీగా మరియు కమ్యూనిటీ వారీగా వివరాలు క్రింది విధంగా ఉన్నాయిః

సంవత్సరం వారీగా మరియు కమ్యూనిటీ వారీగా వైఎస్ఆర్ ఆసరా వివరాలు

వరుస సంఖ్య	కమ్యూనిటీ / కార్పొరేషన్ పేరు	2020-21	2021-22
		లబ్ధిపొందిన డ్వాక్రా మహిళలు	లబ్ధి పొందిన డ్వాక్రా మహిళలు
1.	బిసిలు	3787046	3825492
2.	బ్రాహ్మణులు	16976	17374
3.	క్రైస్తవులు	13792	14000
4.	ఆర్థికంగా వెనుకబడిన వారు	1151841	1162795
5.	కాపు	704270	715104
6.	అల్పసంఖ్యాక వర్గాలు	152955	154982
7.	షెడ్యూలు కులాల వారు	1665962	1684612
8.	షెడ్యూలు జాతుల వారు	294453	301188
	మొత్తం	**7787295**	**7875539**

ఇ) రెండు సంవత్సరాలకు (2020-21 మరియు 2021-22) మొత్తం ఖర్చు చేసిన పరిమాణం రూ.12758.28కోట్లు

శ్రీమతి కె.వి. ఉషశ్రీచరణ్ (SMT. K.V. USHASRICHARAN) (కళ్యాణదుర్గం)ః ధన్యవాదాలు అధ్యక్ష. ఈరోజు ఆసరా గురించి మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. 2014-2019 వరకు ఒకసారి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న మహిళా scenario చూడగలిగితే చంద్రబాబునాయుడు గారు 2014లో మహిళలందరితో నాకు ఓటు వెయ్యండి, నేను రుణమాఫీ చేస్తాను, మీ అందర్నీ ఆదుకుంటాను అని చెప్పి ఓటు వేయించుకున్నారు. ఎలక్షన్ల తరువాత ఇచ్చిన హామీని పూర్తిగా మర్చిపోయారు. 2014-2019 వరకు ఎక్కడా మహిళలు ఆయనకు గుర్తు రాలేదు. In 2019, elections are approaching very near అన్నప్పుడు ఆయనకు గుర్తుకు వచ్చి పసుపు-కుంకుమ పేరుతో కొద్ది మొత్తాన్ని జమ చేశారు. ఆయన మహిళలందర్నీ కేవలం ఓటు బ్యాంకుగా వాడుకున్నారు. ఎన్నికల తరువాత ఆయన ఎక్కడ కూడా మహిళా సాధికారత గురించి, మహిళా సంక్షేమ పథకాల గురించి పురోగతి చూపించలేదు.

ఉ.9.50

2019 ఎస్ఎల్‌బిసి వైట్ పేపర్ రిపోర్టుల ప్రకారం 2014లో ఇంచుమించు రూ.14వేల కోట్లు స్వయం సహాయక గ్రూపు సభ్యుల ఖాతాలలో జమ చేయనందువలన వడ్డీతో సహా అది రూ.25వేల కోట్లకు

చేరింది. దాదాపుగా డబుల్ అయింది. ఆ 5 సంవత్సరాల్లో డ్వాక్రా సంఘాలన్నీ నష్టాల్లోకి వెళ్లిపోయాయి. ఏ గ్రేడ్‌లో, బీ గ్రేడ్‌లో ఉండే గ్రూప్స్, సీ గ్రేడ్, డీ గ్రేడ్‌కు పడిపోయాయి. దాదాపు 18.20 శాతం డ్వాక్రా సంఘాలు క్లోజ్ అయ్యాయి. ఎందుకంటే అసలు, వడ్డీ ఎక్కువ ఉంది కాబట్టి మహిళలందరూ చెల్లించలేక బ్లాక్ లిస్టులో పెట్టారని క్లోజ్ చేశారు. 2019 నాటికి 5 సంవత్సరాల్లో చాలా నష్టం జరిగింది. 2016లో తెలుగుదేశం ప్రభుత్వం సున్నా వడ్డీ పథకాన్ని కూడా ఆపేసింది. India is in villages. రూరల్ సెక్టార్లలో ఉన్న మహిళలందరూ to inculcate banking savings, definitely డ్వాక్రా సంఘాలైతే మనకు ఆయుధంలా ఉంటుంది. కాబట్టి definitely we can say that during Chandrababu Naidu's period, welfare Schemes of women have taken back step. Women always an emotional hub of the family, pillar of the family, strength of the family కాబట్టి ఇవన్నీ పసిగట్టి ఆమె ఓటు అనే అస్త్రంతో 2019లో చంద్రబాబు నాయుడు గారిని ఇంట్లో కూర్చోబెట్టి జగనన్నకి 151 సీట్లతో పట్టం కట్టారు. ఈరోజు మనమంతా ఈ సభలో ఉన్నామంటే మేజర్‌గా విమెన్ ఓట్లు దోహదపడ్డాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చాలా మంది మహిళలు పాదయాత్రలో జగనన్నను కలిసినప్పుడు అన్నా మా పరిస్థితి ఇట్లా అయిందని చెప్పిన తరువాత వారు దానిని పసిగట్టారు. 2019 నాటికి డ్వాక్రా సంఘాలకు రూ.25,000 కోట్లు పెండింగ్ ఉంది. It is not at all a joke. అయితే స్వయం సహాయక సంఘాలంటే, రూరల్ సెక్టార్లలో మహిళలు ఎక్కువగా ఉంటారని, మా ప్రభుత్వం వచ్చిన వెంటనే మీ అందరికీ కచ్చితంగా మంచి చేస్తానని జగనన్న చెప్పారు. ఆ మాట మీద ఉంటూ ఏవైతే రూ.25000 కోట్లు పెండింగ్ ఉన్నాయో, వాటికి సంబంధించి మొదటి ఫేజ్, సెకండ్ ఫేజ్‌లో ఇంచుమించుగా రూ.12,000 కోట్లు మహిళా గ్రూపులకి ఇచ్చారు. సెకండ్ ఫేజ్‌లో మనం ఆసరా ఉత్సవాలను అక్టోబర్, 5, 18న జరుపుకున్నాం. మహిళలందరూ చాలా సంతోషంగా ఉన్నారు. The main objective of the self help group is to inculcate savings to secure them financially, economically and technically వై.ఎస్.ఆర్.సి.పి. ప్రభుత్వంలో మహిళలందరూ సెక్యూర్డ్‌గా ఉన్నారు. కాబట్టి వాళ్లందరూ నవరాత్రి ఉత్సవాల్లో సంతోషంగా పాల్గొన్నారు. మాకు తోడుగా ఆసరా ఉత్సవాలు జరిగాయి. మండలం ఒక యూనిట్‌గా తీసుకుని ప్రతి మండలంలో ప్రోగ్రామ్ చేశారు. ఆసరా ఉత్సవాన్ని కళ్లారా చూశాను, మహిళలందరూ అరగంట ముందే వచ్చారు. స్వచ్ఛందంగా పాలు తీసుకుని వచ్చి వాళ్లే జగనన్నకు అభిషేకం చేస్తూ చెప్పారు. జగనన్నకు కచ్చితంగా మేము తోడుగా ఉంటాము, అన్న చేసిన ఉపకారం ఎప్పుడూ గుర్తు పెట్టుకుంటామని చెప్పారు. We see that woman is a full circle herself. So she can create a society, she can nurture a society, she can transform our society. మొన్న జరిగిన సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, కౌన్సిల్ ఎన్నికలు, తిరుపతి, బద్వేల్‌లో జరిగిన బైఎలక్షన్స్ ఇవన్నీ మనం చూశాం. మొన్న జరిగిన మునిసిపాలిటీ ఎలక్షన్స్‌లో she herself participated. అంటే జగనన్న ఏదైతే మాట ఇచ్చారో, కచ్చితంగా ఆ మాట మీద ఉంటారు, మహిళా సాధికారత కొరకు పాటుపడతారని, మహిళలందరూ పార్టిసిపేట్ చేసి ఓటు వేశారు. కాబట్టి it has been a forward and lending hand. కాబట్టి మహిళలందరూ ఎల్లప్పుడూ అన్నతోటే ఉంటారు.

వై.ఎస్.ఆర్.చేయూత, వై.ఎస్.ఆర్.ఆసరా, వై.ఎస్.ఆర్.సంపూర్ణ పోషణ, వై.ఎస్.ఆర్.సంపూర్ణ పోషణ ప్లస్ పథకాల ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు లబ్ధి చేకూరుస్తున్నారు. వీటితోబాటు మహిళలందరూ ఎంటర్‌ప్రెన్యూర్స్ కావాలని ఎంఎన్‌సీ కంపెనీలతో, మల్టీ నేషనల్ కంపెనీలతో మనం గ్రామాల వారీగా ప్రోగ్రెస్ చేస్తున్నాం. ఈ కార్యక్రమాలన్నీ మహిళా సాధికారతకు దోహదపడుతున్నాయి. కచ్చితంగా అంబేడ్కర్ గారు "If you can tell me the progress of a woman in a society then definitely I can measure the progress of the society" అని చెప్పారు. ఈరోజు అభినవ అంబేడ్కర్‌లాగా, in the empowerment of women ఏ విధంగా అయితే పూలే గారు చేశారో, అదే విధంగా అభినవ పూలేగారిలా జగన్మోహన్‌రెడ్డిగారు మహిళా సాధికారత దిశలో మహిళలందర్నీ నడిపిస్తున్నారు కచ్చితంగా మా మహిళా లోకమంతా జగనన్నతో ఉంటాము, ఎప్పుడూ ఆయనకు ఫేవర్‌గా ఉంటూ ఆయన అడుగుజాడల్లో నడుస్తామని తెలియచేస్తూ నాకు అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ः శ్రీమతి విడదల రజిని....

(సభ్యులు శ్రీమతి విడదల రజిని సభలో అందుబాటులో లేరు) శ్రీమతి ఆర్.కె.రోజా...

శ్రీమతి ఆర్.కె.రోజా (SMT.R.K.ROJA)ः థాంక్యూ అధ్యక్ష. ఈ రోజు భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు. అంబేడ్కర్ గారు రాజ్యాంగాన్ని ఏ ఉద్దేశంతో, ఏ లక్ష్యంతో రూపొందించారో ఆ లక్ష్యాన్ని , స్ఫూర్తిని అక్షరాలా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి ఈ దేశంలో జగన్మోహన్ రెడ్డిగారు ఒక్కరే అని గర్వంగా చెప్పగలను. కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా ప్రభుత్వం నడపాలని రాజ్యాంగంలో ఉంది. ఈ రాష్ట్ర చరిత్రలో కులాలు, మతాలు, పార్టీలకు సంబంధం లేకుండా పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పథకాలను అమలు చేస్తున్నది జగన్మోహన్ రెడ్డిగారు ఒక్కరే. అలాంటి పథకాల్లో వై.ఎస్.ఆర్.ఆసరా పథకం కూడా ఒకటి అని గర్వంగా చెప్పగలను. ఈ పథకాన్ని తీసుకొచ్చిన జగన్మోహన్ రెడ్డిగారికి, దీనిని అమలు చేస్తున్న మంత్రి గారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను. ఎందుకంటే డ్వాక్రా గ్రూపులను నేనే తెచ్చాను, డ్వాక్రా రుణాలను వడ్డీతో సహా మాఫీ చేస్తానన్న *** ముఖ్యమంత్రి ఆ తరువాత ఆ డ్వాక్రా గ్రూపులను ఏ విధంగా సర్వ నాశనం చేశాడు, వాళ్ల అప్పులు తీర్చకుండా వాళ్లను ఏ విధంగా బ్లాక్‌లిస్టులోకి తోసేశారో మనం కళ్లారా చూశాం. కానీ జగన్మోహన్ రెడ్డి గారు తన పాదయాత్రలో 78,76,000 మంది డ్వాక్రా మహిళలకు 2019, ఏప్రిల్, 11వ తేదీ నాటికి ఉన్న అప్పు రూ.25,216 కోట్లను నాలుగు విడతలుగా వారి ఖాతాల్లో వేస్తామని మాట ఇవ్వడమే

*** Expunged as ordered by the Chair

కాకుండా, రెండు సంవత్సరాల్లో రెండు విడతలకు గాను రూ.12,758 కోట్లను అందించి వారికి ఆర్థిక భరోసాను కల్పించారు.

అధ్యక్షా, ఈ రాష్ట్ర చరిత్రలోనే కాదు, ఈ దేశ చరిత్రలోనే ఇన్ని లక్షల మందికి ఇన్ని వేల కోట్ల రూపాయలు ఇచ్చిన పథకం ఎక్కడైనా ఉందా అని అడుగుతున్నాను. గతంలో***పాలనలో డ్వాక్రా మహిళలను మోసం చేస్తే ఈ రోజు పీపుల్స్ లీడర్ అయిన జగన్మోహన్ రెడ్డిగారు ఏ విధంగా డ్వాక్రా మహిళలకు ఆసరా అందించారో మనందరం కళ్లారా చూస్తున్నాం. ఎందుకంటే ఆ రోజు ఆ ప్రభుత్వం డబ్బులు కట్టి ఉంటే రూ.14,200 కోట్లు రుణం మాఫీ అయ్యేది. కానీ అది వడ్డీతో సహా ఈరోజు ఎంత పెరిగిపోయిందో మనం చూశాం. అయినా కూడా జగన్మోహన్ రెడ్డిగారు తాను ఇచ్చిన మాట ప్రకారం రెండు విడతలుగా వారికి అందించడం చూస్తే అంత గొప్ప మనసున్న వ్యక్తి మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం తమ అదృష్టం అని ప్రతి మహిళా ఈ రోజు ఆనందిస్తున్నదని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఎందుకంటే చంద్రబాబు నాయుడుగారి పుణ్యమా అని ఆయన ఉన్నప్పుడు డ్వాక్రా మహిళల రుణాలు అసలు, వడ్డీతో సహా మాఫీ చేయకపోవడం వలన 18 శాతం ఎన్పిఎలుగా మారిపోయారు. ఈ ఆసరా పథకంతో డ్వాక్రా మహిళలు కేవలం 1% ఎన్పిఎగా తగ్గించడమనేది జగనన్న పాలనకు అద్దం పడుతుందని ఈ సందర్భంగా తెలియచేసుకుంటున్నాను.

అధ్యక్షా, పథకం పేరైతే వై.ఎస్.ఆర్.ఆసరా. కానీ నా దృష్టిలో వై.ఎస్.ఆర్.ఆసరా జగనన్న ఆశయం అని చెప్పగలను. దీని వెనుక చాలా పవిత్రమైన ఆశయం ఉంది. ఎందుకంటే డ్వాక్రా గ్రూపుల్లో మాగ్జిమమ్ మిడిల్ క్లాస్ వాళ్లు, బిలో మిడిల్ క్లాస్ పేద మహిళలే ఎక్కువగా ఉంటారు. ఆ మహిళల్ని మనం ముందుకు నడిపించాలంటే ఆ డ్వాక్రా మహిళలకు మనం సపోర్టివ్గా ఉండాలని జగన్ గారు నిర్ణయించుకున్నారు. వారికి గనుక మనం చేయూతనందిస్తే ఆ కుటుంబాల రాతలు మారుతాయి. ఆ బిడ్డల తలరాతలు కూడా మారతాయని జగన్గారు గమనించారన్న విషయాన్ని అందరం గమనించాం.

ఉ.10.00

ఎందుకంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల మహిళలకు ప్రభుత్వం అండగా నిలిస్తే ఈ రాష్ట్రంలో పేదరికాన్ని శాశ్వతంగా నిర్మూలించవచ్చని జగన్మోహన్రెడ్డిగారు బలంగా నమ్మారు కాబట్టి, అది ఆయన ఆశయం కాబట్టి, ఈ రోజు ఆసరా పథకం ద్వారా దానిని కళ్లారా చూడగలుగుతున్నాము. గతంలో దివంగత నేత వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు ప్రతి మహిళను లక్షాధికారిని చేస్తానని మాట ఇచ్చారు. ఈ రోజు ఆయన వారసుడు జగన్మోహన్రెడ్డి గారు అదే మహిళలకు వివిధ పథకాల ద్వారా లక్ష కోట్లను అందించారన్న విషయాన్ని ఈ రాష్ట్ర మహిళలందరూ గమనించాలి.

ఈ రాష్ట్రంలో ఉన్న మహిళలు మరొకటి గుర్తించాలి. మహిళా ముఖ్యమంత్రులు ఉన్న రాష్ట్రాల్లో కూడా మహిళల కోసం ఇన్ని పథకాలను ప్రవేశ పెట్టిన దాఖలాలు లేవు. కానీ ఈ రోజు మహిళల కోసం జగనన్న ఎన్ని రకాల పథకాలను అమలు చేస్తున్నారు, మనల్ని ఒక ఆడ బిడ్డగా గౌరవించి మనకెంత అండగా ఉన్నారనేది ఈ రాష్ట్ర మహిళలందరూ గుర్తు పెట్టుకోవాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఆసరా పథకం ద్వారా డ్వాక్రా అక్కచెల్లెమ్మలు ఆర్థికంగా బలపడి వారి స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. తద్వారా వారి కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకుంటాయనేది జగన్‌మోహన్‌రెడ్డి గారి ఆలోచన. అందుకే వైఎస్ఆర్ ఆసరాతో బాటు వైఎస్ఆర్ చేయూతను కూడా ప్రవేశపెట్టి ఈ రెండేళ్లలో రాష్ట్రంలోని 24 లక్షల 55 వేల మంది మహిళలకు స్వయం ఉపాధి కల్పించడం ద్వారా చేయూతను అందించారు. ఉపాధి అవకాశాలను కల్పించేందుకు అమూల్, పి అండ్ జి, హిందూస్థాన్ యూనిలీవర్, ఐటిసి, రిలయన్స్ వంటి పెద్ద సంస్థలతో ఒప్పందాలను చేసుకొని మహిళలకు ఉపాధి మార్గాలను చూపించడంలో జగన్‌మోహన్‌రెడ్డి గారి ప్రభుత్వం శ్రద్ధ వహించిందని చెప్పడానికి చాలా సంతోషపడుతున్నాను. జగనన్న పాలనలో వైఎస్ఆర్ ఆసరా పథకం మహిళల పాలిట "అక్షయపాత్ర" అని చెప్పవచ్చు. ఎందుకంటే వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత పథకాలు మహిళల్లో మార్పులు తెచ్చి వారి తలరాతలు మార్చాయి. ఎందుకంటే నేను గతంలో ఏదైనా గ్రామానికి వెళ్లి మహిళలతో మాట్లాడినప్పుడు, వాళ్లు మాట్లాడే మాటలు ఎలా ఉంటాయంటే, మా పిల్లల్ని చదివించడానికి మేము అప్పులపాలైపోతున్నాం, ఉండటానికి ఇల్లు లేదు. స్థలం కొనుక్కోవాలన్నా , ఇల్లు కట్టుకోవాలన్నా, పిల్లల్ని చదివించాలన్నా అప్పులపాలవుతున్నామని చెప్పిన సంఘటనలు గత ప్రభుత్వ అయిదేళ్ల కాలంలో చూశాము. కానీ ఈ రోజు ఏ గ్రామానికి వెళ్లినా అందరూ సంతోషంగా, మా పిల్లలను అమ్మఒడి ద్వారా చదివిస్తున్నామని, విద్యా కానుక పథకం ద్వారా మంచి బట్టలు, పుస్తకాలను ఇస్తున్నారని చెబుతున్నారు. అలాగే మంచి పౌష్టిక ఆహారంతో జగనన్న గోరుముద్దతో వాళ్లందరి కడుపులు నింపుతున్నారు. వాళ్ల ఆరోగ్యం కోసం మేము అప్పులు చేయాల్సిన అవసరం లేకుండా, ఆరోగ్యశ్రీ క్రింద మమ్మల్ని ఆశీర్వదిస్తున్నారు. మాకు సొంత ఇల్లు లేదంటే, ఇళ్ల పట్టాలిచ్చి ఇళ్లు కట్టిస్తున్నారు. ఫీజు రియింబర్స్‌మెంటు ద్వారా పెద్ద చదువులు చదివిస్తున్నారని వాళ్లు గర్వంగా చెబుతున్నారంటే, ఈ ప్రభుత్వంలో ఒక మహిళా ఎమ్మెల్యేగా ఉన్నందుకు నేను చాలా గర్వపడుతున్నాను. ఎందుకంటే గతంలో మహిళలంటే మీటింగ్‌లకు రమ్మనే నాయకులను, చీటింగ్ చేసే నాయకులను చూశాము. కానీ ఈ రోజు అదే పేద మహిళల జీవితాలలో పేదరికమనే చీకట్లను పారద్రోలే లైటింగ్ జగనన్న పరిపాలనను కళ్లారా చూస్తున్నాము. జగనన్న పాదయాత్ర చేసినప్పుడు ప్రతి గ్రామంలో జగనన్నకు వీర తిలకం దిద్ది ఆశీర్వదించిన మహిళలందరికీ, ఈ రోజు జగనన్న అండగా ఉన్నాడు. ప్రతి అమ్మ, అక్క, చెల్లి, పడే కష్టాలను ఆయన పాదయాత్రలో కళ్లారా చూశారు. కాబట్టి ఈ రోజు మహిళలు కన్నీళ్లు పెట్టకూడదని, వారి కన్నీళ్లను తుడిచే దిశగా జగన్‌మోహన్‌రెడ్డిగారు పని చేయడం మనం కళ్లారా చూస్తున్నాం. ఈ దేశంలో ప్రతి ఆడ బిడ్డను తల్లీ అని ప్రేమగా పిలిచే జగనన్నను చూశాము. అలాగే అన్నా అని ఒక ముఖ్యమంత్రిని అనగలిగే స్థాయిని జగనన్న ఈ రాష్ట్ర మహిళలందరికీ ఇవ్వడం ఎంత గొప్ప విషయమో మనం చూశాము. ప్రతి మహిళను ఒక తల్లిలా గౌరవించే సంస్కారాన్ని నేర్పిన విజయమ్మ గారికి సెల్యూట్ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ఃరోజా గారూ.. ఈ అంశం మీద మీరు ప్రశ్న వేయండి, కూలంకషంగా చర్చించడానికి అవకాశం ఇస్తాను. రూల్-304 మాదిరిగా చర్చిస్తున్నారు. It is question hour. లేకపోతే స్పెషల్ మెన్షన్ అయినా ఇవ్వండి, అవకాశం ఇస్తాను.

శ్రీమతి ఆర్.కె.రోజా (SMT.R.K.ROJA)ఃఅలాగే అధ్యక్షా. కులం, మతం, పార్టీ అని చూడకుండా ప్రతి పథకాన్ని అర్హత కలిగిన లబ్ధిదారుల అకౌంటులోకి డైరెక్టుగా క్రెడిట్ ఇస్తున్నారు. ప్రతి మహిళా ఎంత హ్యాపీగా ఉందో ఈ రోజు గ్రామాలకు వెళ్లినప్పుడు కళ్లారా చూస్తున్నాం. కాబట్టి ఆ సంతోషాన్ని మేము పంచుకుంటున్నాం. అలాంటి గొప్ప ముఖ్యమంత్రి గారిని ఉద్దేశించి, ఈ రోజు మహిళలంటే గౌరవం లేదు, మహిళలను అవమానిస్తుంటే చూస్తున్నారని బయట చాలా మంది అవాకులు చవాకులు మాట్లాడుతున్నారు. వాళ్లకు తెలియజేయాలని ఇవన్నీ చెబుతున్నాను. ఏ విధంగా మహిళలను గౌరవిస్తున్నారు, కులానికి, మతానికి, పార్టీలకు అతీతంగా పేదరికాన్ని నిర్మూలించడానికి ఎన్నో రకాల సంక్షేమ పథకాలను తీసుకొచ్చి, అంబేడ్కర్‌గారు రాజ్యాంగాన్ని ఏ ఉద్దేశంతో, ఏ లక్ష్యంతో రాశారో ఆ స్ఫూర్తిని వందశాతం అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గారని చెప్పడానికే ఇదంతా స్పష్టంగా వివరిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ఃమీరు డిబేట్‌గా మాట్లాడాలనుకుంటే, "Discussion on Asara" అని షార్ట్ నోటీసు పెట్టుకుంటే అందరూ మాట్లాడొచ్చు. అప్పుడు మీకు సమయం ఇస్తాను. It is a good subject. కాకపోతే క్వశ్చన్ అవర్‌లో ఎక్కువ సమయం కేటాయించడం సాధ్యం కాదు.

శ్రీమతి విశ్వాసరాయి కళావతి (SMT.VISWASARAYI KALAVATHI) (పాలకొండ) ఃధన్యవాదాలు అధ్యక్షా. గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డిగారు మహిళల పట్ల ఎంతో బాధ్యతగా ఆలోచించి మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలనే ఉద్దేశంతో వైఎస్ఆర్ ఆసరా పథకాన్ని నవరత్నాల పథకాల్లో చేర్చారు. ఇది మహిళలను అన్ని రంగాల్లో ముందుంచే పథకం. స్టేట్ లెవల్ (ఎస్ఎల్బీసీ) బ్యాంకర్స్ కమిటీ చెప్పిన ప్రకారం గత ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రుణ భారాన్ని మహిళల పైన ఉంచినప్పుడు, ముఖ్యమంత్రి గారు ఎన్నికలకు ముందు డ్వాక్రా అక్కచెల్లెమ్మల తాలూక పొదుపు సంఘాలు ఇలా నిర్వీర్యమైపోయి, ఎ గ్రేడ్ నుండి డి గ్రేడ్‌కు పడిపోగా, వారికి చేదోడుగా నిలవాలనే ఉద్దేశంతో తేది.11.4.2019 వరకు ఉన్న రూ.25 వేల కోట్ల రుణాలను నాలుగు విడతలుగా అక్కచెల్లెమ్మలకు రుణ భారం తగ్గించి వారికి అండగా ఉంటానని చెప్పారు.

అలాగే గత ప్రభుత్వం 2016లో సున్నా వడ్డీ పథకాన్ని నిర్వీర్యం చేసిన నేపథ్యంలో చాలా బ్యాంకుల్లో ఎన్పిఏలుగా మిగిలిపోయిన పరిస్థితి. మళ్లీ రుణం కావాలని వెళితే బ్యాంకర్లు మహిళలను అగౌరవపరిచే పరిస్థితి ఉండేది. అటువంటి పరిస్థితుల్లో మహిళలకు గౌరవం తెచ్చే విధంగా సున్నా వడ్డీ పథకం ద్వారా రూ.2,300 కోట్ల అప్పులను తీర్చడం జరిగింది. మహిళలకు ఎక్కడా ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మన ముఖ్యమంత్రిగారు చేశారు. ఇప్పుడు రెండు విడతలుగా రూ.12 వేల కోట్లను జమ చేశారు. అందులో భాగంగా నా నియోజకవర్గానికి రూ.51 కోట్లను రెండు విడతలుగా లబ్ధి

చేకూర్చినందుకు మా మహిళలు చాలా సంతోషంగా ఉన్నారు. బ్యాంకులు, పొదుపు సంఘాల ద్వారా లబ్ధి పొంది వారి జీవనోపాధిని మెరుగుపరచుకొని గౌరవంగా జీవిస్తున్నారు.

అయితే 2019 తర్వాత ఏర్పడిన కొత్త గ్రూపులకు కూడా బ్యాంకు లింకేజీ ద్వారా ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు, వారు తీసుకుంటున్న రుణానికి లక్ష రూపాయలు సరిపోదనే ఉద్దేశంతో రూ.5 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు, ఎటువంటి షరతులు లేకుండా పొదుపు తాలూకు వచ్చే డబ్బులను కూడా లోన్ తీసుకున్న వ్యక్తికి ఎటువంటి షరతులు లేకుండా, వారు కోరుకున్న లక్ష్యాన్ని చేరే విధంగా వ్యాపారాలు చేసుకోవడం, అభివృద్ధి చేసుకునే విధంగా మన ముఖ్యమంత్రివర్యులు అవకాశం ఇచ్చినందుకు మహిళల తాలూకు ఆత్మ గౌరవం పెరిగిందని తెలియజేస్తున్నాను.

2014లో జరిగిన ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు గారు ఈ రుణాలను మీరు తిరిగి చెల్లించవద్దు, అవన్నీ నేను తీరుస్తానని చెప్పి మోసం చేశారు. రూ.10వేలు పెట్టుబడి మూలధనంగా ఇస్తున్నామని చెప్పి, ముందు రుణమాఫీ అని చెప్పి, తర్వాత పెట్టుబడి మూలధనమని చెప్పి, తర్వాత అదే పథకాన్ని అదే పేరున రూ.10వేలను పసుపు కుంకుమగా, రూ.3వేలు, రూ.3 వేలు, రూ.4 వేలుగా విడగొట్టి ఆఖరికి రూ.3వేలు అకౌంట్‌లో వేస్తే లోన్ కట్టుకున్నారు.

ఉ.10.10

ఆ తర్వాత కొంతమందికి రూ.3వేలు, కొంతమందికి రూ.4వేలు ఇవ్వడం వల్ల ఆ చెక్కులు బౌన్స్ అయ్యాయి. ముఖ్యమంత్రి గారు ఆనాటి రుణాలకు వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా రూ.25కోట్లు కేటాయించడం వల్ల గత ప్రభుత్వంలో లోన్ల విషయంలో 'బి' గ్రేడ్‌కు పడిపోయిన మహిళలు నేడు 'ఎ' గ్రేడుకు చేరుకున్నారు. శ్రీకాకుళం జిల్లాలో 95శాతం రుణాలను చెల్లించి రాష్ట్రంలోనే అగ్రగామిగా మహిళలు ఉన్నారంటే జగనన్న ప్రవేశపెట్టిన వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, సున్నా వడ్డీ పథకాల వల్లనే అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, 2019 సంవత్సరానికి ముందు మహిళా గ్రూపులు తీసుకున్న రుణాలను ముఖ్య మంత్రి గారు రికవర్ చేయించడం వల్ల ఆ మహిళలు మళ్లీ రుణాలు పొందుతున్నారు. భవిష్యత్తులో కూడా ఇంటింటి సర్వేను నిర్వహించి కొత్త గ్రూపులను కూడా ప్రోత్సహించి మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగడం కోసం తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నాకు ఈ అవకాశమిచ్చిన తమరికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీమతి రెడ్డి శాంతి (SMT. REDDY SHANTHI)(పాతపట్నం): అధ్యక్షా, ధన్యవాదాలు. ప్రతి మహిళకూ ఆర్థిక స్వేచ్ఛను కల్పించాలనే మంచి ఉద్దేశంతో వైఎస్సార్ ఆసరా పథకాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టారు. ఇంటి ఇల్లాలికి డబ్బులిస్తే తన కుటుంబం కోసం, పిల్లల భవిష్యత్తు కోసం ఖర్చు చేస్తుందనే ఒక పెద్ద నమ్మకంతో 80లక్షలకు పైగా మహిళలకు రెండు విడతలుగా రూ.13

వేలకోట్లు ముఖ్యమంత్రి గారు మంజూరు చేశారు. పెళ్లికి ముందు, పెళ్లి తర్వాత అన్ని విషయాల్లో మహిళ ఒక త్యాగమూర్తిగా తన పాత్రను పోషిస్తూ తన కుటుంబానికి మంచి పేరు తేవడం కోసం అహర్నిశలు కృషి చేస్తుంది. 2014 నుంచి 2019 వరకూ అధికారంలో ఉన్న గత ముఖ్యమంత్రి మహిళల ఓట్లతో గెలిచి ప్రతి మహిళకు రుణమాఫీ చేస్తామని, ప్రతి మహిళకు ల్యాప్‌టాప్ ఇస్తామని, ప్రతి మహిళకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పి ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు. ఆనాడు బ్యాంకు సిబ్బంది మహిళల ఇంటికి వచ్చి నోటీసులు ఇవ్వడం వల్ల ఆ రోజు మహిళలు ఎంతో నిరాశ, నిస్పృహలతో ఉండేవారు. గత ప్రభుత్వంలో మహిళలు ఉండడానికి ఇల్లు లేక, భర్త సంపాదన సరిపోక, పిల్లల చదువు సరిగా లేక సామాజికంగా ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ ఉండేవారు. మన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు తన సుదీర్ఘ పాదయాత్రలో అనేక వర్గాల ప్రజలు పడుతున్న కష్టనష్టాలను స్వయంగా తెలుసుకుని అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళలకు అన్ని విధాలా సహకరిస్తూ, మహిళల కళ్లల్లో వెలుగును నింపుతూ వైఎస్సార్ ఆసరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. భగవంతుడు పంపిన దేవదూతగా ప్రతి ఒక్క మహిళకు దేవుడిచ్చిన అన్నగా, తమ్ముడిగా రాష్ట్రంలో మంచి పరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికి మీ ద్వారా నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, 2014 నుంచి 2019 వరకూ మహిళలకు జరిగిన అన్యాయంపై విచారణ జరిపించి, అందుకు కారకులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను. మా పాతపట్నం నియోజకవర్గంలో రెండు విడతల్లో వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా 40వేల మంది మహిళలకు రూ.52కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీమతి జొన్నలగడ్డ పద్మావతి (SMT.JONNALAGADDA PADMAVATHY) (శింగనమల): అధ్యక్షా, గత ప్రభుత్వంలో ఎన్ని 'ఎ' గ్రూపుకు చెందిన సంఘాలు 'సి మరియు డి' గ్రూపులుగా మారడం జరిగిందో మంత్రిగారు తెలియజేయాలని మీ ద్వారా కోరుతున్నాను. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక కంపెనీలతో చేసుకున్న ఒప్పందాల ద్వారా ఎన్ని సంఘాలు లబ్ధి పొందాయో కూడా మంత్రిగారు తెలియజేయాలి. 2014 నుంచి 2017 వరకూ శ్రీమతి పరిటాల సునీత గారు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేశారు. ఆనాడు మహిళలు రుణమాఫీ ఎప్పుడు చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించడం వలన అది తట్టుకోలేక 2017 నుంచి 2019 వరకూ పౌరసరఫరాల శాఖకు ఆమెను బదిలీ చేశారు. మహిళల రుణమాఫీ విషయంలో శాసనసభలో అసత్యాలు చెప్పలేక ఆమె మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి మరో శాఖకు మారడం నిజంగానే ఆశ్చర్యంగా అనిపించింది. మా అనంతపురం జిల్లాలో ఏదైనా సమావేశాన్ని నిర్వహించినపుడు తప్ప కుండా ప్రతి మహిళ ఆ సమావేశాలకు రావాలని, ఒక వేళ రాకపోతే రుణమాఫీ పొందరని బెదిరించి మహిళలను పిలిపించుకున్న రోజులు గతంలో ఉండేవి. ఒకనాటి సమావేశంలో మహిళలపై స్పీకర్లు పడి

వారు గాయపడినా, ఒక మహిళగా, ఒక మంత్రిగా ఆనాడు ఆమె సొంత మహిళలను పట్టించుకోలేదు. అటువంటి మంత్రులపై, అటువంటి సత్యదూరమైన మాటలు చెప్పే ప్రభుత్వాలపై ఎటువంటి చర్యలూ ఉండవా అని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

ఉ.**10.20**

శ్రీ కరణం ధర్మశ్రీ (SRI KARANAM DHARMASRI) (చోడవరం)ఃధన్యవాదాలు అధ్యక్షా. డ్వాక్రాకు, ఆసరాకు సంబంధించి నేను అడగబోయే ప్రశ్నకు మంత్రిగారు నిశితంగా పరిశీలించి ప్రోపర్ సమాధానం చెప్పాలని మీద్వారా వారిని కోరుతున్నాను. డ్వాక్రా వ్యవస్థకు పటిష్టమైన పునాది వేసి, రూపకల్పన చేసి ప్రగతి పథంలో నడిపించిన మహా నాయకుడు దివంగత నేత డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు అన్న సంగతి మీకు, మాకు, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రజలందరికీ తెలుసు. "పావలా వడ్డీ – రాజశేఖర రెడ్డి" అనే నినాదం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా మారుమోగింది. ఆ రోజు డ్వాక్రా గ్రూపులందరికీ వాళ్లు పొదుపు చేసుకున్న దానికి రూ.1.50పైసలు వసూలు చేయడం, ఎక్కడైనా లోను తీసుకుందామనుకుంటే రూ.2లు వడ్డీ వసూలు చేసే పరిస్థితి ఉంటే, లేదు లేదు పావలా వడ్డీ ప్రవేశపెడతానని ఆ రోజు రాజశేఖరరెడ్డిగారు పాదయాత్రలో అన్నారు. అదే రీతిలో ఒక వ్యవస్థను పటిష్టం చేసి సిస్టమేటిక్‌గా బ్యాంక్ లింకేజ్‌ను ఫస్ట్, సెకెండ్, థర్డ్ లింకేజీల కింద ఏర్పాటుచేసి 15రోజులకొకసారి గ్రామీణ సంఘాల సమావేశాలు, మండల, జిల్లా సమాఖ్య సమావేశాలు కూడా ఆ రోజుల్లో బ్రహ్మాండంగా జరిగేవి. కానీ, 2014 నుంచి 2019వరకు డ్వాక్రా గ్రూపులన్నింటికీ ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం కుచ్చుటోపీ పెట్టింది. వాళ్లందరికీ డ్వాక్రా రుణాలు మాఫీ అని చెప్పి టోపీ పెట్టిన సంగతి మీకు, నాకు, అందరికీ తెలిసిన విషయమే. ఆ టోకరా చూపించిన వాళ్లందరూ ఈ రోజు ఏకధాటిగా బాయ్‌కాట్ చేశారు. (బెల్) ఆ టోపీ పెట్టడం ద్వారా నిధులను ఎంత దుర్వినియోగం చేశారు, నిజంగా గ్రామ, మండల సమాఖ్య సమావేశాలు అయ్యాయా? సంఘాల పేర్లు చెప్పి ఓట్లు కోసం మలుచుకున్నారు తప్ప వాళ్ల ఇక్కట్లు, పాట్ల గురించి గత ప్రభుత్వం చూసిన దాఖలాలు లేవు.

మహిళా సంఘాలన్నీ బ్రహ్మాండంగా పటిష్టంగా ఉండాలని ఆనాడు దివంగత నేత డా.రాజశేఖరరెడ్డిగారు ఎలాగైతే ఆలోచించారో, అదే రీతిలో ఆయన తనయుడు జగన్మోహన్‌రెడ్డిగారు కూడా ఈ రోజు వైఎస్సార్ ఆసరా అనే కార్యక్రమాన్ని రచించారు. వైఎస్సార్ ఆసరా ద్వారా నిధులు ఎంత ఖర్చు చేశారని ఈ రోజు ప్రశ్న వేశారు. నాలుగు విడతలుగా కోట్లాది రూపాయలు మాఫీ చేస్తున్నప్పుడు గ్రామీణ, మండలి సమాఖ్య సమావేశాలలోను దీనిపై చర్చించాల్సిన అవసరం ఉంది. జిల్లా సమాఖ్యలకు సరైన సూచనలు మంత్రిగారు ఇవ్వాలి. ఇది ఆసరా కార్యక్రమం, మంచిది. మంత్రిగారు ఇప్పటికి రెండు విడతలుగా డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు సంబంధించి రుణాలు మాఫీ చేశారు కాబట్టి వాళ్లు సంతోషంగా ఉన్నారు. క్షేత్ర స్థాయిలో అవి మహిళలకు అందినట్లయితే వాళ్లు గొర్రెనో, బర్రెనో కొనుక్కోడానికి అవకాశం ఉంటుంది. ఈ నిధులను ఎంతవరకు విడుదల చేశారు? ఈ పటిష్టమైన వ్యవస్థను దివంగత నేత రాజశేఖరరెడ్డిగారు ఎలా కాపాడారో, అదే రీతిలో ఆయన తనయుడు ముఖ్యమంత్రి

జగన్మోహన్‌రెడ్డిగారు కూడా అడుగులేస్తున్న తరుణంలో, గ్రామ సమాఖ్య సంఘాల నుంచి జిల్లా సమాఖ్య సంఘాల వరకు తరచుగా సమావేశాలు జరపాలని సభ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి (SRI PEDDIREDDI RAMACHANDRA REDDY) : అధ్యక్షా, సభ్యులు పద్మావతిగారు 2014లో ఎన్ని సంఘాలు సి, డి గ్రూపుల్లో ఉన్నాయని అడిగారు. ఆ రోజు ఎ గ్రూపులో 1,20,123 సంఘాలు, బి గ్రూపులో 1,50,529 సంఘాలు, సి గ్రూపులో 3,01,058, డి గ్రూపులో 1,80,135, మొత్తం సి, డి గ్రూపుల్లో 65శాతం అంటే, 4,81,193సంఘాలు ఎ గ్రూపునుండి కిందకు పడిపోయాయి. అదే విధంగా వ్యాపారాల విషయంలో మన ప్రభుత్వం వచ్చిన తరవాత ఎన్ని గ్రూపులు మల్టీ నేషనల్ కంపెనీలతో MoU లు చేసుకున్నాయని అడిగారు. సుమారు 50శాతం గ్రూపులు వ్యాపారం చేసుకుంటున్నాయి. వీటిలో చిరు వ్యాపారులు, మేకలు, గొర్రెలు, పాడి గేదెలు, ఆవులు ఇవన్నీ కూడా వస్తాయి. తరవాత ధర్మశ్రీ గారు కూడా చాలా అడిగారు. వాటికి కూడా క్లుప్తంగా చెబుతాను. ఎస్ఎల్‌బీసీ లెక్కల ప్రకారం 2014ఎన్నికల ముందు మహిళ సంఘాల రుణాలు రూ.14,104కోట్లు. అప్పుడు ఈ అప్పులన్నీ కూడా నేను వచ్చి మాఫీ చేస్తాను, వడ్డీలు కూడా కట్టదండీ, వడ్డీ కూడా మాఫీ చేస్తానని చంద్రబాబునాయుడుగారు ఎన్నికల ముందు చెప్పడమే కాకుండా, ఎన్నికల మేనిఫెస్టోలో ఏమేమి అంశాలు పొందుపరిచారో అవన్నీ ప్రతి ఇంటికీ పదే పదే వారు లేఖ రూపంలో కూడా చెప్పడం జరిగింది. కానీ వారు అధికారంలోకి వచ్చిన తరవాత దాదాపు 18.36శాతం డ్వాక్రా సంఘాలు నిరర్థక ఆస్తులుగా మిగిలిపోయాయి. అలాంటి పరిస్థితుల్లో మన ప్రియతమ నాయకుడు జగన్మోహన్‌రెడ్డిగారు దాదాపు 3,648కిలోమీటర్ల పాదయాత్రలో ఈ మహిళా సంఘాల సభ్యులందరూ మేము ఈ మాదిరి ఇబ్బందులు, అవస్థలు పడుతున్నాము, అప్పులు కట్టలేకపోతున్నామని చెబితే వారు దానిని మనసులో ఉంచుకుని తేదిః11.04.2019 ఎన్నికల తేదీ నుండి నాలుగు దఫాలుగా చెల్లిస్తానని మన మేనిఫెస్టోలో పెట్టి, నవరత్నాల్లో చేర్చారు. ఆ మేనిఫెస్టో కూడా ఏదో చంద్రబాబునాయుడుగారు పెట్టినట్టు 500హామీలు, 100పేజీల మేనిఫెస్టో కాకుండా, కేవలం రెండు పేజీల మేనిఫెస్టో పెట్టి, ఆ మేనిఫెస్టో గురించి కూడా మనం అధికారంలోకి వచ్చిన తరవాత జరిగిన మొదటి పార్టీ సమావేశంలోనే చెప్పడం జరిగింది. ఈ మేనిఫెస్టోను మనం భగవద్గీత, బైబిల్, ఖురాన్ మాదిరి చూసుకోవాలి, ప్రతి మంత్రి తన ఛాంబర్‌లో మేనిఫెస్టోను పెట్టుకోవాలని కూడా చెప్పారు. మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా 99శాతం హామీలను 30 నెలల్లోనే నెరవేర్చిన ఘనత కూడా మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారిదేనని మనవి చేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా. అదే విధంగా ఈ ఆసరా పథకం. చంద్రబాబునాయుడుగారు మోసపూరిత మాటలు చెప్పి మహిళలను మోసం చేసి రూ.14,000కోట్లను ఆ రోజు ఇవ్వకుండా చేశారు. ఈ రోజు అవి తడిసి మోపెడై రూ.25,517కోట్లు అయింది. వైఎస్సార్ ఆసరా పేరుతో మన మేనిఫెస్టోలో పెట్టి,

తేదిః11.04.2019 నుంచి 7,97,000 మహిళా సంఘాలకు గాను, 78,76,000 అక్కచెల్లెమ్మలకు నాలుగు విడతలకు గాను, మొదటి విడతగా రూ.6,118.76కోట్లు, రెండవ విడతలో రూ.6,135.52కోట్లు, మొత్తం రూ.12,758.28కోట్లు ఇప్పటివరకు చెల్లించాము. దీనికి ఎలాంటి షరతులు లేకుండా వారు ఏదైనా చేసుకోవచ్చు. నేరుగా వారి అకౌంట్లలోనే వేస్తాము, బ్యాంకులో ఉన్న అప్పులకు కూడా సంబంధం లేదు అని కూడా చెప్పాము.

కొన్ని ఇంటర్నేషనల్ కంపెనీలతో గత సంవత్సరం అమూల్, హిందూస్థాన్ యూనీ లీవర్, ఐటిసి, Procter and Gamble వంటి వ్యాపార దిగ్గజాలతో, బ్యాంకులతో మనం ఒప్పందం చేసుకున్నాం. అదే విధంగా ఈ సంవత్సరం Ajio, Reliance, మహీంద్రా అండ్ కెటిఎం వంటి బహుళజాతి సంస్థలతో MoU చేసుకుని వ్యాపారానికి కొంతమంది తోడ్పడితే, మరికొంతమంది ఏ విధంగా చేస్తే ఎక్కువ లాభం వస్తుందని సలహాలిచ్చేందుకు కూడా పెట్టుకున్నాము. జగనన్న పాలనలో రాజన్న రాజ్యం ఏవిధంగా ఉంటుందో మహిళంతా చూడాలని, వారికి మనం తోడ్పాటు ఇవ్వాలని చెప్పి ఎంతో గొప్ప నిర్ణయం చేశారు. ఈ రోజు రూ.3లక్షల రుణ పరిమితి వరకు సున్నా వడ్డీకే అందజేస్తున్నాము. ఇప్పటికే ఈ రెండు సంవత్సరాల్లో సున్నా వడ్డీ కింద 8,85,000 సంఘాల్లోని 98లక్షల అక్కచెల్లెమ్మలకు రూ.2112.47కోట్లు లబ్ధి చేకూర్చాము. ఈ వడ్డీ కూడా బ్యాంకుల్లో 13.5శాతం ఉంటే, ఎస్ఎల్బీసీ సమావేశంలో ముఖ్యమంత్రిగారు వారందరినీ కన్విన్స్ చేసి దానిని 9.5శాతానికి తగ్గించడం జరిగింది.

ఉ. 10.30

30 నెలల్లో దాదాపు తొమ్మిది లక్షల సంఘాలకు బ్యాంకుల ద్వారా రూ.54,043 కోట్లు ఇచ్చాం. దీనికి తోడు స్త్రీనిధి నుండి కూడా ఐదు కోట్ల రూపాయల పైచిలుకు ఇచ్చాం. మహిళా సంఘాలు పటిష్టంగా ఉండాలని, వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడాలని మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు అనేక చర్యలు తీసుకున్నారు. అందులో ఒక భాగమే ఆసరా పథకమని తెలియజేస్తున్నాను. మహిళలందరూ ఈ ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా, మంచిగా ఆశీర్వదించే విధంగా జగన్మోహన్ రెడ్డి గారి నిర్ణయం పని చేస్తుందని తెలియజేస్తున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

MR.SPEAKER: Hereafter, single supplementary only. We have no time because we have to attend Indian Constitution Day programme.

స్త్రీ నిధి కార్యక్రమం

ప్రశ్న నెం.1396(44)

సర్వశ్రీ /శ్రీమతి జొన్నలగడ్డ పద్మావతి, విశ్వసరాయి కళావతి, రెడ్డి శాంతి, విడదల రజని, ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) 2014-19 కాలంలో స్త్రీనిధి కార్యక్రమం క్రింద నిధుల దుర్వినియోగం మరియు ఏవైనా అక్రమాలను ప్రభుత్వం గుర్తించిందా;

ఆ) అయితే, దానికి బాధ్యులైన వారిపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

ఇ) సదరు కార్యక్రమానికి సంవత్సరాల వారీగా ఖర్చు చేసిన నిధుల వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి) గారి సమాధానం:

అ) i) అవును మేడమ్, రూ.8,85,25,634/-ల మొత్తం నిధులు దుర్వినియోగ మయ్యాయి.

ii) 2014-19 కాలంలో 109 విఓఎలు, 56 మంది సామాజిక సభ్యులు, 32 మంది క్షేత్ర సిబ్బంది ద్వారా 197 కేసులలో అక్రమాలు జరిగినట్లు నివేదించబడింది.

ఆ) i) ఇప్పటి వరకు పైన పేర్కొన్న వాటిలో 104 కేసుల నుండి రూ.5,20,86,424/- ల మొత్తం రికవరీ జరిగింది.

ii) సర్వీసు నుండి 69 విఓఎలు,10 సామాజిక కార్యకర్తలు తొలగించబడ్డారు.

iii) విధుల నుండి 25 మంది క్షేత్రసిబ్బంది సస్పెండ్ చేయబడ్డారు.

iv) మిగిలిన 93 కేసులలో రికవరీ ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఇ) సంవత్సరం వారీగా పంపిణీ వివరాలను ఈ దిగువన ఇవ్వడమయింది.

వివరాలు/ సంవత్సరం	**2014-15**	**2015-16**	**2016-17**	**2017-18**	**2018-19**
	1	2	3	4	5
సభ్యులు	2,16,397	3,92,476	5,43,399	3,62,326	1,89,813
రూ.కోట్లలో	455.57	892.99	1,165.97	1,034.77	895.06

శ్రీమతి జొన్నలగడ్డ పద్మావతి (SMT. JONNALAGADDA PADMAVATHY) : ధన్యవాదాలు అధ్యక్షా, గతంలో 2014-19 సంవత్సరంలో స్త్రీనిధికి ఎంత మొత్తం ఇచ్చారు? 2019-21 లో మన ప్రభుత్వంలో ఎంత మొత్తం ఇచ్చారో ఆ తేడాను తెలియజేయాలని కోరుతున్నాను.

స్త్రీనిధి మీద మహిళలకు ఎంత అవగాహన కల్పించాం, ఆ తేడాను మన ప్రభుత్వం చూడగలిగిందా? సభ్యులు స్త్రీనిధిని ఎక్కువగా వాడుకోవడం, ఆ తేడాను మన ప్రభుత్వం వచ్చిన

తరవాత చూడగలిగామా? మన ప్రభుత్వం వచ్చిన తరవాత వడ్డీ రాయితీని ఎంత ఇచ్చామో తెలియజేయాలని కోరుతున్నాను.

జగనన్న తోడు పథకాన్ని ఈ స్త్రీనిధి ద్వారా అందించడం జరిగింది, దాని ద్వారా ఎంతమంది లబ్ధి పొందారు? వడ్డీ రాయితీ ఎంత ఇచ్చారు? గతంలో వీఏవోలకు నిధులు అందించడం వల్ల నిధులు దుర్వినియోగం జరిగింది, దానిని మన ప్రభుత్వం ఎలా అధిగమిస్తోందో తెలుసుకోవాలనుకుంటున్నాను. గతంలో లోన్ రికవరీ రేట్ ఎంత ఉండేది, మన ప్రభుత్వంలో ఎంత వరకు అధిగమించాం, ఎంత వరకు సాధించాం?

చంద్రబాబు నాయుడు గారు పెద్ద ఎకనమిస్ట్ అని ఆయన చెప్పుకుంటుంటారు. వారి పాలనలో మహిళలకు ఎంత రుణం ఇచ్చి Women Empowerment జరిగిందో తెలపాలని కోరుతున్నాను. జగనన్న వచ్చిన తరవాత Women Empowerment ఎంత జరిగింది, ఎంత మంది లోన్స్ తీసుకున్నారో, ఎవరు ఎకనమిస్టో వివరాలు తెలుసుకోవాలనుకుంటున్నాను.

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి (SRI PEDDIREDDI RAMACHANDRA REDDY): 2014-19లో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రూ.4,444కోట్లు ఇచ్చారు. మన ప్రభుత్వం వచ్చిన తరవాత 2019-21 నవంబర్ 25వ తేదీ వరకు రూ.5,418 కోట్లు ఇచ్చాం. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో లోన్ రికవరీ రేటు డెబ్భై ఐదు శాతం మాత్రమే ఉండేది. మన ప్రభుత్వంలో తొంభై తొమ్మిది శాతం రికవరీ రేటు ఉంది.

వడ్డీ రాయితీ గురించి గౌరవ సభ్యులు అడిగారు. గతంలో 12.5 శాతం ఉంటే మన ప్రియతమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారు స్త్రీనిధి తరఫున ఎస్ఎల్బీసీతో మాట్లాడి 12.5 శాతం నుంచి పదకొండు శాతానికి తగ్గించారు. స్త్రీనిధి ఒక బ్యాంక్ మాదిరి పనిచేస్తుంది. వడ్డీ రాయితీ అనేది ఉండదు. కాకపోతే బ్యాంకుల ద్వారా వీరు అప్పు తీసుకొని స్త్రీనిధిని నడిపిస్తారు. 2021-22 సంవత్సరానికి రూ.30,000 కోట్లు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకుని నవంబర్ 25, 2021 నాటికి రూ.1,538 కోట్ల రుణాలను 1,77,000ల స్వయం సహాయక సంఘాల ద్వారా 5,29,000 సభ్యులకు పంపిణీ చేశాం. 'జగనన్న తోడు' రుణాలను కూడా స్త్రీనిధి ఇస్తుంది.

ఉ.10.40

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): క్వశ్చన్ నెం.1446 (48) మినిస్టర్ ఫర్ ట్రైబల్ వెల్ఫేర్

గిరిజనులకు జీవనోపాధి

ప్రశ్న నెం.1446 (48)

సర్వశ్రీ /శ్రీమతి

పి.రాజన్నదొర, విశ్వాసరాయి కళావతి, తెల్లం బాలరాజు, కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, చెట్టి పాల్గుణ, నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్యేలు

గౌరవనీయులైన ఉప–ముఖ్యమంత్రి (గిరిజన సంక్షేమం) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాः

ఎ) అడవులు మరియు అటవీ ఉత్పత్తుల మీద ఆధారపడి జీవనోపాధిని పొందేందుకు గిరిజనులు కష్టపడుతున్నారనేది వాస్తవమేనాः

బి)మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా గిరిజనులు వ్యవసాయం వైపు మళ్లుతున్నారని ప్రభుత్వం గుర్తించిందాः

సి)ప్రభుత్వం ద్వారా గిరిజనులకు పంపిణీ చేయబడిన భూమి వివరాలేమిటిः

డి) గిరిజనుల సాగు పద్ధతుల మరియు బృందాల వివరాలమేమిటి?

శ్రీ పాముల పుష్పశ్రీవాణి (ఉప–ముఖ్యమంత్రి (గిరిజన సంక్షేమం)) గారి సమాధానం

ఎ) అవునండీ

బి) అవునండీ.

సి) వివిధ పథకాల క్రింద ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేసిన భూమి వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

భూమి రకం	లబ్ధిదారులు	పంపిణీ చేసిన విస్తీర్ణం (ఎకరాలలో)
ఆర్ఓఎఫ్ఆర్	1,06,511	2,06,026
డికెటి	25,573	38,801
మొత్తం	1,32,084	2,44,827

డి) గిరిజన బృందాల ద్వారా అవలంభించబడిన పంట పండించు విధానాలు.

- పోడు / వంతులసాగు
- టెర్రస్‌సాగు
- వర్షాధారసాగు
- మిశ్రమ పంటలు వేయడం
- అంతరపంటలు వేయడం
- జెడ్‌బిఎన్‌ఎఫ్ (సున్న బడ్జెటు సహజ వ్యవసాయం విధానం) / ఆర్గానిక్ వ్యవసాయ విధానం

పండించిన పంటలు

వరుస సంఖ్య	జిల్లా / ఐటిడిఎ పేరు	సాగు చేసిన పంటల పేరు	గిరిజన బృందాలు
1	ఐటిడిఎ సీతంపేట	వరి, రాగి,కందులు, జీడిపప్పు, మామిడి, చింతపండు, అనాస, సీతాఫలం, నిమ్మ, జొన్నలు, మరియు ఇతర పప్పుధాన్యాలు	సవర, కాపు సవర మొదలైనవారు
2	ఐటిడిఎ పార్వతిపురం	జీడిపప్పు, పప్పులు, చింతపండు, జొన్నలు మరియు ఇతర పప్పుధాన్యాలు	జతాపు, సవర గదబ

3	ఐటిడిఎ పాడేరు	వరి, రాగి, జొన్నలు, బజ్రా, వేరుశనగ, పనస,మిరియాలు, మామిడి, అనాస, రామఫలం, కాఫీ, అల్లం, చిరుధాన్యాలు, ఇతర పప్పులు మొదలైనవి	భగత, వాల్మీకి, కొండదొర మొదలైనవి
4	ఐటిడిఎ ఆర్సివరం	జీడిపప్పు, మామిడి, రాగి, వరి, చిరుధాన్యలు, జాస్రా మరియు ఇతర పప్పుధాన్యాలు	కొండారెడ్డి వాల్మీకి, కొండకమ్మర, కోండదొర
5	ఐటిడిఎ చింటూరు	వరి, మిరప పత్తి, పొగాకు, చిరుధాన్యాలు మరియు ఇతర పప్పుధాన్యాలు మున్నగునవి	కోయనైకపాడు, లంబాడీలు, కొండా రెడ్డి
6	ఐటిడిఎ కె.ఆర్.పురం	వరి,పొగాకు, పత్తి, జీడిపప్పు తృణ ధాన్యాలు మరియు ఇతర పప్పుధాన్యాలు	కొయ, కొండారెడ్డి
7	కృష్ణా	మామిడి, వరి, పత్తి ఎర్రమిరప వేరుశనగ, తృణ ధాన్యాలు మరియు ఇతర పప్పులు మొదలైనవి	లంబాడీ
8	గుంటూరు	పత్తి, మిరప, తృణధాన్యాలు మరియు ఇతర పప్పులు మొదలైనవి	చెంచు, యానాది సుగాలి, ఎరుకల
9	ప్రకాశం	పత్తి, వరి, మిరప, బొప్పాయి, మామిడి, తృణధాన్యాలు మరియు ఇతర పప్పులు	ఎరుకల, యానాది, సుగాలి, చెంచు
10	ఎస్పిఎస్ఆర్ నెల్లూరు	వరి, మినుములు, పెసర, వేరుశనగ, తృణధాన్యాలు మరియు ఇతర పప్పులు	యానాది ఎరుకల నక్కల, సుగాలి

11	వైఎస్ఆర్ కడప	వేరుశనగ, అరటి, పొద్దుతిరుగుడు తృణ ధాన్యాలు మరియు ఇతర పప్పులు	సుగాలి, యానాచి, ఎరుకల
12	కర్నూలు	వరి, మామిడి, మిరప ఎర్ర మిరప, వేరుశనగ తృణధాన్యాలు మరియు ఇతర పప్పులు	చెంచు, సుగాలి, ఎరుకల
13	అనంతపురం	వేరుశనగ, వరి	ఎరుకల, సుగాలి
14	చిత్తూరు	టమాటా, మామిడి, చింతపండు, వరి, కందులు, పప్పులు, వేరుశనగ, తృణ ధాన్యాలు మరియు ఇతర పప్పులు మొదలైనవి	యానాది, సుగాలి, ఎరుకల, నక్కల
15	ఐటిడిఎ శ్రీశైలం (పిటిజి చెంచు)	మామిడి, వరి, ఎర్రమిరప, పత్తి పొద్దుతిరుగుడు, తృణధాన్యాలు మొదలైనవి	సుగాలి, చెంచు

శ్రీ పీడిక రాజన్న దొర (SRI PEEDIKA RAJANNA DORA) (సాలూరు): అధ్యక్షా, ఈ ప్రశ్నలోనే గిరిజనులకు జీవనోపాధి అనే అంశం ఉంది. గిరిజనుల పూర్వ పరిస్థితులు ఎలా ఉండేవంటే, గిరిజనుల జీవనం, గిరిజనుల నివాసం అంతా అరణ్యమే. వారు కొండల్లో పుట్టి, కొండల్లో పెరిగి, కొండల్లో జీవించి, గిరులకు, తరులకు అంకితమయ్యారు. ఆదివాసీ యుగం నుండి ఆధునిక యుగం వరకు కూడా గిరిజనులు అడవి మీద, అటవీ ఉత్పత్తుల మీద ఆధారపడి జీవిస్తూ వచ్చారు. క్రమ క్రమంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అటవీ ఉత్పత్తులు తరుగుతున్నాయి. గతంలో భూమి కావాలనే ఆలోచనతో అటవీ భూమి సాగు చేసుకుంటే ఆటంకాలు వచ్చేవి. గతంలో అటవీ ఉత్పత్తులు సేకరిస్తే ఆటంకాలు వచ్చేవి. అందుకని బ్రిటీషు కాలం నుంచి అల్లూరి సీతారామరాజు, కొమురం భీమ్ లాంటి అనేక సమరయోధుల ద్వారా భూమి కావాలి అనే ఆలోచనతో ఆంధ్రా ప్రాంతంలోని "భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం" అనే నినాదంతోనూ, తెలంగాణా ప్రాంతంలో "జల్–జంగిల్–జమిన్" అనే నినాదంతోనూ పోరాటాలు చేయడం జరిగింది. ఈ పోరాటాల ఫలితంగా అటవీ హక్కుల చట్టం 2006 వచ్చింది. అటవీ శాఖ చట్టం వచ్చిన తరవాత అనేక అవాంతరాలు, ఆటంకాలు, ఇబ్బందులు వచ్చేవి. అయినా సరే, వెనక్కి తగ్గేదే లేదని ఆనాటి ముఖ్యమంత్రివర్యులు మన ప్రియతమ నేత డా.రాజశేఖర రెడ్డిగారు స్వయంగా నిండు సభలోనే చెప్పారు. ఆ పరిస్థితుల్లో

డా.రాజశేఖర రెడ్డిగారు ఉమ్మడి రాష్ట్రంలోనే 4,30,000 ఎకరాల భూమిని గిరిజనులకు ఇచ్చారు. 13సంవత్సరాలల్లో 2,34,278 ఎకరాల భూమిని 96,031మంది గిరిజనులకి ఇచ్చారు. నేటి ముఖ్యమంత్రి గిరిజనుల ఆత్మబంధువు, గిరిజనుల నేస్తం, డా.రాజశేఖర రెడ్డి గారి బిడ్డ జగన్మోహన్‌రెడ్డిగారు వచ్చిన తరవాత 2,06,026 ఎకరాలను 1,06,511మంది గిరిజనులకు ఇచ్చారు. డీకేటి పట్టాలు 38,800 ఎకరాలను 25,573మందికి ఇచ్చారు. మొత్తం 2,44,827 ఎకరాలను 1,32,084 మంది గిరిజనులకు ఇచ్చారు. వారు 13 సంవత్సరాల్లో సుమారుగా 2,34,000 ఎకరాలు ఇస్తే, మా జగనన్న రెండున్నర సంవత్సరాలలోనే 2,44,000ఎకరాలు గిరిజనులకు ఇచ్చారని తెలియజేస్తున్నాను. మా జగనన్న గిరిజనులకు మంచి చేయాలనే ఆలోచనతో, సేవ చేయాలనే దృక్పథంతో పని చేస్తున్నారు.

గతంలో చంద్రబాబునాయుడుగారు ట్రైకార్ సంస్థ ద్వారా రెండు ఎకరాలు కొని ఇస్తామని చెప్పారు. ఆయన ట్రైకార్ సంస్థకే చైర్మన్‌ని నియమించలేదు ఇంక కొనడం ఎలా జరుగుతుంది? కేవలం ఓట్ల కోసమే రెండు ఎకరాలు ఇస్తామని చెప్పి ట్రైకార్ సంస్థకు చైర్మన్‌ని నియమించకుండానే గిరిజనులను మాయ చేసి, మభ్య పెట్టి మోసం చేశారు. అంతేకాదు, ఉచితంగా RoFR పట్టాలు, DKT పట్టాలు ఇవ్వచ్చు. కానీ ఆ భూమిని కూడా ఇవ్వలేదు, వారు ఇవ్వలేదు కాబట్టే ఈనాడు మా గౌరవ ముఖ్యమంత్రివర్యులు, మా ప్రియతమ నేత జగన్మోహన్‌రెడ్డిగారు గిరిజనులకు పట్టాలు ఇవ్వగలిగారంటే అతిశయోక్తి కాదు. రాష్ట్రంలో రైతు భరోసా కింద రూ.18,777కోట్లు ఇచ్చారు. 3,42,387మంది గిరిజనులకు రూ.749.12కోట్లు ఇచ్చారు. గిరిజనులకు భూములు ఇచ్చి, రైతు భరోసా ఇచ్చి, భూమి అభివృద్ధి కోసం అనేక పథకాలు ఇచ్చి, గ్రామీణ ఉపాధి నిధులతో ఈ భూమి సాగు చేసుకోండి అని, ఈ భూమిలో కొత్త బావులు త్రవ్వించుకోమని చెప్పారు. అదే విధంగా భూములకు ఫెన్సింగ్ పెట్టించుకోమని, అనేక పంటలు పండించుకోండి, ఈ పట్టాల్లో మొక్కలు కూడా పండించుకోండి, మొక్కలను కూడా ఉచితంగా ఇస్తామని ఉప ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఉద్యాన వనాలు, సెరికల్చర్ సాగు కోసం నీటి గుంటలు తవ్వుకోవడం, కోళ్ల ఫారాలు, గొర్రెలు, మేకలు, పశువుల పెంపకం, ఒక పక్క ఉపాధి, ఇంకొక పక్క వ్యవసాయం ద్వారా అవకాశాలు కలుగజేస్తూ గిరిజనులు అన్ని విధాలా బాగుండాలి అందరితో పోటి పడాలనే ఆలోచనతోనే ముఖ్యమంత్రిగారు ఇన్ని భూములు ఇవ్వగలిగారు, చంద్రబాబునాయుడుగారిలా మాట ఇచ్చి వదిలేస్తే ఈరోజు గిరిజనుల పరిస్థితి వేరుగా ఉండేది.

జీడి పంట బంగారపు పంట. జగనన్న ఇచ్చిన భూముల్లో జీడి పంటలు పండించడం వలన ఇప్పుడు మంచి రేట్లు వస్తున్నాయి. అలాగే సపోటా, మేలు రకమైన మామిడి పండ్లు, డ్రాగన్ ఫ్రూట్స్, పామాయిల్ లాంటి పంటలతోబాటు ఉపముఖ్యమంత్రిగారు చెప్పినట్లు అనేక రకాల పంటలు పండించుకొంటూ గిరిజనులు సంతోషంగా ఉన్నారంటే దానికి కారణం ముఖ్యమంత్రివర్యులు అని తెలియజేస్తున్నాను. హార్టీకల్చర్ మొక్కలు నాటుతున్నాం కాబట్టి పర్యావరణానికి సమస్య ఉండదు.

అటవీ శాఖ అక్కడక్కడ అభ్యంతరం పెడుతోంది. అటవీ శాఖ నుంచి అభ్యంతరం లేకుండా చూడాలని ఉప ముఖ్యమంత్రివర్యులకు, ప్రభుత్వానికి మనవి చేసుకుంటున్నాను.

అలాగే ఈ భూమి కోసం ప్రత్యేకంగా "ఇ-యాప్" అని, గిరిభూమి వెబ్‌సైట్ అని పెట్టి అటు NREGS తోనూ, వ్యవసాయ శాఖతోను, రెవిన్యూ శాఖకు లింకు పెట్టి అవన్నీ అనుసంధానం చేసి గిరిజనులకు ఏం చేస్తే మంచి జరుగుతుందనే ఆలోచనతోనే మా ప్రభుత్వం పనిచేస్తోంది. మా గిరిజనుల కోసం జగన్మోహన్‌రెడ్డిగారు పనిచేస్తున్నారు కాబట్టి మేమందరం సంతోషంగా ఉన్నాం. మన ప్రభుత్వం వచ్చిన తరవాత ఎస్టీ కాంపొనెంట్ కింద రూ.11,155.34కోట్లు ఖర్చు చేశారు. అలాగే ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (DBT), పరోక్ష ప్రయోజన బదిలీ (Non DBT) అభివృద్ధికి కూడా రూ.7,753కోట్లు ఖర్చు పెట్టి 49.13లక్షల మంది గిరిజనులను మన ప్రభుత్వం, ఉప ముఖ్యమంత్రిగారు ఆదుకుంటున్నారు.

ఉ.10.50

గిరిజనలందరూ మన జగనన్న వైపు చూడాలి. ప్రతిపక్ష సభ్యుల కల్లబొల్లి మాటలు నమ్మకండి. చంద్రబాబునాయుడి గారి ప్రభుత్వం ఎస్టీ కమిషన్ వేస్తానని, రెండు ఎకరాలు ఇస్తానని, గిరిజన యూనివర్శిటీ ఇస్తానని గిరిజనులు లేని ప్రాంతాలన్నీ పరిగణనలోకి తీసుకుని ఏ విధంగా మోసం చేసిందనేది చెప్పాను. తమ ద్వారా గౌరవ ఉపముఖ్యమంత్రివర్యులను నాలుగు చిన్న ప్రశ్నలు అడుగుతాను. పెండింగ్‌లో ఉన్న ఆర్ఓఎఫ్ఆర్ భూమి క్లెయిమ్స్ దరఖాస్తులను ఎప్పటిలోగా పరిష్కరిస్తారు? ఫారెస్ట్, రెవెన్యూ, గిరిజన శాఖ సంయుక్త తనిఖీలు జరపనందున కొన్ని ఆర్ఓఎఫ్ఆర్ దరఖాస్తులు తిరస్కరించారు. వాటి పరిశీలన చేయుటకు ఆదేశాలు ఎప్పటిలోగా జారీ చేస్తారు లేదా జారీ చేశారా? మైదాన ప్రాంత గిరిజనులకు డికెటి భూములు ఇవ్వడానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి? రిజర్వ్ ఫారెస్ట్‌లో నివసిస్తున్న గిరిజనులు ఇళ్లు నిర్మించుకొనుటకు ఫారెస్ట్ శాఖ అభ్యంతరాలు చెబుతోంది. ఉప ముఖ్యమంత్రివర్యులు ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి అధికారులు రెండు సెంట్లు భూమినిస్తే మా గిరిజనులందరూ జగనన్న పేరు, ఉప ముఖ్యమంత్రిగారి పేరు, మీ పేరు చెప్పుకుని అక్కడ కూడు, గూడు, గుడ్డ లేని వారు సంతోషంగా జీవిస్తారని తెలియజేసుకుంటూ, అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణి (SMT.PAMULA PUSHPA SRIVANI) : అధ్యక్షా ఈరోజు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల విషయంలో జగన్మోహన్‌రెడ్డి గారి ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో ఉందనే విషయం తెలియచెప్పాల్సిన అవసరం ఉంది. జగన్మోహన్‌రెడ్డి గారు పోడు పట్టాలు అనే మహోత్తర కార్యక్రమాన్ని తీసుకు వచ్చారు. పోడు పట్టాల ఆవశ్యకత, చరిత్ర గురించి మనం చెప్పుకోవలసిన అవసరం ఉంది. కొండ కోనల్లో గిరి శిఖరాల్లో ఉండే అటవీ భూముల్లో పోడు వ్యవసాయం చేస్తూ పొట్ట నింపుకోవడం మా గిరిజన ఆదివాసీ జీవన సంస్కృతిలో ఒక ప్రధాన భాగం. స్వాతంత్ర్యం రాకముందు నుంచి తరతరాలుగా

ఆదివాసీలు పోడు వ్యవసాయం చేసుకుంటుండగా 18శతాబ్దంలో అప్పటి బ్రిటీషు ప్రభుత్వం రక్షిత అటవీ ప్రాంతం అనే పేరు చెప్పి పోడు వ్యవసాయాన్ని రద్దు చేసింది. వాస్తవానికి అప్పటి బ్రిటీషు వారు అడవులపై ప్రేమతో పోడు వ్యవసాయాన్ని రద్దు చేయలేదు. కేవలం ఆదివాసీల శ్రమను దోచుకోవడానికి, వారిపై అఘాయిత్యాలు, అత్యాచారాలు చెయ్యడానికి పోడు వ్యవసాయాన్ని బ్రిటీషు ప్రభుత్వం నిషేధించింది. ఆ పరిస్థితుల్లో మా గిరిజనులను ఆదుకోవడానికి, ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న ఆదివాసీల కష్టాలను కడ తేర్చడానికి వచ్చిన విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజుగారు తొలిసారిగా బ్రిటీషు దొరలపై తిరగబడి వారిని తరిమికొట్టారు. రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని తన తిరుగుబాటుతో గడగడలాడించి చివరకు ఆదివాసీల హక్కులను కాపాడడం కోసం తన ప్రాణాలను సైతం అర్పించారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా పోడు వ్యవసాయం చేస్తున్న ఆదివాసీల పరిస్థితుల్లో ఎటువంటి మార్పు రాలేదు. తరతరాలుగా సాగు చేసుకుంటున్న అటవీ భూములపై వారికి ఎటువంటి హక్కులు రాలేదు. ఆ ఒకే ఒక్క కారణంతో ఫారెస్ట్ అధికారులు పోడు వ్యవసాయం చేసుకున్న ఆదివాసీలపై ఎప్పటికప్పుడు దాడులు చేస్తూనే ఉండేవారు. గిరిజనులు పండించుకునే పంటలను ధ్వంసం చేసేవారు. జైలులో కూడా పెట్టేవారు. అటువంటి సమయంలో రాజశేఖర్‌రెడ్డి గారు పాదయాత్ర చేసి గిరిజనుల కష్టాలను తెలుసుకున్నారు. 2006లో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు వారిని ఒప్పించి దేశ వ్యాప్తంగా అటవీ హక్కుల చట్టాన్ని అమలు లోకి తీసుకురావడంలో రాజశేఖర్‌రెడ్డి గారు కీలకపాత్ర పోషించారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. 2008లో రాజశేఖర్‌రెడ్డి గారు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అప్పట్లో రాజశేఖరరెడ్డి గారు 1,30,000 ఎకరాలను 56,000 గిరిజన కుటుంబాలకు వ్యక్తిగత పట్టాలు పంపిణీ చేశారు. ఆ రకంగా రాజశేఖరరెడ్డి గారు గిరిజనులకు మేలు చేశారు. ఆయన చనిపోయిన తరువాత గడిచిన పది సంవత్సరాలలో వచ్చిన ముఖ్యమంత్రులు ఎవరూ ఆ స్థాయిలో ఆదివాసీల కష్టాలను పట్టించుకోలేదు. టీడీపీ హయాంలో నామమాత్రంగా ఒక్కసారి పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. రాజశేఖరరెడ్డి గారు గిరిజనులకు ఎలాగైతే మేలు చెయ్యడం జరిగిందో ఆ మేలు మళ్లీ జగన్మోహన్‌రెడ్డి గారు వస్తేనే మాకు న్యాయం జరుగుతుందని నమ్మిన మా గిరిజన ప్రజలందరూ 2019లో జగన్మోహన్‌రెడ్డి గారికి పట్టం కట్టారు. జగన్మోహన్‌రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు లాంచ్ చేసే నేపథ్యంలో అక్టోబర్ 2వ తేదీన గిరిజనులను తన కుటుంబ సభ్యులుగా అభివర్ణించారు. ఈరోజు వరకు రాష్ట్రంలో మా గిరిజనులను తన కుటుంబ సభ్యులుగా అభివర్ణించిన ముఖ్యమంత్రులు కానీ, ప్రభుత్వాలు కానీ, పార్టీలు కానీ లేవు. ఆ ఘనత జగన్మోహన్‌రెడ్డి గారిదని తెలియజేస్తున్నాను. (బెల్) ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలను అర్హులందరికీ ఇవ్వాలని, రిజక్ట్ అవుతున్న క్లెయిమ్స్ ఎందుకు రిజక్ట్ అవుతున్నాయో పరిశీలించమని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో 2020 అక్టోబర్ 2 నుంచి ఇప్పటి వరకు 1,06,511మంది గిరిజనులకు 2,06,026 ఎకరాల అటవీ భూములకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలను జగన్మోహన్‌రెడ్డి గారి ప్రభుత్వం అందజేసిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల విషయానికి వస్తే ఇంతవరకు గిరిజనులు పోడు వ్యవసాయం చేసుకున్న భూములు, షెడ్యూల్డ్

ఏరియాలో ఉన్న అటవీ భూములకు మాత్రమే ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఇస్తున్నారు. అటవీ ప్రాంతంలో ఉన్న రెవెన్యూ భూముల్లో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలకు అర్హత లేదు. అలాంటివారు రిజక్ట్ అవుతున్న సందర్భంలో జగన్మోహన్‌రెడ్డి గారు వాళ్లకి డికెటి పట్టాలు ఇవ్వమని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా 25,573 మంది గిరిజన కుటుంబాలకు 38,801 ఎకరాల భూమిని డికెటి పట్టాల రూపంలో ఇవ్వడం జరిగింది. డికెటి పట్టాలు ఇవ్వడమే కాకుండా రాష్ట్రంలో ఆ భూమి అభివృద్ధి కోసం ప్రభుత్వం ఏమి చేస్తుందో తెలియజేయాల్సిన అవసరం ఉంది. డికెటి పట్టాలు ఉన్న రైతులకు రైతు భరోసా క్రింద రూ.13,500 చొప్పున రూ.34.52కోట్లు వాళ్లకి ఇచ్చారు. అదే విధంగా MGNREGS ద్వారా ఈ ల్యాండ్ డెవలప్‌మెంట్ చేయడం జరుగుతుందనే విషయాన్ని కూడా తెలియజేస్తున్నాను. వ్యవసాయ శాఖ ద్వారా విత్తనాలు, ఎరువులు సరఫరా చేయడం, రైతులకు శిక్షణ ఇవ్వడం వంటి కార్యక్రమాలు కూడా చేయడం జరుగుతుంది.

హార్టీకల్చర్ డిపార్ట్‌మెంట్ ద్వారా జీడి మామిడి మొక్కలు మరియు డ్రిప్ ఇరిగేషన్ ఇవ్వడం జరుగుతుంది. ఈ రోజు డికెటి భూములలో చిరుధాన్యాలు, పప్పుల వంటి పంటలు పండించడం జరుగుతుంది. డికెటి భూములలో జల కళ పథకం ద్వారా నీటి పారుదల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. దీని కోసం రాష్ట్ర స్థాయి అధికారులను సెక్రటరీ, ప్రిన్సిపల్ సెక్రటరీలతో సహా జిల్లాలకు పర్యవేక్షణాధికారులను పంపి ఈ కార్యక్రమం నిర్వహించి దేశ స్థాయిలో అత్యధిక పట్టాలను గిరిజనులకు అందజేయడం జరిగింది. ఇది గిరిజనుల పట్ల జగన్మోహన్‌రెడ్డి గారికి ఉన్న చిత్తశుద్ధి అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. (బెల్) జగన్మోహన్‌రెడ్డి గారు చేసిన గొప్పతనం గురించి చెప్పాలంటే Ministry of Rural Development, Government of India వారు పరిశీలించి సిమిలర్ మోడల్‌ని North Eastern States లో అమలు చేయడానికి ఒక డాక్యుమెంటరీ ఫిల్మ్ తయారు చెయ్యడం జరిగింది.

ఉ.11.00

ఇది గిరిజన భూములపై మన ప్రభుత్వానికున్న ప్రత్యేకమైన శ్రద్ధ అని తెలియచేస్తున్నాను. సాలూరు శాసనసభ్యులు రాజన్నదొరగారు అటవీ అధికారులు ఇబ్బంది పెడుతున్నారని చెప్పారు. ఫారెస్టు డిపార్ట్‌మెంటుతో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. పెండింగ్‌లో ఉన్న ROFR పట్టాలు కూడా త్వరలో ఇవ్వడానికి, తిరస్కరించిన క్లెయిమ్స్ పరిష్కరించడానికి, మిగిలిన డికెటి పట్టాలు ఇవ్వడానికి కూడా కార్యాచరణ రూపొందిస్తామని ఈ సందర్భంగా తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్‌గారి 125వ శత జయంతిని పురస్కరించుకుని రాజ్యాంగం ఆమోదించిన నవంబర్, 26 అనగా ఈ రోజు రాజ్యాంగ దినోత్సవాన్ని దేశం మొత్తం జరుపుకుంటున్నారు. మన రాష్ట్రంలో, మన అసెంబ్లీలోని కమిటీ హాలు

నెం.1లో ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో డా.బి.ఆర్.అంబేడ్కర్ గారికి నివాళులు అర్పించేందుకు సభ్యులందరూ హాజరు కావాలని కోరుతున్నాను. Now, tea break for 20 minutes.

(The House then adjourned at 11.01 am)

మ.1.00

(The House re-assembled at 1.04 p.m. with the Hon'ble Speaker in the Chair)

MR.SPEAKER: All the papers included in the agenda are deemed to have been laid on the Table of the House.

PAPERS LAID ON THE TABLE

1. "A copy of the following Notifications:
   i. "G.O.Rt.No.152, Higher Education (E.C.) Department, dated 20.10.2020, as required under Statute 25(3) of Rajiv Gandhi University of Knowledge Technologies Act, 2008 (Act No.18 of 2008)".
   ii. "G.O.Rt.No.170, Higher Education (E.C.) Department, dated 08.12.2020, as required under Statute 25(3) of Rajiv Gandhi University of Knowledge Technologies Act, 2008 (Act No.18 of 2008)".
   iii. "G.O.Rt.No.43, Higher Education (E.C.) Department, dated 19.08.2021, as required under Statute 25(3) of Rajiv Gandhi University of Knowledge Technologies Act, 2008 (Act No.18 of 2008)".
   iv. "G.O.Ms.No.44, Higher Education (E.C.) Department, dated 23.08.2021, as required under Section 15(2) of Andhra Pradesh Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act 1983 (Act No.5 of 1983)".
   v. "G.O.Ms.No.45, Higher Education (E.C.) Department, dated 23.08.2021, as required under Section 15(2) of Andhra Pradesh Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act 1983 (Act No.5 of 1983)".
   vi. "G.O.Ms.No.48, Higher Education (E.C.) Department, dated 04.09.2021, as required under Section 15(2) of Andhra Pradesh Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act 1983 (Act No.5 of 1983)".
   vii. "G.O.Ms.No.49, Higher Education (U.E) Department, dated 11.10.2019, as required under sub-section (1) of Section 23(3) of the Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission Act, 2019 (Act No.20 of 2019)".
   viii. "G.O.Ms.No.12, Higher Education (U.E) Department, dated 04.03.2020, as required under sub-section (1) of Section 23(3) of the Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission Act, 2019 (Act No.20 of 2019)".
   ix. "G.O.Ms.No.24, Higher Education (U.E) Department, dated 25.07.2020, as required under sub-section (1) of Section 23(3) the Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission Act, 2019 (Act No.20 of 2019)".

x. “G.O.Ms.No.25, Higher Education (U.E) Department, dated 25.07.2020, as required under sub-section (1) of Section 23(3) of the Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission Act, 2019 (Act No.20 of 2019)”.

xi. “G.O.Ms.No.116, Higher Education (U.E) Department, dated 25.07.2020, as required under sub-section (1) of Section 23(3) read with sub-section (4) of the Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission Act, 2019 (Act No.20 of 2019)”.

xii. “G.O.Ms.No.51, Higher Education (U.E) Department, dated 23.09.2020, as required under Section 45(3) of the Andhra Pradesh Private Universities (Establishment & Regulation) Act, 2016 (Act No.3 of 2016)”.

xiii. “G.O.Ms.No.34, Higher Education (U.E) Department, dated 15.10.2020, as required under Section 45 of Andhra Pradesh Education Act, 1982”.

xiv. “G.O.Ms.No.36, Higher Education (C.E.) Department, dated 15.07.2021, as required under Section 99(3) of Andhra Pradesh Education Act 1982 (Act No.1 of 1982)”.

xv. “G.O.Ms.No.55, Higher Education (C.E.) Department, dated 07.10.2021, as required under Section 15(2) of Andhra Pradesh Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act 1983 (Act No.5 of 1983)”.

xvi. “G.O.Ms.No.56, Higher Education (C.E.) Department, dated 20.10.2021, as required under Section 99(3) (a) and 99(1) (b) (XXV) of the Andhra Pradesh Education Act 1982 (Act No.1 of 1982)”.

2.“A copy of the Report of the Comptroller and Auditor General of India on State Finances Audit Report for the year ended 31st March, 2020 (Report No.3 of 2021) of Government of Andhra Pradesh, as required under Article 151(2) of the Constitution of India”.

III. SUPPLEMENTARY ESTIMATES OF EXPENDITURE FOR 2021-2022

MR.SPEAKER: I shall now request the Minister for Finance to move the motion for Supplementary Estimates.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

“That the Government be granted a sum not exceeding Rs.12649,23,10,000/- for further expenditure from 1st April, 2021 to 31st October, 2021 in the Financial year 2021-22 as per the Heads of Demands shown in the Notice dated 25th November, 2021.”

MR.SPEAKER: Motion moved. Now, the question is:

“That the Government be granted a sum not exceeding Rs.12649,23,10,000/- for further expenditure from 1st April, 2021 to 31st October, 2021 in the Financial year 2021-22 as per the Heads of Demands shown in the Notice dated 25th November, 2021.”

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it,

The motion is carried and the First Batch of Supplementary Estimates of Expenditure from 1st April, 2021 to 31st October, 2021 in the financial year 2021-22 are granted.

MR.SPEAKER: Now, let us take up Government Bills.

GOVERNMENT BILL

1. THE ANDHRA PRADESH APPROPRIATION (NO.4) BILL, 2021

MR.SPEAKER: I shall now request the Minister for Finance, Planning and Legislative Affairs to move the motion for leave to introduce the Andhra Pradesh Appropriation (No.4) Bill, 2021.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.4) Bill, 2021”.

MR.SPEAKER: Motion moved. Now, the question is:

“That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.4) Bill, 2021”.

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The motion is carried and the Bill is Introduced.

MR.SPEAKER: I shall now request the Minister for Finance, Planning and Legislative Affairs to move the motion for taking into consideration the Andhra Pradesh Appropriation (No.4) Bill, 2021.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

“That the Andhra Pradesh Appropriation (No.4) Bill, 2021 be taken into consideration”.

MR.SPEAKER: Motion moved. Now, the question is:
“That the Andhra Pradesh Appropriation (No.4) Bill, 2021 be taken into consideration”.

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The motion is carried and the Bill is Considered.

I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title

Please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it,

“The motion is adopted and Clause 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title form part of the Bill”.

MR.SPEAKER: I shall now request the Minister for Finance, Planning and Legislative Affairs to move the motion for passing the Andhra Pradesh Appropriation (No.4) Bill, 2021.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

“That the Andhra Pradesh Appropriation (No.4) Bill, 2021 be passed”.

MR.SPEAKER: Motion moved. Now, the question is:

“That the Andhra Pradesh Appropriation (No.4) Bill, 2021 be passed”.

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’
‘Ayes’ have it, ‘Ayes’ have it

The motion is carried and the Bill is Passed.

MR.SPEAKER: Now, statement made by Hon’ble Chief Minister.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY) : అధ్యక్షా ఈ మధ్య కురిసిన భారీవర్షాలతో రాయలసీమలోని కడప, చిత్తూరు, అనంతపురం జిల్లాలతోబాటు నెల్లూరు జిల్లాలో కురిసిన వర్షాల వలన అతలాకుతలమైన పరిస్థితుల మధ్య ఈ స్టేట్‌మెంట్ ఇస్తున్నాను. గడచిన 100 సంవత్సరాలలో కనీవినీ ఎరుగని విధంగా రాయలసీమలోని కడప, చిత్తూరు, అనంతపురం మూడు

జిల్లాల్లోనూ, నెల్లూరు జిల్లాలోనూ నవంబర్–16, నవంబర్–17 తేదీల్లో ఊహించని విధంగా వర్షాలు పడటం మనమంతా చూశాము.

మ.1.10

అధ్యక్షా, ఈ నెల రెండవ వారం తర్వాత ప్రారంభమైన వర్షాలు నేటికీ పడుతూనే ఉన్నాయి. ఈ నెల 16వ తేదీ నుంచి కుండపోత వర్షం ప్రారంభమైంది. అతి భారీ వర్షాలు రాయలసీమ ప్రాంతాన్ని ముంచెత్తడం చరిత్రలో కనీవినీ ఎరుగని పరిస్థితి. తిరుమల మాడవీధులు, తిరుపతి పట్టణంలో కూడా ఎన్నడూ కనీవినీ ఎరుగని భారీవర్షం కురిసి వాహనాలు కొట్టుకుపోవడం కూడా మనమంతా చూశాము. నీరు లేక అలమటించే రాయలసీమలో అనూహ్యమైన వరదలు వచ్చాయి.

అధ్యక్షా, గత గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత నవంబరు 19న శుక్రవారం ఉదయం గం.3ల నుంచి గం.6.30ని.ల వరకూ పింఛ , అన్నమయ్య రిజర్వాయర్లకు సంబంధించిన కట్టలు తెగిపోయాయి. దానివల్ల చెయ్యేరు నదీ పరీవాహక ప్రాంతంలోని గ్రామాలన్నీ జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. గొందూరు శివాలయం ప్రాంతంలో మందపల్లి, నందనూరులో బస్సులు వరదల్లో చిక్కుకుపోవడం వల్ల ప్రాణనష్టం కూడా సంభవించింది. ఇందుకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు వెల్లడిస్తూనే ఉన్నాము. అనూహ్యమైన పరిస్థితుల్లో వచ్చిన వరదల వల్ల కలిగిన ఆస్తి, ప్రాణనష్టాన్ని దాచిపెట్టిన కార్యక్రమం ఎప్పుడూ చేయలేదు. కష్టంలో ఉన్న వారికి సహాయం అందించడంలో ఏమాత్రం వెనకాడలేదు.

అధ్యక్షా, నాలుగు జిల్లాల్లో వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని, ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఈ స్టేట్‌మెంట్ ద్వారా సభ ముందు ఉంచుతున్నాను. కడప జిల్లాలో పింఛ , అన్నమయ్య రిజర్వాయర్ల దిగువ భాగంలో భారీ నష్టం సంభవించింది. పింఛ రిజర్వాయరు నిల్వ సామర్థ్యం 0.327 టిఎంసీలు. ఈ పింఛ రిజర్వాయరుకు దాని నిర్మాణ సమయంలో అంచనా వేయనంతగా వరద వచ్చింది. ఒక్కసారిగా ఆకాశానికి చిల్లు పడిందా అన్నంత వర్షం కురవడం వల్ల ఈ పరిస్థితి వచ్చింది. పింఛ రిజర్వాయరు మూడు స్పిల్‌వే గేట్లు, రెండు అత్యవసర పూడిక గేట్లు ఎత్తినా వరద ప్రవాహం గేట్ల ద్వారా బయటకు వెళ్లే సామర్థ్యం కంటే మూడు రెట్లు ఎక్కువ వచ్చింది. ఇదే విషయాన్ని మనం చెప్పడం మాత్రమే కాదు. మనల్ని విమర్శించే ప్రతిపక్షనాయకుడు చంద్రబాబు నాయుడు గారి అఫీషియల్ పత్రిక ఈనాడు దినపత్రికలో కూడా ఇదే విషయాన్ని ప్రచురించారు. పింఛ రిజర్వాయరు కేవలం 58వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయగలిగితే, 1.38లక్షల క్యూసెక్కుల వరద అక్కడకు రావడం జరిగింది. ఆ రిజర్వాయరు డిజైన్, డిశ్చార్జి, కెపాసిటీ కంటే మూడు రెట్లు వరద వచ్చి చేరింది. పింఛ రిజర్వాయరుకు వచ్చి చేరిన నీరు, ఆ రిజర్వాయరులో నిల్వ ఉన్న నీరంతా కట్టలు తెంచుకుని క్రింద ఉన్న అన్నమయ్య జలాశయంపై విరుచుకు పడింది. ఇదంతా కేవలం రెండు, మూడు గంటల వ్యవధిలోనే జరిగిపోయింది.

అధ్యక్షా, అన్నమయ్య జలాశయ సామర్థ్యం 2.239 టిఎంసీలు. నవంబరు 19న పింఛ, బహుద, మాండవ్య ఇంకా ఇతర వాగులు, వంకలు కలుపుకుని 3.2లక్షల క్యూసెక్కుల నీరు కేవలం రెండు, మూడు గంటల వ్యవధిలోనే చెయ్యేరు నుంచి బయటకు వచ్చి విరుచుకు పడిందని కూడా తెలుగుదేశం పార్టీ అఫీషియల్ పత్రిక, ఈనాడు దినపత్రికలో ప్రచురించింది. నవంబరు 18వ తేదీ గురువారం ఉదయం గం.8.30ని.లకు పింఛ ప్రాజెక్టు ఇన్‌ఫ్లో కేవలం 3,845 క్యూసెక్కులు మాత్రమే ఉండగా, అదే రోజు సాయంత్రం గం.6.00ల నుంచి గం.8.30ని.ల ప్రాంతంలో ఇన్‌ఫ్లో ఒకేసారి 90,464 క్యూసెక్కులకు చేరింది. గురువారం ఉదయం గం.8.00ల నుంచి శుక్రవారం తెల్లవారుజాము వరకూ కడప జిల్లాలోని మొత్తం 51 మండలాల్లో సగటున 10.7 సెంటీమీటర్ల వర్షం కురిసిందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. దీనికి తోడు చిత్తూరు జిల్లాలోని తిరుపతి సహా ఇతర ప్రాంతాల్లో శేషాచల పర్వత శ్రేణికి వెనుక వైపు కురిసిన భారీ వర్షాల వల్ల వచ్చిన వరద నీరంతా చెయ్యేరు పరీవాహక ప్రాంతానికి చేరింది. మరో వైపు పీలేరు, రాయచోటిలో కూడా అధిక వర్షపాతం నమోదైంది. ఇదంతా ఏకకాలంలోనే జరిగింది. జిల్లాలోని ప్రధాన ప్రాజెక్టులైన అన్నమయ్య, బుగ్గవంక, వెలిగొల్లు, చిత్రావతి, మైలవరం, గండికోటకు భారీగా వరద వచ్చింది.

అధ్యక్షా, ఇంతకుముందు చెప్పినట్లు ఇది అనూహ్యమైన వర్షం, అనూహ్యమైన వరద. మామూలుగా ఏడాది మొత్తం కురిసిన వర్షాలకు కూడా ఆ జలాశయాలు పూర్తిగా నిండవు. అటువంటి ప్రాంతంలో ఒకటి, రెండు రోజుల కుంభవృష్టితో ఈ ప్రాజెక్టు డిజైన్ చేసినవారే ఊహించని విధంగా వచ్చిన వరద బయటకు పోవడానికి గేట్లు కూడా సరిపోనంతగా రావడం వల్ల పింఛ , అన్నమయ్య రిజర్వాయర్ల కట్టలు తెగిపోయాయి. నవంబరు 18వ తేది అర్ధరాత్రి ఒంటిగంట సమయానికి అన్నమయ్య రిజర్వాయరు ఇన్‌ఫ్లో 2.3లక్షల క్యూసెక్కులకు చేరితే, మరునాటి ఉదయం గం.5.30 ని.లకు 3.2లక్షల క్యూసెక్కులు దాటింది.

మ.1.20

అధ్యక్షా, పింఛ జలాశయం కట్టలు తెగిపోయి మొత్తం నీరంతా ఒకేసారి అన్నమయ్య ప్రాజెక్టుకు రావడంతో పరిస్థితి ప్రమాదకరంగా మారింది. Discharge capacity from Annamayya Project 2,17,000cusecs. 19వ తేదీ తెల్లవారజామున 3.2లక్షల క్యూసెక్కులు దాటింది. అన్నమయ్య ప్రాజెక్టు కట్టిన తరవాత గాని, గత 50సంవత్సరాల చరిత్రలో గాని ఇంత నీరు ఎప్పుడూ రాలేదు. కొన్ని గంటల వ్యవధిలోనే ఈ పరిస్థితి తలెత్తింది. ఏమాత్రం ఊహించలేని ఈ పరిస్థితుల్లో, గంటల్లోనే జరిగిపోయిన ఈ పరిణామ సమయంలో, అర్ధరాత్రి సమయంలో కూడా జిల్లా యంత్రాంగం వెంటనే అప్రమత్తమైంది. ఇదే విషయంలో అర్ధరాత్రి సమయంలో జిల్లా యంత్రాగం ఏ రకంగా అప్రమత్తమైందనే విషయాన్ని వాళ్ల పాంప్లెట్ పత్రిక అయిన ఈనాడులో వాళ్లే ఏమి రాశారో ఒకసారి చూడమని సభ్యులను అభ్యర్థిస్తున్నాను. (ఈనాడు పత్రికలో వచ్చిన “ఆ గ్రామాల్లో కాళ రాత్రి అని” రాసి ఉన్న హెడ్డింగ్‌తో “గురువారం అర్ద రాత్రి దాటాక చెయ్యేరు వరద చుట్టుముడుతోంది, అందరూ ఇళ్ల పైకి చేరండి, సురక్షిత ప్రాంతాలకు

తరలి వెళ్లండని రెవెన్యూ అధికారుల ద్వారా చాటింపు వేయించారు, అప్పటికే వరద ముంచుకు వచ్చింది. రాజంపేట మండలం, బాదనగడ్డపై నిర్మించిన అన్నమయ్య జలాశయం ఎర్త్‌బండ్ (కట్ట) వరద ఉధృతికి తెగిపోయిందని" సభలో ఉన్న స్క్రీన్లలో చూపిస్తూ) మన ప్రభుత్వాన్ని వ్యతిరేకించడమే పనిగా పెట్టుకున్న పత్రికల్లో అర్ధరాత్రి వేళ అధికారులు వెళ్లి ఏ రకంగా అప్రమత్తం చేశారన్నది వాళ్లే క్లియర్‌గా రాశారు. ఇందుకు సంబంధించిన వాస్తవాలు ఇవిగో అధ్యక్షా. 19వ తేదీ తెల్లవారజామున వరద వస్తే, ముందస్తుగానే 18వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు జిల్లా యంత్రాంగం మొత్తం అప్రమత్తమయింది. వాలంటీర్లు, వీఆర్వోలను మొత్తం అందర్నీ అలర్ట్ చేశారు. అన్నమయ్య ప్రాజెక్టు కింద కుడివైపునున్న Pullapothuru, Digumanduru, Kesambavaram, Gandluru, Hemadripuram తదితర గ్రామాల ప్రజలకు వీఆర్వోలు, సర్పంచ్‌ల ద్వారా ముందుగానే సమాచారమిచ్చి సుమారు 1250కుటుంబాలను అప్రమత్తం చేశారు. లోతట్టులో ఉన్న సుమారు 400 కుటుంబాలను ఎత్తైన ప్రాంతాలకు, 900మందిని రిలీఫ్ క్యాంప్స్‌కు తరలించారు. ఇవన్నీ ఎందుకు చెప్పాల్సి వస్తుందంటే, ప్రతిపక్షం రాజకీయాలు చేస్తోంది. అర్ధ రాత్రి పూట అధికారులు వెళ్లి చేసినా కూడా, ముందు రోజు సాయంత్రం ఆరున్నర నుంచి కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ దానిని వక్రీకరించే కార్యక్రమం జరుగుతుంది కాబట్టి ఇవన్నీ చెప్పాల్సి వస్తుంది.

అధ్యక్షా, 19వ తేదీన ఉదయం ఆరున్నర గంటలకు అన్నమయ్య డ్యామ్ తెగిపోయింది. 18వ తేదీ సాయంత్రం నుంచి అధికార యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలను అప్రమత్తం చేసి వేల మంది ప్రాణాలను కాపాడినప్పటికీ కనీసం వాళ్లకు క్రెడిట్ కూడా ఇవ్వకుండా రాజకీయాల కోసం బురద చల్లే కార్యక్రమం చేస్తున్నారు. అలా అనటం తప్పు అని చెప్పాల్సి వస్తుంది.

అధ్యక్షా, నందలూరు వద్ద బ్రిడ్జి పైనుంచి వెళ్తోన్న నాలుగు బస్సుల్లో ఒక బస్సు ముంపుకు గురై, 20మీటర్ల కింద పడింది. 10మంది అనుకోకుండా మృత్యువాత పడ్డారు. మిగిలిన 45మందిని ఎస్‌డిఆర్ఎఫ్ టీం కాపాడింది. అన్నమయ్య ప్రాజెక్టుకు దిగువన ఉన్న గ్రామంలో నదీ తీర ప్రాంతాన్ని ఆనుకుని ఉన్న శివాలయంలో కొంతమంది కార్తీక పౌర్ణమి సందర్భంగా పూజలు చేస్తుండగా ప్రమాదానికి గురయ్యారు. ఈ రెండు ఘటనల్లోనూ సుమారుగా 20మంది మరణించడం, గల్లంతు కావడం జరిగింది. అధికార యంత్రాంగం ముందస్తుగానే ప్రయత్నించడంతో శుక్రవారం మధ్యాహ్నానికే హెలికాప్టర్లను చేర్చగలిగాము. శుక్రవారం ఉదయం నుంచే ముంపు గ్రామాలకు తాగు నీరు, ఆహారం అన్నీ అందించడం జరిగింది. శుక్రవారం జరిగిన నష్టాన్ని నేను ఆ రోజే సమీక్షించి, వెంటనే హెలికాప్టర్లతో సహాయక చర్యలకు ఆదేశాలు ఇచ్చాను. శనివారం నేను కూడా ఏరియల్ సర్వే ద్వారా ముంపు ప్రాంతాలను చూశాను. ప్రధానంగా ఈ నాలుగు జిల్లాల్లో జరిగిన నష్టాన్ని ప్రతి రోజూ కలెక్టర్లతో కాన్ఫరెన్స్ నిర్వహించి నిరంతరాయంగా సహాయక చర్యలను అందించినా విమర్శిస్తున్నారు. "నేను గాలిలోనే వచ్చి గాలిలోనే పోతానని, ఎక్కడో ఒక చోట శాశ్వతంగా కనుమరుగవుతానని, తనను వ్యతిరేకించిన వైఎస్సార్ గారు కూడా కాలగర్భంలో కలిసిపోయారని" ప్రతిపక్ష నాయకుడు మాట్లాడారు.

(అధికార పార్టీ సభ్యులు షేమ్ షేమ్ చంద్రబాబునాయుడు అన్నారు)

ఆయన వెళ్లింది దేనికి, ఆయన మాట్లాడుతున్నది ఏంటి, ఆయన గారి సంస్కారానికి నా నమస్కారాలు అధ్యక్షా.

(సభలో నవ్వులు)

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరుస్తూ, షేమ్ షేమ్ చంద్రబాబునాయుడు అన్నారు)

అధ్యక్షా, కడప నా సొంత జిల్లా. ఈ రాష్ట్రంలోని ప్రతి పల్లె, ప్రతి మనిషి మీద మమకారం ఉండే మనిషిని నేను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అలాంటిది నా సొంత జిల్లా మీద కొంత ఎక్కువగానే ప్రేమ ఉంటుంది గానీ తక్కువేమీ ఉండదు.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

కడప జిల్లా మీద నాకున్న ప్రేమను ఏ రోజు కూడా నేను దాచుకోలేదు, ఎప్పుడూ బాహాటంగానే చూపిస్తుంటాను. నేను ప్రత్యక్షంగా వెళ్లి పర్యటన చేస్తానంటే, అక్కడ ఏమి జరుగుతుందో సీనియర్ అధికారులు నాకు చెప్పారు. వెళ్లాలి కదా, చంద్రబాబునాయుడుగారు ఆ మాదిరిగా వెళ్తున్నారు, బురద వేస్తాడు, బండలేస్తాడు, రాజకీయాల్లో ఉన్నాము కదా అని సీనియర్ అధికారులతో కూడా చర్చించాను.

మ.1.30

ఇప్పుడు సహాయం అందించడం, సహాయ పునరావాస చర్యలు ముఖ్యమని సీనియర్ అధికారులు చెప్పారు. జిల్లా యంత్రాంగం ఆ పనుల్లో నిమగ్నమై ఉన్నారు. పర్యవేక్షణ కోసం ప్రత్యేక అధికారులను, ఆ ప్రాంత మంత్రులను, ఎమ్మెల్యేలను అక్కడకు పంపాం. సభకు హాజరు కావలసిన అవసరం లేదు, అక్కడే ఉండి పనులు చూసుకోవాలని కూడా చెప్పాను.

ఈ సమయంలో ముఖ్యమంత్రి అక్కడికి వెళితే జరిగేది ఏమిటనేది అధికారులు వివరించారు. ముఖ్యమంత్రి వస్తున్నారని, ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు చేయడంలో జిల్లా యంత్రాంగమంతా బిజీ అవుతుంది. వరద బాధితులకు అండగా ఉండే పనులు వదిలేసి నా పర్యటనపై ఫోకస్ పెడుతుంది. దీని వల్ల సహాయక చర్యలు, సహాయక కార్యక్రమాలు ఆగిపోయి సీఎం చుట్టూ యంత్రాంగం, మీడియా హడావిడి ఉంటుంది తప్ప పనులు జరగవు.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఇదే విషయం అనుభవపూర్వకంగా అధికారులు నాకు చెప్పారు. నాకు కూడా పోవాలని అనిపించింది. కానీ నా పర్యటన నాలుగు రోజులు ఆలస్యం అయినా ఫరవాలేదు అని ఆగాను. పర్యటన ఆగితే నష్టమా, సహాయక కార్యక్రమాలు ఆగితే నష్టమా అన్నది ఆలోచన చేయాల్సిందిగా కోరుతున్నాను.

హుద్‌హుద్ తుపాను వచ్చినపుడు నేనే వెళ్లి ఆ తుపానును ఆపానని చంద్రబాబు నాయుడు గారు అన్నారు.

(సభలో నవ్వులు)

తరవాత తితిలి తుపాన్ వచ్చింది దాన్ని దారి మళ్లించాను అని చంద్రబాబు నాయుడు గారు అన్నారు.

(సభలో నవ్వులు)

ఆనాడు టీవీల్లో, పత్రికల్లో రోజూ కనిపించే వ్యక్తి చంద్రబాబు నాయుడు గారు. అప్పట్లో ఆయన ప్రకటించిన అరకొర సహాయం కూడా ఇవ్వలేక పోయాడు. ఇటువంటి ప్రకటనలు చేసి, హడావిడి చేసి, డ్రామాలు చేసిన గత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారని తెలియజేస్తున్నాను.

మన రాష్ట్రానికి పక్కనున్న ఒడిశా రాష్ట్రంలో ప్రతి సంవత్సరం విపరీతంగా తుపానులు, వరదలు వస్తుంటాయి. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ గారు రాష్ట్రంలో వరదలు వచ్చినపుడు ఎప్పుడైనా కనిపించాడా అని ఒకసారి అందరూ ఆలోచించాలి. వెళ్లలేక పోవడానికి కారణం ఇంతకు ముందు నేను చెప్పినట్లుగా ముఖ్యమంత్రి గారు వస్తున్నారు కనుక వారి పర్యటన మీద ధ్యాస పెట్టి సహాయక చర్యల మీద ఫోకస్ తగ్గిస్తారు. సీఎం చుట్టూ అధికారులు తిరగడం, మీడియా ఉండడం జరుగుతుంది. పర్యవేక్షణ సహాయక చర్యల్లో వెనుకడుగు వేయడం జరుగుతుంది. కనుక ఎప్పుడు కూడా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కనిపించడు.

(సభ్యులు బల్లలు చరిచారు)

మనం చేయాల్సిన పనులు ఏమంటే, వరద సహాయక పనులు జరిపించడం, సహాయక కార్యక్రమాలు జరుగుతున్నాయా లేదా అని పర్యవేక్షించడం. పనులు జరగడానికి ఏమి చేయాలి, ఎటువంటి ఆదేశాలు ఇవ్వాలో ఇస్తూ, ఒక వైపు సమీక్షా సమావేశాలు చేస్తూ, మరొక వైపు పనులను పర్యవేక్షించేందుకు అనుభవం గల సీనియర్ అధికారులను జిల్లాకు ఒకరిని పంపడం, జిల్లాకు సంబంధించిన మంత్రులను, స్థానిక ఎమ్మెల్యేలను అక్కడే ఉండి పర్యవేక్షించమని చెప్పడం వల్ల అందరూ పర్యవేక్షణలో నిమగ్నమవుతారు. సూపర్‌విజన్ ఎందుకంటే అక్కడ క్వాలిటీ పనులు జరుగుతున్నాయా లేదా అని పర్యవేక్షించడం కోసం జరుగుతున్న ప్రతి కార్యక్రమం గురించి ఫీడ్‌బ్యాక్ తెప్పించుకొని, దానికనుగుణంగా ఆదేశాలు ఇస్తూ, పనులు సరిగా జరిగితే మంచి ఫలితాలు వస్తాయి.

కడప జిల్లా నా ప్రాంతమని ఇంతకు ముందే చెప్పాను. నేను కచ్చితంగా అక్కడకు వెళ్తాను, కాకపోతే సహాయక చర్యలకు అంతరాయం కలిగించే విధంగా కాకుండా సహాయక చర్యలు అయిపోయిన తరవాత మా ప్రాంతానికి వెళ్లి పనులు బాగా జరిగాయా లేదా? అధికారగణం బాగా చూసుకున్నారా లేదా అని కచ్చితంగా అడిగి తెలుసుకుంటాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఇంకా సరిదిద్దాల్సినవి ఏమైనా ఉంటే కచ్చితంగా సరిదిద్దుతాను. నేను ప్రత్యక్షంగా అక్కడకు వెళ్లకపోయినా అన్నమయ్య, పింఛ ప్రాజెక్ట్‌లు వరదల ప్రాంతాల్లో కానివ్వండి, ఎక్కువగా దెబ్బతిన్న నాలుగు జిల్లాల్లో కానివ్వండి ప్రభుత్వ యంత్రాంగం ఇంత వరకు ఏమి చేసిందో క్లుప్తంగా ఈ సభ ముందు, తద్వారా ప్రజల ముందు ఉంచదలిచాను. ఎందుకంటే ఇది చాలా ముఖ్యమైనది.

నాలుగు జిల్లాల్లో 119 మండలాల్లో వరదల ప్రభావం ఉంది. చిత్తూరు జిల్లాలో 66 మండలాలు, అనంతపురము జిల్లాలో 62 మండలాలు, కడప జిల్లాలో 48 మండలాలు మరియు నెల్లూరు జిల్లాలో 23 మండలాలు ప్రభావితం అయ్యాయి. మొత్తం 1990 గ్రామాలు ప్రభావితం అయ్యాయి. ఇందులో 211 గ్రామాలు వరద ముంపుకు గురయ్యాయి. వరదల వల్ల దురదృష్టవశాత్తు నలభై నాలుగు మంది మరణించారు. మరో పదహారు మంది గల్లంతయ్యారు. పూర్తిగా దెబ్బతిన్న ఇళ్లు 1,169 కాగా, పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లు 5,434 ఉన్నాయి. పాక్షికంగా దెబ్బతిన్న గుడిసెలు 604 ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో సహాయ పునరావాస కార్యక్రమాల్లో NDRF, SDRF కు చెందిన 25 teams, 2 helicopters, 22 Boats, 560 మంది సిబ్బంది పూర్తిగా పాల్గొనేటట్లు సూపర్‌వైజ్ చేశాం. మొత్తం 79,590 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

319 తాత్కాలిక క్యాంపులు ఏర్పాటు చేసి 79,590 మందికి పునరావాసం కల్పించాం. రాష్ట్ర ప్రభుత్వం తరఫున చేయాల్సిన అన్ని తక్షణ సహాయ చర్యల కింద ఆయా జిల్లా కలెక్టర్ల అకౌంట్లోకి రూ.84కోట్లు విడుదల చేశాం. నాలుగు జిల్లాల్లో విద్యుత్ సరఫరాను నిన్నటికి వంద శాతం పునరుద్ధరించాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

పర్యవేక్షణ బాధ్యతలన్నింటినీ సూపర్‌వైజ్ చేయడానికి జిల్లాకు ఒక ఐఏఎస్ అధికారిని స్పెషల్ ఆఫీసర్‌గా నియమించాం. జిల్లా మంత్రులను, స్థానిక ఎమ్మెల్యేలను, కలెక్టర్లతో అనుసంధానం చేసి పూర్తిగా రంగంలోకి దించాం. ఒక కంట్రోల్ రూం వెంటనే ఏర్పాటు చేసే దిశగా, ఆ కంట్రోల్ రూం కోసం మనం కేటాయించే నంబర్ తెలుసుకోవడంలో ఇబ్బందులు పడే పరిస్థితులు రాకూడదనే ఉద్దేశంతో ఒక నంబర్‌ను జిల్లా యంత్రాంగానికి ఇవ్వడమే కాక, మరొక నంబర్ అందరికీ తెలిసిన నానుడిలో ఉన్న 104కు ఫిర్యాదులు చేసుకునే విధంగా, ప్రతి జిల్లాకు exclusive call centre number ఇవ్వడమే కాకుండా 104 నంబర్‌ను యాడ్ చేసి Control Room 24x7 అందుబాటులోకి తీసుకొచ్చే కార్యక్రమం కూడా జరిగింది.

మ.1.40

రెండు వేలు, మూడువేల కుటుంబాలు కాదు ఏకంగా 95,949 వరద బాధిత కుటుంబాలకు నిత్యవసరాలు అందించే కార్యక్రమం శరవేగంగా పూర్తి చేశాం. 95,949 వరద బాధిత కుటుంబాలకు రూ.2000ల చొప్పున అదనపు సహాయం పూర్తిగా 100శాతం ఇచ్చాం. చంద్రబాబునాయుడు గారి హయాంలో ఏ ఒక్క సందర్భంలోనైనా ఇంత మానవత్వం చూపారా అని ఒక్కసారి వారిని ఆలోచన చేయమని అడుగుతున్నాను. గతంలో వరద బాధితులకు 25కేజీల బియ్యం ఇస్తే అది గొప్ప సంగతిగా ఫీల్ అయిపోయే పరిస్థితి వారిది. నేడు వరద బాధిత కుటుంబాలకు బియ్యం, ఆయిల్ ఇచ్చాము, వారు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ప్రతి ఇంటికి రూ.2000లు చొప్పున నగదు చేతికి ఇచ్చాం. చంద్రబాబునాయుడుగారు గతంలో ఎప్పుడూ ఇవ్వలేదు. సహాయక శిబిరాల్లో ఉన్న వారంతా తిరిగి వారి ఇళ్లకు చేరుకున్నారు. సహాయక శిబిరాల్లో ఉన్న వారికి ఆహారం, నీరు వంటి సదుపాయాలు ఇస్తూ క్వాలిటీని మానిటర్ చేయడం కోసం ప్రత్యేక ఆదేశాలు ఇచ్చాము. క్వాలిటీతో కూడిన ఫుడ్, వాటర్ సౌకర్యాలు కల్పించడమే గాకుండా వరద బాధితులకు తోడుగా ఉండేందుకు, వాళ్లు ఇంటికి వెళ్లేటప్పుడు వాళ్ల చేతుల్లో మరో రూ.2000లు డబ్బులు కూడా ఇచ్చి చిరునవ్వుతో వారిని ఇంటికి పంపించే కార్యక్రమం చేశాం. ఫైర్ సిబ్బంది సహాయాన్ని కూడా అందుబాటులోకి తీసుకొచ్చి వారి ఇళ్లను శుభ్రం చేసేందుకు సహాయకారిగా ఉండేలా చర్యలు తీసుకున్నాము.

త్రాగునీటి పథకాలు అన్నీ పునరుద్ధరిస్తున్నాం. మంచి నీటికి, ఇతర అవసరాలకు ఇబ్బంది లేకుండా రిజర్వాయర్ల ఆధారంగా చాలా గ్రామాలు తాగునీరు పైన ఆధారపడి ఉన్నాయి. తాగునీటి సమస్య రాకుండా ఉండటం కోసం ప్రత్యేకంగా దృష్టి పెట్టాము. ట్యాంకర్ల ద్వారా ఇప్పటికే నీరు సరఫరా చేస్తున్నాం. రాజంపేటలో 36 బోర్లను ఐడెన్టిఫై చేసి, వాటిని అందుబాటులోకి తీసుకొచ్చి పంపిణీ చేసే కార్యక్రమం కూడా జరుగుతోంది.

దురదృష్టవశాత్తు వరదల కారణంగా మరణించిన వారికి రూ.5,00,000లు శరవేగంగా అందిస్తున్నాము. వరదల కారణంగా మరణించిన వారికి డబ్బులు ఇంత తొందరగా ఇచ్చిన పరిస్థితి ఎప్పుడూ లేదు. చనిపోయిన వారికే కాదు, గల్లంతై ఆచూకి లభ్యం కాని వారి విషయంలో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, స్థానికంగా విచారణ జరిపించి వారికి ఎక్స్‌గ్రేషియా రూ.5,00,000లు ఇచ్చి 100శాతం పూర్తి చేశాం.

గతంలో ఇదే కార్యక్రమానికి నెలలు పట్టేది, గల్లంతైన వారికి ఒక్కరూపాయి కూడా నష్టపరిహారం వచ్చేది కాదు. వారం తిరగకమునుపే వారి చేతిలో డబ్బులు పెట్టడమే కాకుండా, గల్లంతైన వారికి కూడా అదే వారం లోపలే డబ్బులు ఇవ్వడం కూడా జరుగుతోంది. ఇంతకుముందు ఇదే కార్యక్రమానికి నెలలు పట్టేది, గల్లంతైన వారిని పట్టించుకునే పరిస్థితి కూడా లేదు. లభ్యమైన మృతదేహాలను వెంటనే గుర్తించడమే కాకుండా ఆ దేహాలను వారి కుటుంబాలకు అందించే కార్యక్రమం కూడా జరుగుతోంది.

వరదల్లో చిక్కుకుపోయిన ప్రాంతాలన్నింటిల్లో అంటువ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య శాఖను పూర్తిగా సన్నద్ధం చేశాం. ఒకటి కాదు, రెండు కాదు మొత్తం 653 మెడికల్ క్యాంపులు వారం పూర్తి కాకుండానే అక్కడ అందుబాటులో పెట్టాం.

5,286 పశువులు చనిపోతే ఆ యజమానులకు పరిహారం ఇచ్చాం. గతంలో పరిహారం ఇవ్వడానికి ఆరు నెలలు పట్టేది. అలాంటిది వారం లోపలే వారికి పరిహారం ఇచ్చాం. పశువులు చనిపోకూడదు, పశువులు బాగుండాలనే ఉద్దేశంతో 42,165 పశువులకు వ్యాక్సినేషన్ ప్రక్రియ ఇప్పటికే పూర్తి అయింది. మిగిలిన పశువులకు కూడా వ్యాక్సినేషన్ కార్యక్రమం శరవేగంగా జరుగుతోంది. పశువుల చనిపోతే ఆ యజమానులకు డబ్బులు ఇవ్వడం దగ్గర నుంచి వ్యాక్సినేషన్ ఇవ్వడం వరకు శరవేగంగా పూర్తి చేస్తున్నాం. పశువులకు దాణా దొరకని పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో 5044మెట్రిక్ టన్నులు ఇప్పటికే దాణా సరఫరా చేయడం కూడా జరిగింది. మిగిలిన పశువులకు కూడా శరవేగంగా దాణా పంపిణీ కార్యక్రమం జరుగుతోంది. పశువులకు సంబంధించి 232 వెటర్నరీ హెల్త్ క్యాంపులు నిర్వహించామంటే ఏ స్థాయిలో పశువుల మీద దృష్టి పెట్టామనేది వేరే చెప్పాల్సిన పని లేదు.

పూర్తిగా, పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లకు కూడా పరిహారం ఇచ్చాం. పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లు 5434 ఉన్నాయి. పూర్తిగా దెబ్బతిన్న ఇళ్లు 1169 ఉన్నాయి. పూరిళ్లకు రూ.3200లు, పక్కా ఇళ్లు పాక్షికంగా దెబ్బతింటే రూ.5200లు, పూర్తిగా ఇల్లు దెబ్బతింటే రూ.95100లు వీళ్లందరికీ నష్టపరిహారం వెంటనే ఇచ్చాము. పూర్తిగా దెబ్బతిన ఇళ్లకు రూ.95100లు ఇవ్వడమే కాకుండా, ఇళ్లు పూర్తిగా దెబ్బతిన్న వారికి రూ.1,80,000లతో కొత్త ఇల్లు శాంక్షన్ పత్రాలు కూడా వారి చేతుల్లో పెట్టడం జరిగింది.

గతంలో చంద్రబాబునాయుడుగారి హయాంలో పరిహారం ఇవ్వడానికి కనీసం మూడు నాలుగు నెలల సమయం పట్టేది. ఈ రోజు వారంలోనే నష్టపరిహారం ఇవ్వడమే కాకుండా పూర్తిగా ఇల్లు దెబ్బతిన్న వారికి రూ.1,80,000లు కొత్త ఇల్లు శాంక్షన్ పత్రాలు కూడా వారి చేతుల్లో పెట్టాము.

పంట నష్ట పరిహారానికి సంబంధించి ఎన్యుమరేషన్ కూడా త్వరగా పూర్తి చేయాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చాము. ఎన్యుమరేషన్ ప్రక్రియ కూడా కొనసాగుతోంది. ఏ సీజన్‌లో నష్టం జరిగితే అదే సీజన్ ముగిసే లోపే వారికి నష్టపరిహారం ఇచ్చి, వారికి తోడుగా నిలబడడానికి ప్రభుత్వం ఒక పాలసీని తీసుకొచ్చి అడుగులు ముందుకు వేస్తోంది. అదే దిశగానే ఎన్యుమరేషన్ పూర్తి చేసి గ్రామాల్లో ఎవరి పేరు అయినా మిస్ అయితే వారి పేర్లు సోషల్ ఆడిట్‌లో నమోదు చేయించుకునే వెసులుబాటు కూడా ఆర్‌బీకేల్లోను, గ్రామ సచివాలయాల్లోను కల్పిస్తారు. ఈ కార్యక్రమాలన్నీ పూర్తి చేసి వారికి రావలసిన పరిహారం కూడా వెంటనే వచ్చేట్టుగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మ.1.50

అధ్యక్షా, రోడ్ల పునరుద్ధరణకు సంబంధించిన నివేదికలు వెంటనే ఇవ్వాలని కలెక్టర్లను ఆదేశించాము. నివేదికలు అందిన వెంటనే అంచనాలు వేసి ప్రాధాన్యతా క్రమంలో నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభిస్తాం. నెల రోజుల్లోగా శాశ్వత మరమ్మతుల పనులు మంజూరు అయ్యేలా కార్యాచరణ చేయాలని ఆదేశాలు ఇచ్చాము. అంతవరకు రవాణాకు ఇబ్బంది లేకుండా తాత్కాలిక పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. చెరువులు, గట్లకు సంబంధించి 882 చోట్ల బ్రీచెస్ జరిగాయి. వాటిలో పునరుద్ధరణ పనుల క్రింద 267 బ్రీచ్‌లు పూర్తయిపోయాయి. మిగిలిన చోట war footing basis మీద పనులు చకచక జరుగుతున్నాయి. చివరగా రెండు మాటలు చెబుతాను. ఇలాంటి ప్రమాదాలు, ఘటనలు, ఇబ్బందులు ఫ్యూచర్‌లో ఉత్పన్నమైనప్పుడు ఎలా హ్యాండిల్ చేయాలనే దానికి పర్మినెంట్‌గా ఒక సొల్యూషన్ తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రతి చిన్న, పెద్ద గేట్లు ఉన్న రిజర్వాయర్లకు ఆటోమేటిక్‌గా ఆన్‌లైన్‌లో నీళ్ల ప్రవాహాన్ని మానిటర్ చేసేందుకు వాటికి సంబంధించిన ఆటోమేషన్ రివర్ గేజెస్, ఆటోమేటిక్ వాటర్ గేజెస్ రిజర్వాయర్లలో పెట్టి real time online automated data పూర్తిగా వచ్చేట్టుగా కంట్రోల్ రూమ్‌ను ENC కార్యాలయంలో ఏర్పాటు చేసేట్టుగా కార్యాచరణ చేయమని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చాము. రిజర్వాయర్ల strength, capacity కి సంబంధించి గతంలో ఏదైనా టెక్నికల్ కమిటీ రిపోర్టు ఇస్తే ఆ రిపోర్టులన్నీ అధ్యయనం చేసి చిన్న రిజర్వాయరు దగ్గర నుంచి పెద్ద రిజర్వాయరు వరకు, గేట్లు ఉన్న ప్రతి రిజర్వాయరుకు సంబంధించిన కాంక్రీట్ మెజర్స్ తీసుకునే దిశగా సిఎస్ ఆధ్వర్యంలో ఒక కమిటీని కూడా ఏర్పాటు చేస్తున్నాం. Across all the rivers.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఎందుకంటే ఇది పర్మినెంట్‌గా జరగవలసిన కార్యక్రమం. గతంలో నిర్లక్ష్యం చేయబడిన కార్యక్రమం. ఎందుకు ఈ విషయం చెప్పాల్సివస్తోందంటే అన్నమయ్య రిజర్వాయరు డిశ్చార్జ్ కెపాసిటీ 2,17,000 ఉంది. ఈ డిశ్చార్జ్ కెపాసిటీని పెంచండి అని 2017లో నివేదికలు ఇచ్చినా గత ప్రభుత్వం పట్టించుకోని పరిస్థితి మన కళ్ల ఎదుట కనపడింది. వీటన్నింటికీ ఫుల్‌స్టాప్ పెడుతూ పర్మినెంట్‌గా వీటికి సొల్యూషన్ ఇచ్చే దిశగా అడుగులు వేసే కార్యక్రమం చేయమని ఆదేశాలు ఇచ్చాము.

దీనిని చంద్రబాబునాయుడు గారు, ఆయనకు సంబంధించిన ఎల్లో మీడియా, ఆయన అఫీషియల్ పాంప్లెట్ ఈనాడు ఎలా వక్రీకరిస్తారు అనే విషయానికి సంబంధించి ఫోటో ఉంది. (ఈనాడు దినపత్రికను సభకు చూపిస్తు) ఈనాడు ఫ్రంట్ పేజ్‌లో ఒక ఫొటో కూడా వేశారు. ఇది చంద్రబాబునాయుడి గారికి తన ఇంట్లో పరిస్థితిని వివరిస్తున్న నెల్లూరు జిల్లా గంగపట్నం గ్రామం మహిళ అని ఈనాడులో వేశారు. (సభలోని స్క్రీన్‌పై ఈనాడు పేపర్ క్లిప్పింగ్ ప్రదర్శించబడింది) ఇది వాళ్ల ఇల్లు, ఆ ఇంటికి సంబంధించిన extension (మరొక ఫొటోను సభకు చూపిస్తూ), ఆ extension లో చంద్రబాబునాయుడు గారు నిల్చొని పాకలు అని చెబుతున్న పరిస్థితి. పాత్ర మన్నెమ్మ w/o శీనయ్య, 22 సంవత్సరాలు. గంగపట్నం గ్రామం, ఇందుకూరుపేట మండలం తేదిః24.11.2021న

రూ.2000లు అందించాము. గతంలో చంద్రబాబునాయుడు గారు వరదలు, తుపానులు వస్తే ఎప్పుడూ డబ్బులు ఇచ్చిన పరిస్థితి లేదు. బియ్యం ఇస్తేనే చాలా గొప్ప అని అనుకునే వారు. అలాంటిది బియ్యం ఇవ్వడమే కాకుండా తేదిః24.11.2021న రూ.2000లు డబ్బు ఇచ్చాము. మరుసటి రోజు తేదిః25.11.2021న essential commodities ఇచ్చాము. తేదిః26.11.2021న రూ.4200లు డబ్బు కూడా ఇవ్వడం జరిగింది. ఇల్లు ఆమెకు ఆల్‌రెడీ ఉంది కాబట్టి she is not eligible for pucca house. ఆవిడకు రావలసిన ప్రతీది కూడా, ట్రాన్స్‌పరెంట్‌గా, ఏ సిఫార్సు లేకుండా ఆవిడకు అందించాము. ఆవిడ చంద్రబాబునాయుడు గారి దగ్గరకు వెళ్లింది లేదు, ఆవిడ ఏ పార్టీ అని అడిగింది లేదు. ట్రాన్స్‌పరెంట్‌గా ప్రతి ఒక్కరికి ప్రభుత్వం వాలంటీర్లను పెట్టి, ప్రతీ ఒక్కరితో మాట్లాడి, వాళ్లకి సహాయం అందిస్తున్నాం అనడానికి నిదర్శనం. ఇవన్నీ వాళ్లకు అందాయని, మంచి జరిగిందని మాత్రం ఎక్కడా "ఈనాడు" దినపత్రికలో రాయరు. కేవలం ప్రభుత్వాన్ని ఎలా డ్యామేజ్ చెయ్యాలి, ప్రభుత్వంపై ఎలా బండ వెయ్యాలి, బురద జల్లాలని మాత్రమే "ఈనాడు" పత్రికల్లో పతాక శీర్షికల్లో చంద్రబాబునాయుడు గారి ఫొటో పెట్టి రాస్తారు. ఇవి వాస్తవాలు. నిన్న చంద్రబాబునాయుడు గారికి జరిగిన అనుభవాన్ని బాలినేని శ్రీనివాసరెడ్డి గారు చెబుతారు.

శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి (వాసు)(SRI BALINENI SRINIVASA REDDY) (VASU): అధ్యక్షా, నిన్న చంద్రబాబునాయుడు గారి పర్యటనలో భాగంగా నెల్లూరు పట్టణానికి వచ్చి కొన్ని సెంటర్లలో ప్రజలను "మీకు ఏమైనా అందాయా" అని అంటే "మొత్తం అందాయని" వాళ్లు అనగానే, ఆయన వాళ్ల నాయకులతో ఎందుకయ్యా నన్ను ఇక్కడికి తీసుకువచ్చారు అని అడిగారు.

(సభలో నవ్వులు)

ఇవన్నీ ఇవ్వని చోటకి తీసుకువెళ్లాలి కానీ అన్నీ ఇచ్చిన చోటుకి ఎందుకు తీసుకువచ్చారని అని వాళ్ల నాయకులతో ఆయన అన్నారు. ఆయన ఏమీ మాట్లాడ లేక అసెంబ్లీలో నన్ను అవమానం చేశారని మాట్లాడుతున్నారు. ఆయన ప్రజలను ఓదార్చడం లేదు. ఆయనను ఓదార్చమని ప్రజలను అడుగుతున్నారు. అదీ ఆయన చేస్తున్న కార్యక్రమం. ఆయన పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారు. ఆయనకు మైండ్ పోయింది. కొంతమంది తెలుగుదేశం నాయకులతో సోమశిల డ్యామ్ బ్రీచ్ అయ్యింది, మొత్తం గల్లంతు అయిపోతోందని ప్రచారం చేయించి గందరగోళం చేస్తున్నారు. ప్రజలు మా మంత్రిని ఆపారని ఏబిఎన్ పత్రికలలో రాయిస్తారు. అది ఎక్కడా జరగలేదు. అందరూ హ్యాపీగా ఉన్నారు. ఎక్కడా ఏమి ఇబ్బంది లేకుండా అధికార యంత్రాంగం మొత్తం నిమగ్నమయింది. ఒక సిఆర్ఎఫ్ జవాన్ చనిపోయాడు. దాని గురించి ముఖ్యమంత్రిగారికి చెప్పాము. ఆ కుటుంబానికి రూ.25,00,000 డబ్బులు కూడా ఇచ్చాము.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

మ.2.00 & 2.10

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY) ఃI conclude my statement. నేను ఒకటే విషయం చెప్పదలచుకున్నాను. Most important thing is ప్రజలకు జరగాల్సిన మంచి జరుగుతుందా, most efficient పద్ధతిలో జరుగుతుందా, శాచ్యురేషన్ పద్ధతిలో ఎవరూ మిస్ కాకుండా జరుగుతుందా, లేదా అన్నది చాలా ముఖ్యమైన విషయం. లీడర్ అనే వ్యక్తి చేయవలసిన పని ఏమిటంటే అక్కడకు వెళ్లి డ్రామాలు చేయకూడదు. అక్కడ పని కరెక్టుగా జరుగుతుందా, లేదా చూడాలి. జరగకపోతే జరిగేలా చేయడం లీడర్ చేయవలసిన పని.

MR.SPEAKER: Now, let us take up the Government Bills.

GOVERNMENT BILL

2. THE ANDHRA PRADESH FISCAL RESPONSIBILITY AND BUDGET MANAGEMENT (AMENDMENT) BILL, 2021

MR.SPEAKER: I shall now request the Minister for Finance, Planning and Legislative Affairs to move the motion for leave to introduce the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2021.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2021”.

MR.SPEAKER: Motion moved. Now, the question is:

“That leave be granted to introduce the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2021”.

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’have it

The motion is carried and the Bill is Introduced.

MR.SPEAKER: I shall now request the Minister for Finance, Planning and Legislative Affairs to move the motion for taking into consideration the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2021.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

“That the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2021 be taken into consideration”.

MR.SPEAKER: Motion moved. Now, the question is:

“That the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2021 be taken into consideration”.

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’have it

The motion is carried and the Bill is Considered.

I shall now put the Clauses to vote. There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:
Those who are for Clause 2, Clause 1, Enacting Formula and Long Title

Please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it,

“The motion is adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title form part of the Bill”.

MR.SPEAKER: I shall now request the Minister for Finance, Planning and Legislative Affairs to move the motion for passing the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2021.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

“That the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2021 be passed”.

MR.SPEAKER: Motion moved. Now, the question is:

“That the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2021 be passed ”.

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’have it

The motion is carried and the Bill is Passed.

MR.SPEAKER: Now, Short Discussion on “Education”.

డా.ఆదిమూలపు సురేశ్ (DR. AUDIMULAPU SURESH): అధ్యక్షా, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డా.బి.ఆర్. అంబేడ్కర్ గారిని స్మరించుకుంటూ నేడు మనం భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నాం. రాష్ట్రంలో విద్యా రంగంలో తీసుకువచ్చిన విప్లవాత్మకమైన మార్పులు, సంస్కరణలు, ఉత్తమ పద్ధతులను గురించి ఈ రాజ్యాంగ దినోత్సవం రోజున నేను సభలో మాట్లాడడానికి గర్విస్తున్నాను. దళితులకు చదువే రాదు, దళితులుగా పుట్టాలని ఎవరైనా అనుకుంటారా! అని తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రబాబు నాయుడు గారు దళితులను కించపరిచే విధంగా, అపహాస్యం చేసే విధంగా మాట్లాడితే, అదే దళిత జాతి నుండి నన్ను ఎంచుకుని విద్యాశాఖా మంత్రిగా నియమించిన మనసున్న మారాజు, మా దళిత జాతికి ఒక భరోసా, దళిత జాతికి ఒక ఆశాజ్యోతి అయిన మా జగనన్నతో కలిసి ఈ రోజు రాష్ట్రంలోని విద్యారంగంపై మాట్లాడటం నా అదృష్టంగా భావిస్తున్నాను.

అధ్యక్షా, విద్య మీద, విద్యారంగం మీద చాలామంది మహనీయులు అనేక ప్రవచనాలు చెప్పడం మనందరికీ తెలుసు. విద్య ద్వారానే సమాజాభివృద్ధి జరుగుతుంది, ప్రపంచాన్ని మార్చే శక్తివంతమైన ఆయుధం చదువు ఒక్కటే అన్న మహనీయుల ఆశయాలను పుణికిపుచ్చుకుని, వారి ఆలోచనలతో, వారి భావజాలంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారు ఒకే మాట చెప్పారు. ఈ రాష్ట్రంలోని పిల్లలకు నేనిచ్చే ఆస్తి చదువేనని, అందరికీ విద్య అనే లక్ష్యంతో పదేపదే ఆలోచించి ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని ముఖ్యమంత్రి గారు చెప్పారని నేను సభకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం. అలాంటి దేశాన్ని ఒకే తాటి మీద నడిపే రాజ్యాంగం మనది. ఈ రాజ్యాంగాన్ని ఆమోదించి 72 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఒకసారి మనం వెనక్కి తిరిగి చూసుకుంటే ఆంధ్రప్రదేశ్‌లోని పాలకులు విద్య మీద ప్రత్యేకంగా దృష్టిపెట్టిన దాఖలాలు ఎక్కడా కనపడవు. దీని గురించి ఎందుకు నొక్కి చెబుతున్నానంటే – దేశానికి గాని, జాతికి గాని సంఖ్యాబలం ఒక్కటే సరిపోదు. ప్రతి ఒక్కరూ విద్యావంతులై ఆత్మ గౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ రాష్ట్రం, ఆ దేశం ఀ ఆ జాతి బాగుపడుతుందని డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు అన్నారు. కానీ, గత పాలకులు మాత్రం విద్య మీద దృష్టి పెట్టకుండా విద్యా రంగాన్ని పూర్తిగా విస్మరించడం ద్వారా, విద్యా వ్యవస్థని నిర్వీర్యం చేసే దిశలో ఈ విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తుల హస్తాల్లో ఉంచి విద్యను వ్యాపార దృష్టితో చూసేలా తయారు చేశారు.

అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో అంటే 2014–2019 మధ్యకాలంలో ప్రభుత్వ పాఠశాలలను, ప్రభుత్వ కాలేజీలను, ప్రభుత్వ యూనివర్సిటీలను పట్టించుకోకపోవడం వల్ల అవి

ఏవిధంగా నిర్వీర్యం అయిపోయాయి అనే అంశాలను తెలుసుకోవడానికి ఆ సమయంలో ఉన్న పేపర్ క్లిప్పింగ్స్‌ని ఒకసారి చూసినట్లయితే తేటతెల్లమవుతుంది. పదేపదే ఆ వార్తలు ఎన్నోసార్లు పత్రికల్లో వచ్చాయి. అవి కూడా 2017, 2018 సంవత్సరానికి సంబంధించినవి. అవి కూడా వారికి సంబంధించిన పేపర్లే. వారి యొక్క అఫీషియల్ గెజిట్స్ అంటే ఆంధ్రజ్యోతి, ఈనాడు దినపత్రికల్లో వచ్చిన పలు కథనాలను ఒకసారి చూస్తే, ఏవిధంగా ప్రభుత్వ పాఠశాలలకు తిలోదకాలిచ్చి, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ప్రైవేటు రంగానికి పెద్దపీట వేసిందనేది అర్థమౌతుంది. ఇక్కడ కొన్ని బొమ్మలున్నాయి. ప్రభుత్వ పాఠశాలలను చూడండి అధ్యక్షా. (పేపర్ క్లిప్పింగ్స్ సభలో చూపించారు) “ఇవి పెడ్డులా.. ప్రభుత్వ పాఠశాలలా! ” పైకప్పు ఊడిపోతుంటే పిల్లలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పాఠశాలకు వస్తున్న పరిస్థితుల్లో వచ్చిన వార్త ఇది. “నెత్తిపై మృత్యుదేవత”.

అధ్యక్షా, ఆ రోజున బాలికలకు సంబంధించిన టాయిలెట్లు చాలా దారుణంగా ఉన్న పరిస్థితి. ఆ టాయిలెట్ల గురించి ఎవ్వరూ పట్టించుకోలేదు. అధ్యక్షా పరిస్థితి ఎంతవరకు వచ్చిందో పేపర్లలో చూడండి. బాలికలకు టాయిలెట్లు కూడా లేని పరిస్థితుల్లో అత్యవసరమైతే ఇంటికి వెళ్లాల్సి వచ్చేది. ఇంత దారుణమైన పరిస్థితుల్లో there are some reports. Because of non-availability of toilets, బాలికలకు సంబంధించిన ఎన్రోల్‌మెంట్ కూడా పడిపోయిన పరిస్థితి ఉంది. అధికారికంగా ఉన్న గణాంకాలను బట్టి పరిస్థితిని మనం చూస్తున్నాం.

అధ్యక్షా, ఇలా చూసుకుంటూపోతే చాలాచోట్ల ఇలాంటి వార్తలు వచ్చాయి. “ ఇది కూడా బడేనండీ! అధ్వాన్నంగా ప్రభుత్వ బడులు – డాబా పోయి పెడ్డు వచ్చే ఢాం.. ఢాం.. – అమ్మా–ఆవు అని స్కూళ్లలో పశువుల్ని కట్టేసే పరిస్థితి ఉండేది. బడులిట్టా, చదవులెట్టా – ఈ బడులు బాగుచేయరు – బిక్కుబిక్కుమంటూ శిథిలాల్లో దిక్కు లేకుండా, భయం భయంగా దినమొక గండంగా విద్యార్థుల చదువులు.... ఈ విధంగా చాలాచోట్ల ఆ రోజున పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయంటే ఒక ఫోటో గమనిస్తే కాలువల్లోనే విద్యార్థులు ప్లేట్లు కడుక్కుంటున్న పరిస్థితి ఉండేది. ఈ విధంగా ప్రభుత్వ పాఠశాలల్ని అప్పడున్న పాలకులు పూర్తిగా విస్మరించారు. సరేపోనీ.. చంద్రబాబు నాయుడు గారు కనీసం వారి నియోజకవర్గం మీదన్నా దృష్టి పెట్టి కుప్పంలో అయినా అభివృద్ధి చేస్తారనుకున్నాను. ఆయన సాధారణంగా కుప్పం నియోజకవర్గాన్ని ఇజ్రాయిల్, టర్కీ లాగా పదేపదే గ్రాఫిక్స్‌లో చూపిస్తుంటారు కాబట్టి, అక్కడకి కూడా వెళ్లి నేను సమాచారం సేకరించాను. ఆయన సొంత నియోజకవర్గంలో చూసినా ఇదిగోండి అధ్యక్షా ఆ పాఠశాల పరిస్థితి. (పేపర్ క్లిప్పింగ్ చూపించారు) “నమ్మండి.. ఇది సర్కార్ బడే” అని వార్త వచ్చిందంటే అక్కడ ఏవిధంగా స్కూళ్లు నడుస్తున్నాయనేది ఒకసారి చూడండి.

అధ్యక్షా, కుప్పం మండలం, గణేష్‌పురం గ్రామంలో ప్రైమరీ స్కూల్‌లో టాయిలెట్స్ ఏవిధంగా ఉన్నాయో చూడండి. ఆరుబయటే.. అనే శీర్షికతో వచ్చిన వార్తని బట్టి ఆయన సొంత నియోజకవర్గంలో మరుగుదొడ్ల నిర్వహణ ఏవిధంగా ఉందనేది అర్థం చేసుకోవచ్చు. అట్లాగే, సీఎం ఇలాఖాలో ఇదీ పరిస్థితి అని, స్కూల్ భవనం యొక్క ప్రమాదం అంచున విద్యార్థులు, పట్టించుకోని అధికారులు.. అని మళ్లా కొన్ని వార్తలు వచ్చాయి. అధ్యక్షా, పరిస్థితులు ఇంత దారుణంగా ఉన్నా కూడా అప్పుడున్న పాలకులు వీటిమీద ఏ మాత్రం కూడా దృష్టిపెట్టలేదు. శిథిలావస్థకు చేరిన పాఠశాలలు కానివ్వండి, కంపు కొడుతున్న మరుగుదొడ్లు కానివ్వండీ ఇదే పరిస్థితి. ముఖ్యంగా పుస్తకాల విషయానికి వస్తే స్కూళ్లు పునఃప్రారంభమయ్యేది జూన్, జూలైలో అయితే నవంబరు, డిసెంబరు వరకు కూడా పుస్తకాలు అందని పరిస్థితి. యూనిఫామ్ సైజులు సరిగ్గా లేక కొన్ని లూజైపోయి, కొన్ని పట్టకుండా పోయి చాలీచాలని యూనిఫామ్‌లు వేసుకుని విద్యార్థులు పాఠశాలలకు వెళుతున్న పరిస్థితిని మనం చూశాం. చివరకు పాఠశాలలను కూడా మూసివేసే పరిస్థితి వచ్చింది. నిజంగా ఇది నేను అనేది కాదు. పాఠశాలలను గురించి ఒక్కసారి చూస్తే, రేషనలైజేషన్ పేరుతో కొన్ని వేల పాఠశాలల మూసివేసిన పరిస్థితి ఆనాడు ఉంది. 2014-2019 మధ్య కాలంలో సుమారు 2,274 స్కూళ్లని మూసివేశారు. ఆయనకు (ప్రధానప్రతిపక్ష నాయకుడు) సంబంధించిన చిత్తూరు జిల్లాలో కూడా సుమారు 362 పాఠశాలల్ని మూసేశారు. I have got the district-wise statistics. శ్రీకాకుళం-239, విజయనగరం-193, విశాఖపట్నం-256... ఈవిధంగా వెరసి 2,274 పాఠశాలల్ని మూసేశారు. ఇది ఎంతవరకు వెళ్లిందంటే - they did'nt even hesitate to issue GOs. జీఓలిచ్చి ఒక కిలోమీటర్ రేడియస్‌లో 25 మందికన్నా తక్కువగా ఉన్న పాఠశాలల్ని మూసేయొచ్చు. No problem. వాళ్లు ఎక్కడైనా దగ్గర్లోని కార్పొరేట్ పాఠశాలలో చదువుకోవడానికి వెళతారని చెబితే, దాని మీద నిరసనలు వ్యక్తమై, ఆందోళనలు చేస్తే 2017లో మళ్లీ ఆ జీఓని సవరించి 20 లోపు విద్యార్థులున్న పాఠశాలలు 2017-2018 విద్యా సంవత్సరంలో ఒక సంవత్సరంపాటు నడిపించవచ్చునని అన్నారు. ఆ తరవాత primary schools with less than 10 enrollment ఉంటే మాత్రం non-viable అని చెప్పి, దగ్గరగా ఉన్న పాఠశాలలకు ఆ విద్యార్థులను మారుస్తూ, ఇలాంటి స్కూళ్లని మూసేయండని ప్రభుత్వ పాఠశాలల మీద ఏవిధంగా సీతకన్ను వేశారనేది ఈ గణాంకాలన్నీ చెబుతున్నాయి అధ్యక్షా. ఇవి అప్పుడున్న పరిస్థితులు.

అధ్యక్షా, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోలేని పరిస్థితుల్లో ప్రైవేటు పాఠశాలల్లో చదవాలంటే మాత్రం ఇష్టారాజ్యంగా, ఇబ్బడిముబ్బడిగా ఫీజులు బాదిన పరిస్థితిని మనం చూశాం. ముఖ్యంగా కుప్పం నియోజకవర్గంలో ఈ బాధలు, కష్టాలు మనం ఇప్పుడు చూశాం కదా అధ్యక్షా. పత్రికల్లో పుంఖానుపుంఖాలుగా కథనాలు వచ్చిన పరిస్థితి నాడు ఉండేది. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రివర్యులు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారు ప్రజాసంకల్ప యాత్ర చేస్తూ ప్రజల్లోకి వెళ్లిన సమయంలో, ఆయన దృష్టికి వచ్చిన ప్రతి విషయాన్ని అప్పటి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి చెప్పడం జరిగింది. యూనిఫామ్‌ల గురించి, స్కూళ్లలో ఇచ్చే పుస్తకాల గురించి, మౌలిక వసతుల్లో

నాణ్యతా ప్రమాణాలను తగ్గించిన విషయాన్ని గురించి, స్కూలు ఫీజులు కట్టలేక బాధపడుతున్న విద్యార్థుల పరిస్థితులను గురించి అన్నీ వారికి చెప్పారు. ఉన్నత విద్యకు సంబంధించి వారి ఆలోచనా విధానమైతే మరీ దారుణంగా ఉంది. దర్జాగా చట్టాలు చేసుకున్నారు. ప్రైవేట్ యూనివర్సిటీల చట్టం అని ఒక చట్టాన్ని తీసుకొచ్చారు. దాని క్రింద ప్రైవేటు యూనివర్సిటీలకు కొమ్ముకాస్తూ ఒక్కో యూనివర్సిటీకి వంద ఎకరాల చొప్పున కేటాయించుకుంటూ పోయారు. ఎస్.ఆర్.ఎం. యూనివర్సిటీకి 100 ఎకరాలు, విట్, అమరావతికి 100 ఎకరాలు, సెంచూరియన్ యూనివర్సిటీకి 57 ఎకరాలు ఇచ్చారు. అది కూడా ఎంత ధరకు ఇచ్చారంటే ఎకరా రూ.5 లక్షలు, 20 లక్షలు. Throwaway prices for a song. ఇలాంటి యూనివర్సిటీలకు అనుమతిచ్చి మీరు చదవాలనుకుంటే ఇలాంటి కార్పొరేట్ కాలేజీల్లోనే చదవండని చెప్పి, విద్యను డబ్బుతో ముడిపెట్టి వ్యాపారంగా మార్చిన పరిస్థితులు ఆ రోజున ఉండేవి.

అంతేగాకుండా ఇంటర్మీడియట్ విషయానికివస్తే పరిస్థితి అందరికీ తెలుసు. నారాయణ, చైతన్య కాలేజీల రాకతో కార్పొరేటీకరణ జరిగి వారు లక్షలకు లక్షలు ఫీజులు బాది, ఏకచక్రాధిపత్యంతో విద్యావ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టించిన పరిస్థితిని మనం చూశాం. అలాంటి పరిస్థితుల్లో ప్రజలు ఎదురుచూసారు. ఎప్పుడో ఒకప్పుడు ఎవరోఒక నాయకుడు వస్తాడు. ఈ విద్యావ్యవస్థకి జీవం పోసి పల్లెల్లో అక్షరదీపం వెలిగించే అక్షర సూర్యుడు ఉదయిస్తాడని ఎదురుచూస్తున్న పరిస్థితుల్లో ప్రజా సంకల్పయాత్రలో భాగంగా వారియొక్క పరిస్థితులను చూసి చలించి, అప్పటి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న మన ముఖ్యమంత్రిగారు ఒక హామీ ఇచ్చారు. నాకు ఒక్క అవకాశమివ్వండి, అవకాశమిస్తే కచ్చితంగా ఈ పరిస్థితులన్నీ మారుస్తాను, ఏమేం చేస్తాననేది చెప్పి, నవరత్నాల్లో ఒక అంశంగా విద్యని చేర్చి ఈవిధంగా చిన్న పాంప్లెట్‌లో విద్య మీద ఒక స్పష్టమైన వైఖరిని చూపిస్తూ ఆ రోజున హామీ ఇచ్చారు. “అమ్మ ఒడి” అనే ఒక బృహత్తర కార్యక్రమానికి జీవం పోశారు. విద్యా ప్రమాణాలు, ప్రభుత్వ పాఠశాలల దిశ-దశ మార్చే కార్యక్రమాల్లో, ఏవిధంగా మార్పులు తెస్తామనేది చాలా స్పష్టంగా చెప్పారు.

అధ్యక్షా, ఈ రోజున ఈ ఫోటోలు సభలో చూపించాను. కుప్పంలో పాఠశాలల గురించి ఇన్ని ఫోటోలు పత్రికల్లో వేసినా అప్పుడున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి గారిలో చలనం రాలేదనేది ఈ రోజున మేము చూపిస్తున్నాము. నవరత్నాల్లో భాగంగా ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీల ద్వారా ఏవిధంగా మార్పులు చేశాము, పార్టీలకు, కులాలకు అతీతంగా, చివరకు ప్రతిపక్ష నాయకుడి కుప్పం నియోజకవర్గంలో కూడా నాడు-నేడు కార్యక్రమం ద్వారా 126 పైచిలుకు స్కూళ్ల రూపురేఖలు పూర్తిగా మార్చేయడం జరిగిందని ఈ సందర్భంగా మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, ఇవన్నీ చాలా స్పష్టంగా చెప్పాము. ఫోటోలు తీస్తాం. ఫోటోల ద్వారా ఇప్పుడున్న పరిస్థితుల గురించి చెబుతాం. తిరిగి మళ్లీ 2 సంవత్సరాల తరవాత వీటిని ఏవిధంగా మార్పుచేశాం అన్న అంశం మీద మళ్లా ఫోటోలు తీసి చూపిస్తాం. చాలా స్పష్టంగా ఈ రోజున నా దగ్గర ఫోటోలు ఉన్నాయి. With your permission, స్క్రీన్ మీద కూడా రేపు చూపిస్తాం. ప్రతి జిల్లాకు సంబంధించి, we have

got complete photographs. నాడు–నేడు కార్యక్రమం గురించి ఈరోజు ఎవర్ని అడిగినా చెబుతారు అధ్యక్షా. పాత స్కూలు ఎలా ఉంది, కొత్తగా దాన్ని ఎలా మార్పు చేశాం. గతంలో గేట్లు ఎలా ఉన్నాయి, తరవాత ఎలా మార్పు చేశాం. ఇలా ప్రతిదీ చాలా క్షుణ్ణంగా పరిశీలించి ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా చెప్పారు. స్కూళ్లలో ఏవిధంగా మౌలిక వసతులు మార్పు చేయాలని పది అంశాలను చెప్పారు.

మ.2.20

అధ్యక్షా, గత మూడు సంవత్సరాల్లో విద్యారంగంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల కోసం సుమారు రూ.25 వేలకోట్లు ఖర్చు చేశామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. విద్యారంగంపై చాలా విషయాలను సభలో చెప్పవలసిన అవసరముంది. దయచేసి నాకు కొంచెం సమయమివ్వాలి. I just want to bring it to the notice of the Hon'ble Chair. గత రెండున్నర సంవత్సరాల్లో మన రాష్ట్రంలోని విద్యారంగంలో ఈ ప్రభుత్వం ఎటువంటి కార్యక్రమాలను చేపట్టిందో 175మంది శాసనసభ్యులకు మాట్లాడడానికి అవకాశమిస్తే ప్రతి ఒక్కరూ కనీసం 25 నుంచి 30 నిమిషాల సేపు సబ్జెక్టు overlap కాకుండా మాట్లాడేంత కార్యక్రమాలను చేశామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, విద్యారంగంలో సంస్కరణలు, బెస్ట్ ప్రాక్టీసులు, విప్లవాత్మక మార్పులు చేపట్టడానికి పూనుకున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ రోజు జాతీయ విద్యా విధానం, 2020 లాంటి మరెన్నో విషయాల గురించి మనం వింటూ ఉన్నాము. Our Hon'ble Chief Minister is ahead of time. జాతీయ విద్యా విధానం, 2020 జూన్, జూలై నెలల్లో ప్రవేశపెడితే, 2019వ సంవత్సరంలో అధికారం చేపట్టిన వెంటనే జగన్మోహన్ రెడ్డి గారు ముందుగా ఈ అంశాన్ని గుర్తించి, చాలా లోతుగా అధ్యయనం చేసి పద్మవిభూషణ్ డా.బాలకృష్ణ దోషి గారి నేతృత్వంలో ఇన్ఫోసిస్ సుధామూర్తి గారితో సహా వైస్ ఛాన్సలర్లు, నిష్ణాతులైన విద్యావేత్తలతో ఒక కమిటీని నియమించి విద్యారంగంలో సంస్కరణలు తీసుకు రావడం కోసం ఒక నివేదికను కోరారు. From there onwards, we have taken a deep dire into all these items. ప్రతిసారీ మా ముఖ్యమంత్రి గారు అదే విషయాన్ని చెబుతున్నారు. Take a deep dire into all these things. Study closely what are the ratifications, then we will implement it. ఇటువంటి ఆలోచనతో నేడు ఇన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు.

అధ్యక్షా, పౌష్టికాహారాన్ని పరిశుభ్రంగా, రుచికరంగా పిల్లలకు అందించాలనే ఆలోచనతో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమం గతంలో కూడా ఉండేది. అప్పటి మెనూ, నేడు మేము ఇస్తున్న మెనూ ఏ విధంగా ఉన్నాయో ఒకసారి చూడండి. తెలుగుదేశం ప్రభుత్వంలో మధ్యాహ్న భోజన పథకంలో వారానికి మూడు కోడిగుడ్లు అని మెనూలో పెట్టారు కానీ, టెండర్ల ప్రక్రియ ను పూర్తి చేసుకుని అవి వచ్చేలోపు ఏడాదిలో పది నెలల సమయం గడిచిపోయింది. చివర్లో ఏదో నామ మాత్రంగా రెండు నెలలు మాత్రమే కోడిగుడ్లను పిల్లలకు ఇచ్చారు. సోమవారం నుంచి శనివారం వరకూ ప్రతిరోజు అన్నం, సాంబారును పిల్లలకు ఇచ్చేవారు. అప్పుడప్పుడు పప్పు ఇచ్చినా పప్పుకు,

సాంబారుకు పెద్దగా తేడా ఉండేది కాదు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి గారు గమనించి సుమారు నాలుగైదు సార్లు సమీక్షా సమావేశాలను నిర్వహించారు. ఫుడ్ అండ్ న్యూట్రిషన్ బోర్డు, ఫుడ్ అండ్ న్యూట్రిషన్ డిపార్టుమెంటు ప్రొఫెసర్లను ఆ సమావేశానికి ఆహ్వానించారు. ఐరన్ లోపం ఉన్న వారికి ఎటువంటి పౌష్టికాహారం ఇవ్వాలో అధ్యయనం చేశారు. పిల్లలకు ప్రతిరోజూ ఒక కొత్త ఆహారం పెట్టాలనే ఆలోచనతో 15 రకాల వంటకాలతో మెనూను తయారు చేయించారు. ఒక రోజు చింతపండు పులిహోర, మరో రోజు మామిడికాయ పులిహోర, ఇంకొక రోజు నిమ్మకాయ పులిహోర, టమాటా–పప్పు, ఉడికించిన కోడిగుడ్డు మేము ఇచ్చే మెనూలో ఉన్నాయి. ఒక రోజు కోడిగుడ్డు కూరను కూడా ఇవ్వడం జరుగుతుంది. ఒక్కొక్క గుడ్డుకు 30 పైసలు, 40 పైసలు తగ్గించడం కోసం నాలుగైదు సమావేశాలను నిర్వహించారు. ఆ కోడిగుడ్లను డివిజన్ల వారీగా ప్రొక్యూర్ చేయడం జరుగుతోంది. ఒక ముఖ్యమంత్రి స్థాయిలో కోడిగుడ్ల కొనుగోలు కోసం సప్లై చేసే వారిని రిక్వెస్ట్ చేసి, అది సేవా కార్యక్రమమని రూ.10కోట్లు నుంచి రూ.30కోట్ల వరకూ ప్రతి జిల్లాలో తగ్గించడం కోసం ఆయన కృషి చేసి, కోట్లాది రూపాయలను ఆదా చేసిన విషయాన్ని మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, గత ప్రభుత్వంలో మాదిరిగా ప్రతి రోజూ ఉడికించిన అన్నం మాత్రమే కాక, ఒక రోజు వెజిటబుల్ పలావు, మరో రోజు కిచిడి అంటే పెసరపప్పు అన్నం, ఒక రోజు వెజిటబుల్ అన్నం, ఇంకొక రోజు పులిహోర, సాంబారు, ఆకు కూర–పప్పు, టమాటా పచ్చడి, ఇవన్నీ మాత్రమే కాక వారానికి మూడు సార్లు చిక్కీలు కూడా ఇస్తున్నాము. ఈ విధంగా ఇన్ని రకాల ఆహారాన్ని పిల్లల కోసం ఇస్తుంటే, ఇది కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో భాగమని, ఈ పథకానికి జగనన్న గోరుముద్ద అని పేరు ఎలా పెట్టుకుంటారని కొంతమంది ప్రతిపక్ష సభ్యులు మాట్లాడారు.

అధ్యక్షా, మధ్యాహ్న భోజన పథకం అమలు కోసం సంవత్సరానికి రూ.1600కోట్లు ఖర్చు చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం 1వ తరగతి నుంచి 8వ తరగతి విద్యార్థులకు మాత్రమే ఇస్తుంది. 9వ తరగతి మరియు 10వ తరగతి పిల్లల కోసం కేంద్రం నిధులు ఇవ్వదు. ఈ రూ.1600 కోట్లలో కేంద్ర ప్రభుత్వం కేవలం రూ.400కోట్లు మాత్రమే ఇస్తుంది. మిగిలిన రూ.1200కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. వంట చేసే ఆయాలకు కేంద్రం నుంచి కేవలం రూ.600ల చొప్పున మాత్రమే వస్తుంది. ముఖ్యమంత్రి గారు పెద్ద మనసుతో ఆ మొత్తాన్ని రూ.2400లకు పెంచారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెనూకు 10 రెట్లు అధికంగా మన రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకం కోసం మెనూను తయారుచేయడం జరిగింది.

అధ్యక్షా, కుకింగ్ కాస్ట్ కోసం కేంద్రం ఇచ్చే మొత్తానికి అదనంగా ప్రాథమిక పాఠశాలలోని ఒక్కొక్క విద్యార్థికి 40 పైసల చొప్పున మేము ఇస్తున్నాము. ఆంధ్రప్రదేశ్ లో ప్రవేశపెట్టిన జగనన్న గోరుముద్ద కార్యక్రమాన్ని ఏ రాష్ట్రంలోనూ ఈ కార్యక్రమంతో పోల్చడానికి వీలుకాదని కేంద్ర ప్రభుత్వమే గుర్తించిందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. మన రాష్ట్రంలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం ద్వారా ఎటువంటి ఆహారం ఇస్తున్నామో, ఎంత మొత్తాన్ని ఖర్చు చేస్తున్నామో అన్ని వివరాలు ఈ మధ్య

కాలంలో ప్రధానమంత్రి కార్యాలయం ఫోను ద్వారా అడిగి తీసుకుంది. 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకూ ఏ విధంగా పిల్లలకు ఆహారం ఇస్తున్నామో, ఏ విధంగా ఆయమ్మలకు జీతాలు పెంచామో, ఏ విధంగా 15 రకాల ఆహార పదార్థాలను ఇస్తున్నామో వారు తెలుసుకున్న తర్వాత, కేంద్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని నూతనంగా రూపకల్పన చేసి పి.ఎం.పోషణ కార్యక్రమం అని మనల్ని ఇమిటేట్ చేసే దిశలో వస్తున్నారంటే ఈ పథకాన్ని ఎంత పకడ్బందీగా అమలు చేస్తున్నామో తెలుసుకోవాలని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

మ.2.30

అధ్యక్షా, ఈ కార్యక్రమాల గురించి మాట్లాడుతూ పోతే we did lot of items which need to be known to everyone. వీటికి తోడు జగనన్న అమ్మ ఒడి. జగనన్న అమ్మ ఒడి is one of the flagship programmes of this Government. ముఖ్యమంత్రిగారి ఆలోచనా విధానం ఏమంటే, పిల్లలకు ఒక సొంత మేనమామ లాగ, ఆ తల్లులకు అన్నగా, తమ్ముడిగా, పేదరికం విద్యకు అడ్డు కాకూడదని ఒక ఆలోచన చేశారు. ఒక dictum. రాష్ట్ర పిల్లలకు నేను ఇచ్చే ఆస్తి చదువే. పేదరికం నుంచి పిల్లలను విద్య వైపు మరల్చేందుకు ముఖ్యమంత్రిగారు ఒక ఆలోచన చేశారు. ఇది వారి మస్తిష్కం నుంచి వచ్చిన ఆలోచన, and subsequently, this same concept found the placing elsewhere. జాతీయ విద్యా విధానం పాలసీలో it found a place. National Education Policy (NEP) లో వాళ్లు కూడా చెబుతున్నారు. We need to incentivise the parents and we need to incentivise the students. This is the first step to attract children to come to schools and colleges అని వారు చెప్పారు. ఇది ఒక చక్కటి ఆలోచన. దీనికి ఎంత పెద్ద మనసు కావాలంటే, ఇది మామూలు విషయం కాదు. స్కూల్‌కు పంపించిన ప్రతి తల్లిని గుర్తించి వారికి సంవత్సరానికి రూ.15,000ల చొప్పున వరుసగా రెండు సంవత్సరాలు అందించామని ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను. ఏదో వంద కోట్లో, రెండు వందల కోట్లో, మూడు వందల కోట్లో కాదు. దీనికి సంబంధించి ఇప్పటివరకూ సుమారు రూ.13,000కోట్లు పంపిణీ చేశారు. మొదటి సంవత్సరం 42లక్షలు, రెండవ సంవత్సరం ఈ సంఖ్యను 44లక్షలకు పెంచారు. ఒక్క ఈ పథకానికే రూ.13,000కోట్లు ఖర్చు పెట్టాము. ఈ విషయంలో మొదటి రెండు సంవత్సరాలు చాలా స్పష్టంగా చెప్పాము. పథకం ప్రవేశపెట్టిన మొదటి సంవత్సరంలో స్కూల్స్‌లో అటెండెన్స్ తప్పనిసరి కాదు అని, రెండో సంవత్సరం కొవిడ్ వచ్చిందని అటెండెన్స్‌లో మినహాయింపు ఇచ్చాము. కానీ ప్రస్తుత సంవత్సరంలో మాత్రం 75శాతం అటెండెన్స్ ఉండాలని చెప్పాం. అటెండెన్స్ తీసుకునేందుకు బయోమెట్రిక్స్‌ను కూడా ఏర్పాటు చేశాం. తల్లులు ఇప్పటికే అలర్ట్ అయి నవంబరు నుంచి పిల్లలను బడికి పంపిస్తున్నారు. కచ్చితంగా ఇంప్రూవ్‌మెంట్ వస్తుంది. ఈ పథకం ద్వారా చాలా పెద్ద ఎత్తున ఎన్‌రోల్‌మెంట్ కానివ్వండి.... (బెల్)

అధ్యక్షా, అప్పుడే బెల్లు కొడితే ఎలా? ఇంకా స్కూల్ ఎడ్యుకేషన్ గురించి మూడవ అంశమే మాట్లాడుతున్నాను. ఇప్పటివరకు అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన హెడ్డింగ్స్ చదువుతూ

పోవడమే తప్ప వాటి గురించి ఇంకా వివరించలేదు. There is a lot of concept behind these programmes. ఇదేదో ఊరికే ప్రోగ్రామ్ పేరు చదివేసి, ఈ ప్రోగ్రామ్ ద్వారా ఇంత నిధులు ఖర్చు పెట్టామని, finally, I can read out the Budget figures. Kindly, I just want to tell the concept of these programmes to our Hon'ble Chief Minister. దీని మీద చాలా పెద్ద ఎక్సైర్‌సైజ్ చేశాము. మీకు తెలుసో తెలియదో, I don't know. I want to put it on record in this august House. గత 30నెలల కాలంలో విద్యా శాఖ మీద ముఖ్యమంత్రిగారు ఎన్ని సమీక్షా సమావేశాలు పెట్టి ఉంటారో ఒకసారి ఊహించండి. మహా అంటే 20సార్లా సర్? నెలకు ఒకసారి అయినా 30సార్లా సర్? గౌరవ ముఖ్యమంత్రిగారు 75కు పైగా సమీక్షా సమావేశాలు పెట్టారు.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ప్రతి నెల మినిమమ్ రెండుసార్లు వేసుకున్నా 60సార్లు అవుతాయి, కానీ 75కు పైగా ఈ విద్యా శాఖపై సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఇంకా జరుగుతూనే ఉన్నాయి. లెక్కేస్తే ఇంకా ఎక్కువే జరిగి ఉంటాయి. ప్రతి విషయంలో ఒక ఆలోచన చేశారు. I have not yet come to pre-primary education. Pre-primary Education foundation schools is a very important concept and we are the first State in the Country to implement National Education Policy (NEP). Already, all these foundation schools are functioning. ఈ ఫౌండేషన్ స్కూల్స్ ఆరు రకాలుగా ఏ విధంగా రూపాంతరం చెందాయో.... ఈ రోజు ప్రైమరీ స్కూల్స్, అప్పర్ ప్రైమరీ స్కూల్స్, మండల ప్రజా పరిషత్ స్కూల్స్, ఇవన్నీ లేవు. వాటికి రూపశిల్పి మన గౌరవ ముఖ్యమంత్రిగారే. ఈ ఆరు స్కూల్స్ ఏవైతే ఉన్నాయో, ఫౌండేషన్ స్కూల్స్ కానివ్వండి, ఫౌండేషన్ స్కూల్స్ ప్లస్ కానివ్వండి, అట్లాగే ప్రీ హైస్కూల్స్, హైస్కూల్స్, హైస్కూల్స్ ప్లస్ కానివ్వండి వీటిన్నిటికీ నామకరణం చేసింది స్వయానా వారే. Not any bureaucracy. ఎడ్యుకేషన్ మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టి బడ్జెట్‌ను కూడా ఎక్కువ కేటాయించారు. ఇది మామూలు విషయం కాదు. గత ప్రభుత్వంలో పేర్లు పెట్టి వదిలేసినవి మనం చూశాము కదా! రుణమాఫీలని చెప్పి ప్రతిపక్షం వారు ఏవిధంగా మొహం చాటేసారో మనం చూశాం. ఎన్నికలకు ఆరు నెలల ముందు వచ్చే పథకాలు ఏ విధంగా ఉంటాయో మనం చూశాం. ఎన్నికలు అయిన ఆరు నెలల తరవాత వచ్చే పథకాలు ఏవిధంగా ఉంటాయో కూడా మనం చూశాం. ఎన్నికలకు ఆరు నెలల తరవాత వచ్చే పథకాలు, ఇవి ఒక నమ్మకం, విశ్వసనీయత, భరోసా. ఎన్నికలకు ఆరు నెలల ముందు వచ్చే పథకాలు నమ్మక ద్రోహం, అది మోసం. ఈ రోజు అలా కాకుండా మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి అంశాన్ని ఈ రెండున్నర సంవత్సరాల్లో ధైర్యంగా స్లైడ్ వేసి చూపిస్తున్నాము.

రూ.3,666కోట్లతో 15,715 స్కూల్స్‌ను పూర్తిగా రూపాంతరం చేశాం. మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్స్, ఫ్లోరింగ్, ఫర్నీచర్, ఎలక్ట్రిసిటీ, డ్రింకింగ్ వాటర్, గ్రీన్ బోర్డ్స్ . ఈ పది ఐటమ్స్ గురించి ముఖ్యమంత్రిగారు మొదటి సమావేశంలోనే చెప్పారు. వారు అలా చెబుతుంటే మేము ఇలా

రాసుకున్నాము. ఆ పది ఐటమ్స్‌ను ఒక శాసనంలా అన్ని చోట్ల నాడు –నేడు అనేది ఒక ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్ కింద వారు గుర్తించారు. Now, that is being extended to Junior Colleges and Degree Colleges and finally 57,000 స్కూల్స్‌ను సుమారు రూ.16,000కోట్లతో ఈ రోజు నాడు–నేడు కార్యక్రమం కింద వివిధ దశలలో మార్పులు చేస్తున్నాము. ఒక ఫేజ్‌లో చేసి చూపించాము. చంద్రబాబునాయుడుగారి నియోజకవర్గం కుప్పంలో కూడా చేశాము. మరి ఈ రోజు ఆయన సభలో ఉంటే మనకు సమస్య వచ్చేదేమో ! ఈ రోజు సభలో ప్రతిపక్ష నాయకుడు లేరు, ఇప్పుడు ఉంటే కేవలం కుప్పంలోనే అభివృద్ధి చేశారని చెప్పాలా, అది ఆయన్ను అవమానించినట్టేనని చెప్పి మళ్లీ వాకౌట్ చేసే ప్రమాదం ఉండేది.

ఏదేమైనప్పటికి మన బడి నాడు–నేడు, జగనన్న గోరుముద్ద కార్యక్రమాలు ప్రతి ఒక్కరికీ అందేలా, అదే విధంగా జగనన్న అమ్మ ఒడిలో ఈ సంవత్సరంలో చిన్న మార్పు చేశాము. Digital device అనే కాన్సెప్ట్‌ను తీసుకొచ్చాము. ముఖ్యంగా కరోనా మహమ్మారి సమయంలో మనం ఆన్‌లైన్ క్లాసెస్ చేయకపోవడానికి ప్రధానమైన కారణం we don't have this hardware with the children. పిల్లలకు ల్యాప్‌టాప్స్ అందించడానికి ఏదైనా అవకాశం ఉంటుందా అని చెప్పి under Jaganna Ammavodi Programme, we have given the option for laptops to 9th, 10th and Intermediate students. రూ.20,000 నుంచి రూ.25,000లు విలువ చేసే ల్యాప్‌టాప్‌ను తక్కువ రేటులో అందించడానికి ఒక వెసులుబాటు కల్పిస్తూ ఆప్షన్ అడిగాము. సుమారు ఆరు లక్షల మంది 9, 10వ తరగతి విద్యార్థులు, అలాగే 1,10,000 మంది ఇంటర్ విద్యార్థులు ల్యాప్‌టాప్స్ కావాలని ముందుకొచ్చారు. We are also taking up that programme.

ఈ జగన్న విద్యా కానుక చాలా ముఖ్యమైన పథకం. పేదరికం విద్యకు అడ్డు కాకూడదు, నాణ్యమైన విద్య అందరికీ అందించే విషయంలో ఎంత ఖర్చయినా ఫర్వాలేదు, పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, షూస్, నోట్ పుస్తకాలు, టై, బెల్టు విద్యార్థులకు అందించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే బీదరికంలో ఉన్న విద్యార్థులు అయ్యో మాకు టై లేదు, షూస్ లేవు, ఏకరూప దుస్తులు లేవు, అయ్యో వారికి పుస్తకాలున్నాయి మాకు లేవు అని చెప్పి ఒక ఆత్మనూన్యతా భావానికి లోనవుతోన్న పరిస్థితి. వారిలో ఆత్మాభిమానాన్ని నింపాలి. మేము ఎవరికీ తక్కువ కాదు, ఇదిగో మాకు కూడా ప్రభుత్వం నుంచి అందిస్తున్నారని ఒక భరోసా కల్పించాల్సిన ప్రభుత్వాలు గతంలో ఫెయిల్ అయ్యాయి. ఇలాంటి పథకానికి ఎవరు రూపకల్పన చేస్తారు? ఈ పరిస్థితుల్లో వాళ్లల్లో ఆత్మాభిమానాన్ని, ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించాలి, ఆత్మ నూన్యతాభావాన్ని పారద్రోలాలని ముఖ్యమంత్రిగారు చెప్పారు.

మ.2.40

ఆ పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డి గారి ప్రజా సంకల్ప యాత్రలో విద్యార్థులు కలిసి చెప్పారు. జగనన్న టెక్స్ట్ బుక్స్ నవంబర్, డిసెంబర్‌లో ఇస్తామన్నారు. యూనిఫామ్స్, టెక్స్ట్ బుక్స్ ఈ విధంగా ఉన్నాయి, మాకు చెప్పులు కూడా లేవు అని అంటే ఆ రోజు జగన్మోహన్ రెడ్డి గారు మాట ఇచ్చారు, నేను అధికారంలోకి

వచ్చిన వెంటనే కచ్చితంగా వారికి మేలు చేస్తానని అన్నారు. దానికనుగుణంగానే జగనన్న విద్యా కానుక పథకం కింద సుమారు నలభై ఏడు లక్షల మందికి ఉపయోగపడే విధంగా రెండు సంవత్సరాలు వరసగా రూ.1,437 కోట్లు ఇచ్చాం. విద్యార్థులకు బ్యాగులు ఇచ్చాం. బ్యాగ్ ఇచ్చే ముందు బ్యాగ్ ఎలా ఉందో, ఏ విధంగా ఉండాలో ముఖ్యమంత్రి గారు చూసి చెక్ చేసి కొత్త బ్యాగు ఇచ్చారు.

About text books, first time in the history 1-5 తరగతి విద్యార్థులకు వర్క్ బుక్స్ ఇచ్చారు. Text books all are printed in bilingual languages. స్కూల్ బ్యాగుతోపాటు మూడు జతల యూనిఫామ్స్ ఇచ్చాం. All before reopening of the schools అని స్పష్టంగా చెప్పాం. 3rd year Jaganna Vidya Kanuka, we have already started, tenders have been already floated and finalized, now in the month of November. By March everything should be in place వాటిపై కూడా ముఖ్యమంత్రి గారు సమీక్షించారు. This is our commitment. ఇలాంటి ఏర్పాట్లు చేయడం ఆషామాషీ కాదు. బ్యాగ్స్ బాగా ఉన్నాయి, మన ఇంట్లో పిల్లలకు కూడా కొత్త బ్యాగును కొనిస్తే అది రెండు మూడు సంవత్సరాలు వస్తుందని, విద్యార్థులకు రెండవ సంవత్సరం బ్యాగులు ఇవ్వాల్సిన అవసరం లేదని చెబితే, దానికి ముఖ్యమంత్రి గారు చాలా కోప్పడి nothing doing ప్రతి సంవత్సరం కొత్త బ్యాగు ఇవ్వాల్సిందే అని చెప్పారు. బ్యాగ్ ఒక్కటే కాదు, విద్యార్థులకు ఇంగ్లీష్ సామార్థ్యాన్ని పెంపొందించడానికి ఇంగ్లీష్ భాషపై ప్రావీణ్యం పెంచడానికి డిక్షనరీలు ఇవ్వాలనే ఆలోచన చేసిన మొట్ట మొదటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు అని తెలియజేస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

We have bought two dictionaries, 1st to 5th class students pictographic dictionary, I don't know how many people would have seen this dictionary which is in the House and then from 6th to 10th class Oxford Dictionary. I really confess myself.

(Pictographic dictionary and Oxford dictionary have been shown in the House by the Minister for Education)

డిక్షనరీలో ఒక పదం వెతకడం నాకు ఏడవ తరగతి నుంచి తెలిసింది, till then I was so weak student. డిక్షనరీలో ఒక పదం ఏ విధంగా చూడాలి, ప్రతి పదాన్ని alphabetical order లో చూడాలి then we will identify అని తెలిసింది. వెతుకుతున్న పదం దొరికేది కాదు. ఈనాడు రెండు డిక్షనరీలను అందిస్తున్నాం.

రాష్ట్రంలోని పిల్లలందరినీ ఏ విధంగా పైకి తీసుకురావాలి, ఏ విధంగా వారికి చదువులు చెప్పించాలి, ఏ విధంగా వారిని ముందుకు తీసుకుని వెళ్లాలి అనే ఆలోచన చేసిన వ్యక్తి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు.

జగనన్నను చూసి పిల్లలందరూ 'జగన్ మామా' అని పిలుస్తారు, 'మామా మామా జగన్ మామా' అని చక్కటి పాటలు పాడుతున్నారు. మేన మామ అంటే ఎవరు? ఆయన పాత్ర ఏమంటే తల్లి తరవాత పిల్లలను సంరక్షించే వ్యక్తిగా మేనమామ ఉంటారు. అందుకే కొన్ని సామెతలు కూడా ఉన్నాయి. 'అమ్మ

పుట్టిల్లు మేనమామ కెరుక' అనే సామెత ఉంది. బాలికల గురించి ముఖ్యమంత్రి గారు ఆలోచన చేశారు. విద్యార్థుల గురించి చాలా సూక్ష్మంగా ఆలోచించారు.

స్వేచ్ఛ అనే కార్యక్రమం ద్వారా sanitary napkins, long napkins, short napkins విద్యార్థినులకు నెలకు పన్నెండు కావాలి, పది నెలలకు 120 కావాలి. Who will do all these works. Our Hon'ble Chief Minister spends so much of time in finalising this number. 40, 47 లక్షల బాలికల గురించి, వారికి కావాల్సిన మరుగుదొడ్ల గురించి, వారు పడుతున్న ఇబ్బందుల గురించి ఎవరు ఆలోచిస్తారు? ఏదైనా స్కూల్లో తనిఖీ జరిగితే, ముఖ్యమంత్రి గారు నేరుగా టాయ్‌లెట్ దగ్గరకి వెళ్లి ట్యాప్ ఆన్ చేసి నీళ్లు వస్తున్నాయా లేదా అని చెక్ చేస్తారు, టాయ్‌లెట్ టైల్స్ క్లీన్‌గా ఉండాలి. This is our commitment. విద్యా రంగం అనేది ఆంధ్రప్రదేశ్‌లో గత ముప్పై నెలల కాలంలో మా ప్రభుత్వం చేసిన సంక్షేమ కార్యక్రమాలు, ఈ పథకాల్లో చోటు చేసుకున్న ఫిలాసఫీ, I just want to bring it. ఈ పథకాల కోసం చాలా నిధులు ఖర్చు చేశాం. దీని కోసం గత ప్రభుత్వం ఎంత ఖర్చు చేసింది, మా ప్రభుత్వం ఎంత ఖర్చు చేసిందో ఒకసారి గమనిద్దాం.

మా ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా విద్యా రంగానికి ఎంత బడ్జెట్ కేటాయించిందో గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో ఎంత బడ్జెట్ పెట్టిందో ఒకసారి గమనించాల్సిందిగా కోరుతున్నాను. మా ప్రభుత్వం మాటలు చెప్పే ప్రభుత్వం కాదు, చేతల్లో చూపించే ప్రభుత్వం. We have allocated nearly Rs.30,000 crores odd in our regular budget which constitutes 16 per cent of the total budget. ఈ సంవత్సరం రెండు లక్షల కోట్ల బడ్జెట్ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ గారు పెడితే, అందులో విద్యా రంగానికి కేటాయించిన బడ్జెట్‌ను ఒకసారి గమనిద్దాం. మా విద్యా రంగాన్ని గ్రీన్ ఛానల్‌లో పెట్టారు. ప్రస్తుత విద్యా రంగం గ్రీన్ ఛానల్‌లో ఉంది. విద్యా రంగానికి బడ్జెట్లో కేటాయింపులు ఎంత ఉంటే ఖర్చు కూడా అంతే ఉంటుంది. These are the figures I got from the Budget document. I got 3 different heads like School Education, Higher Education and Technical Education.

బడ్జెట్ కేటాయింపులు గత ప్రభుత్వంలో 2014-15లో చూస్తే పాఠశాల విద్యకు రూ.12,594 కోట్లు పెడితే, 2019-20 సంవత్సరంలో మా ప్రభుత్వం మొదటి బడ్జెట్ ప్రవేశ పెట్టినపుడు రూ.29,772 కోట్లు, దాదాపు రెట్టింపు బడ్జెట్ పెట్టాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఇలా చెప్పుకుంటూ పోతే వారిది 2015-16లో రూ.15,000 కోట్లు ఉంటే మాది రూ.26,000కోట్లు ఉంది. 2017-18 వారిది రూ.17,000కోట్లు ఉంటే మాది రూ.26,000 కోట్లు ఉంది. ఇలా చెప్పుకుటూ పోతే మా ప్రభుత్వం సరాసరి రూ.30,000కోట్లకు తక్కువ ఎప్పుడూ ఖర్చు

పెట్టలేదు. This is our commitment. బడ్జెట్ కేటాయింపులే కాదు, ఖర్చు పెట్టడంలో కూడా మా ప్రభుత్వం ముందుంటుంది.

విద్యా దీవెన కింద రూ.4,000కోట్లు డిబిటి ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాలకు జమ చేశాం. గత తెలుగుదేశం ప్రభుత్వం రూ.18,000కోట్లు బకాయిలు పెడితే వాటిని కూడా తీర్చాం. వసతి దీవెన కింద పాత బకాయిలను తీర్చేసి మరలా కొత్తగా రెండు వాయిదాలు ఇచ్చాం. ముఖ్యమంత్రి గారు దానిని స్ట్రీమ్‌లైన్ చేస్తూ ప్రతి త్రైమాసికానికి ఒకసారి ఇవ్వాలని చెబితే రెండు త్రైమాసికాలు బకాయిలు ఉంటే రూ.1,400 కోట్లు ఇచ్చాం.

విద్యా దీవెన, వసతి దీవెన, గోరుముద్దలు, అమ్మ ఒడి, విద్యా కానుక పథకాలకు రూ.25,000 కోట్లు గత ముప్పై నెలల్లో ఇచ్చాం. ఇది అభివృద్ధి కాదా అని అడుగుతున్నాను. If we go further into these schemes, one more new programme is launched called Toilet Maintenance Fund (TMF). దీని కోసం 46,000 మంది ఆయాలను నియమించాం. టాయ్‌లెట్స్ కట్టించడమే కాదు, వాటికి అందమైన టైల్స్ వేసి, ఓవర్‌హెడ్ ట్యాంకుతో నీటి సరఫరా చేస్తూ అన్నీ పెట్టించిన తరవాత వాటి నిర్వాహణ ఎవరు చూడాలి? మన సొంత ఇంట్లో బాత్ రూమ్స్ ఎలా నిర్వహించుకుంటామో అలా టాయ్‌లెట్స్‌ను నిర్వహించాలని ముఖ్యమంత్రి గారి అభిప్రాయం.

ప్రతి స్కూల్‌లో మూడు వందల మంది విద్యార్థులు ఉంటే ఒక ఆయా, మూడు వందల నుంచి ఆరు వందల వరకు ఉంటే ఇద్దరు ఆయాలు, ఆరు వందల కంటే ఎక్కువ విద్యార్థులు ఉంటే ముగ్గురు ఆయాలు, తొమ్మిది వందల కంటే ఎక్కువ విద్యార్థులు ఉంటే నలుగురు ఆయాలను నియమించి, వారికి నెలకు ఆరు వేల రూపాయలు జీతం ఇస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రప్రథమంగా టీఎంఎఫ్‌ను ఏర్పాటు చేశాం. వీటికి కావలసిన సామాగ్రి గురించి, నాడు–నేడు కార్యక్రమానికి సంబంధించిన మెటీరియల్ గురించి ఒక విషయం చెప్పాలి. In the process of procuring these material in a very transparent manner, entire centralise procurement was done. సుమారు పదకొండు మంది అధికారులు, అందులో ఆరుగురు ఐఏఎస్ అధికారులు, నలుగురు ఐదుగురు ఇంజనీర్–ఇన్–చీఫ్‌లతో ఒక హై లెవల్ కమిటీ ఏర్పాటు చేశాం. స్కూల్ ఎడ్యుకేషన్ ముఖ్య కార్యదర్శి గారి ఆధ్వర్యంలో, Director, School Education, State Project Director, Infrastructure Adviser, ENC Panchayat Raj, ENC-RWS, ENC-Tribal Welfare తో ఒక టెండర్ కమిటీని ఏర్పాటు చేసి, ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన రివర్స్ టెండరింగ్ ద్వారా, ఎక్కడా అవినీతికి తావు లేకుండా e-tender procurement చేశాం.

మ.2.50

ఎక్కడా అవినీతికి తావు లేకుండా టెండర్ ప్రొక్యూర్‌మెంట్ ద్వారా సుమారు రూ.200 నుంచి 300కోట్లు ఆదా చేశాం. Consumables, బ్రష్‌లు, పేస్ట్‌లు, రూమ్ ఫ్రెష్‌నర్స్, యాసిడ్స్, ఇవన్నీ టెండర్

ద్వారా ప్రొక్యూర్ చేసి ఆయమ్మలకు ఇస్తున్నాం. మొన్న జరిగిన సమీక్షలో ముఖ్యమంత్రిగారు ఆయమ్మలకు గ్లౌజులు ఉన్నాయా అని అడిగారు. గ్లౌజులు తప్ప మిగతా ఐటెమ్స్ అన్నీ ఇచ్చామని వారికి చెప్పాం. Immediately buy the gloves and hand over to them, because, it won't look nice అని అంత సూక్ష్మంగా పరిశీలించి ముఖ్యమంత్రిగారు చెప్పారు. మేము నాణ్యమైన మౌలిక సదుపాయాలను అందించగలిగాం. వీటిద్వారా రాబట్టిన ఫలితాల గురించి మళ్లీ చెబుతాను. How enrolment has increased? Over all enrolment in the Government schools and over all enrolment in the schools, ఎడ్యుకేషన్ సిస్టంలోకి ఎంతమంది వచ్చారనేది కూడా చెబుతాను.

The most important thing is academic curriculum quality improvement. గణిత పుస్తకాలు, ఫిజిక్స్, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ సిలబస్, పాఠ్యపుస్తకాల నాణ్యత ఏ విధంగా ఉండాలి, curriculum పూర్తిగా ఆధునీకరణ చేయాలని ముఖ్యమంత్రిగారు చెప్పారు.

ఇంగ్లీషు మీడియం స్కూల్స్‌ని ప్రవేశపెట్టడంపై ఎంత రభస జరిగిందో, ఎంత జరుగుతోందో కూడా మనం చూస్తున్నాం. Sir, with one noble cause especially, people belonging to downtrodden have all that intelligence quotient, but they lack in communication skills. విద్యార్థులకు ఇంగ్లీషు భాష పైన పట్టు లేదు. గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్స్, అప్పర్ ప్రైమరీ స్కూల్స్, ఎంపిపి స్కూల్స్, మున్సిపల్ స్కూల్స్‌లో ఇంగ్లీషు మీడియం లేని పరిస్థితి. ఇంగ్లీషు మీడియంను ప్రవేశ పెట్టి తద్వారా ఉన్నత చదువులకు వెళ్లే అవకాశాలు మెరుగుపర్చాలని, పోటీ పరీక్షల్లో వారు విజయం సాధించాలని, గ్లోబల్ సిటిజన్స్‌గా కూడా ఎదగాలని మా ముఖ్యమంత్రిగారి ఆలోచన. English is only a business language, English is only a language for employment. కాబట్టి మాతృభాషను, మాతృభాష ఔన్నత్యాన్ని కాపాడుకుంటూ ఇంగ్లీషు భాషకు ప్రాతినిధ్యం ఇవ్వాలని చెబితే దాని మీద కూడా ప్రతిపక్ష సభ్యులు రాద్ధాంతం చేస్తున్నారు. అంబేడ్కర్ గారు ఇంగ్లీషు భాషను పులిపాలతో పోల్చారు. It gives so much of strength if you have control on English language and proficiency. పులి పాల విలువ పులివెందుల పులిబిడ్డ అయిన మా జగన్మోహన్‌రెడ్డిగారికి తెలుస్తుంది కానీ ప్రతిపక్షనాయకుడికి ఏమి తెలుస్తుంది?

(అధికార పక్షసభ్యులు హర్షం వ్యక్తం చేశారు)

Bi - lingual లో పాఠ్య పుస్తకాలు ప్రింట్ చేశాం.

(Bi-lingual లో ప్రింట్ చేసిన పుస్తకాన్ని సభకు చూపించారు)

గణిత పుస్తకాలన్నీ bi-lingual లో ప్రింట్ చేయించాము. QR codes పెట్టి మిర్రర్ ఇమేజెస్‌తో ఒక పక్క తెలుగు, ఇంకొక పక్క ఇంగ్లీషులో ప్రింట్ చేశాం. ఇంగ్లీషులో చదివేటప్పుడు డౌట్

వస్తే తెలుగులో రిఫర్ చేసుకోవచ్చు. ఇంగ్లీషు భాష పైన సులభంగా పట్టు సాధించడానికి bi-lingual books ని మార్గంగా ఎంచుకున్నాం. గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన మేరకు we have extended, not only from 1st class to 10th class but also to Intermediate and degree level. We have printed bi-lingual text books in Degree level also. I have brought all the Degree text books also. తెలుగు భాష నశించిపోతుందని, తెలుగు భాషను పూర్తిగా విస్మరిస్తున్నారని, తెలుగు భాషను నీరు గారుస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. వారిని ఒకటే అడుగుతున్నాను. వారికి తెలుగు భాష పైన అంత ప్రేమ ఉంటే తెలుగు అకాడమీని ఎక్కడ పెట్టారు? అప్పుడు ఎందుకు తెలుగు అకాడమీని ఏర్పాటు చేయలేదు? తెలుగు అకాడమీని ఏర్పాటు చేయాలనే ఆలోచన వారికి వచ్చిందా అని అడుగుతున్నాను? మా ముఖ్యమంత్రిగారు తెలుగుతోపాటు, సంస్కృతంను కలుపుతూ తెలుగు, సంస్కృత అకాడమీని ఏర్పాటు చేశారు. ఈ తెలుగు, సంస్కృత అకాడమీ ద్వారా పాఠ్య పుస్తకాలను ప్రింట్ చేయమని ఆదేశాలిచ్చారని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. ప్రభుత్వ పాఠశాలలన్నీ సీబీఎస్ఈ బోర్డుకు వెళ్లి అఫిలియేషన్ తీసుకొని స్టాండర్డ్స్ మెయిన్‌టెయిన్ చేయాలి. రాబోయే రోజుల్లో పోటీ పరీక్షలకు విద్యార్థులు వెళ్లినప్పుడు dependantగా ఉండకూడదు, వెనకబడకూడదని ఈ విధంగా పాఠ్యాంశాలలో హై స్టాండర్డ్స్ తీసుకువచ్చాం. సివిల్ సర్వీసెస్‌కి ప్రిపేర్ అవుతున్నప్పుడు మొదట ఎవరైనా అడిగేది ఏ ఐఏఎస్ స్టడీ సర్కిల్ అని అడుగుతారు. ప్లస్ టు నుండి స్టాండర్డ్ సీబీఎస్ఈ బుక్స్ చదవమని చెబుతుంటారు. ఆంధ్రప్రదేశ్‌లో పదవ తరగతి చదువుతున్న విదార్థులను 2024-2025 విద్యా సంవత్సరానికి సీబీఎస్ఈ బోర్డు పరీక్షలు రాయడానికి సమాయత్తం చేయమని ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చారు. ఆ దిశలో మేము పనిచేస్తున్నాం. ఇప్పటికే వెయ్యి స్కూల్స్‌కి అనుమతి ఇచ్చాం. సీబిఎస్ఈ పర్మిషన్ అంత ఆషామాషీగా రాదు. సీబిఎస్ఈ అఫిలియేషన్ రావాలంటే మినిమమ్ స్టాండర్డ్స్ ఉండాలి. మౌలిక సదుపాయాలు ఉండాలి. టీచర్, స్టూడెంట్ రేషియో ఉండాలి. టీచర్లు ఎఫీషియంట్‌గా ఉండాలి. వీటన్నింటినీ కలుపుకుంటూ ఆ దిశగా అడుగులు వేస్తున్నాం. మేము ఇప్పుడు పడిన కష్టం ద్వారా రాబోయే రెండు, మూడు సంవత్సరాలలో we will reap the benefits of this hard work. ఈ సిబిఎస్ఈ నమూనా కూడా విజయవంతం అవుతుందని భావిస్తున్నాం.

I shift to higher education. హయ్యర్ ఎడ్యుకేషన్ గురించి చెప్పాల్సినవి చాలా ఉన్నాయి. ఎందుకంటే కౌన్సిల్‌లో కూడా టీచర్ల ద్వారా ఎన్నుకోబడిన సభ్యులు స్కూల్ ఎడ్యుకేషన్ గురించి అడగుతారు. ఉన్నత విద్యలో ముఖ్యమంత్రిగారు బ్రహ్మాండమైన సంస్కరణలను తీసుకువచ్చారు.

Our Hon'ble Chief Minister has brought wonderful reforms in higher education. I will tell you one simple example, యూనివర్సిటీ యాక్టు గురించి చెబుతాను. ఆంధ్రప్రదేశ్ యూనివర్సిటీస్ యాక్ట్ పైన తెలుగుదేశం పార్టీ ఒక చట్టాన్ని చేసి ప్రైవేటు యూనివర్సిటీలకు ఆస్తులన్నీ దారాదత్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ యూనివర్సిటీస్ యాక్ట్ ద్వారా ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి

100ఎకరాలు, విఐటికి 100ఎకరాలు, సెంచూరియన్ యూనివర్సిటీకి 100 ఎకరాలు, బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీకి 50 ఎకరాలు ఇచ్చారు. డబ్బులకు under table లాలూచి పడ్డారు. విద్యార్థుల భవిష్యత్తు గురించి ఏమాత్రం ఆలోచించలేదు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు యూనివర్సిటీస్ యాక్ట్ మా ముఖ్యమంత్రిగారి చేతిలో పడింది. వారు ఇచ్చిన అమెండ్‌మెంట్స్ ఇప్పుడు నడవవు. High end corporate colleges లో చదవాలంటే ఫీజు రూ.3,4లక్షలు అవుతుంది. అట్లా కాకుండా 35శాతం సీట్లు ఎంసెట్ ద్వారా సెలెక్టు అయిన విద్యార్థులకు మెడికల్ కాలేజీల్లో 50శాతం సీట్లు ఇవ్వాలని ఊరికినే చెప్పకుండా నిన్న సభలో ఆ చట్టాల్లో సవరణలను ఆమోదించుకొని చట్టాలు కూడా చేసుకున్నాం. అంతకు ముందు ఆర్డినెన్స్ కూడా తెచ్చుకున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో VIT, SRM, Centurion విశ్వవిద్యాలయాల్లో 2000మంది విద్యార్థులు ఉచితంగా చదువుతున్నారంటే అదంతా జగన్మోహన్‌రెడ్డి గారి పుణ్యమేనని మీ అందరికీ తెలియజేస్తున్నాను. అదే యాక్ట్‌లో వాళ్ల ఆలోచన విధానం corporate thinking, commercialization thinking. Common man thinking here, ఏదైనా ప్రజల కోసం ఉపయోగపడాలి. పేదరికం విద్యకు అడ్డుకాకూడదన్నది మా philosophy, మా dictum.

మ.3.00

రాబోయే రోజులలో యూనివర్సిటీస్ అన్నింటినీ బలోపేతం చేసే దిశగా ఆలోచిస్తున్నాం. దానికి సంబంధించి బ్లూప్రింట్ కూడా ఇచ్చారు. యూనివర్సిటీస్‌కు గుర్తింపు రావాలి. యూనివర్సిటీస్‌లో దీర్ఘకాలికంగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చెయ్యాలని, రిజర్వేషన్ల గురించి సభలో చట్టాన్ని కూడా చేసుకున్నాం. గతంలో రిజర్వేషన్ల గురించి ఒక నిర్ణయం తీసుకోకుండా వాటిని అలాగే పెండింగ్ పెట్టారు. ముఖ్యంగా రోస్టర్ పాయింట్ల గురించి చాలా కన్ఫ్యూజన్ ఉంటే, ఈ రోజు రోస్టర్ పాయింట్ల సమస్యను కూడా పరిష్కరించాం. చంద్రబాబునాయుడు గారు టర్కీ, జపాన్, టోక్యో వెళ్లి సీఈవోలను కలిసానని చెబుతారు. యూనివర్శిటీకి ఏమి కావాలో తెలియని పరిస్థితి. గతంలో ఒక వైస్ ఛాన్సలర్ పోస్ట్, సిబ్బంది లేకుండా యూనివర్సిటీని ఏర్పాటు చేసి ఆరు నెలల తరువాత అది ల్యాప్స్ అయ్యే పరిస్థితుల్లో కేవలం ఎన్నికల కోసం యూనివర్శిటీని ఏర్పాటు చేశారు. మేము అధికారంలోకి వచ్చిన ముప్పై నెలల కాలంలో నాలుగు ప్రముఖ విశ్వ విద్యాలయాలను ఏర్పాటు చేయడం జరిగింది. Now in Andhra Pradesh, every District has a University, that is called Multi Disciplinary Educational Research Universities (MERU). As a part of NEP, Our Government have amended an Act to establish Universities under MERU. Those are Andhra Kesari University at Ongole, JNTU University, at Gurajada, Vizianagaram. Architecture University at Kadapa and Cluster University at Kurnool. ఒక కమిట్‌మెంట్ ఉండాలి. ఉన్నత విద్యను మరింత ముందుకు తీసుకువెళ్లాలని ముఖ్యమంత్రి గారు సూచించారు. All Universities should be accredited by National Assessment and Accreditation Council (NAAC). National Institute Ranking Framework (NIRF) Ranking is the one which will grade the universities. Andhra University ranked by NIRF followed by Sri Venkateswara University. యూనివర్శిటీల వైస్‌ఛాన్సలర్స్‌తో రెవ్యూ పెట్టిన మొట్ట మొదటి ముఖ్యమంత్రి

వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారు అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్‌లందరికీ టార్గెట్ ఇచ్చారు. మూడు సంవత్సరాల కాలంలో పనితీరు ఏ విధంగా ఉండాలి? అన్ని యూనివర్శిటీస్ accreditation చెయ్యాలి. యూనివర్శిటీలలో ఉన్న ఖాళీలను మేం ఫిలప్ చేస్తాం. Intimation centres పెట్టండి, start up programme పై establish చెయ్యండని చెప్పారు. నైపుణ్యత లేని విద్య దేనికి అధ్యక్షా, కేవలం డిగ్రీలు చూపించి ఉద్యోగాలు రావాలంటే ఎలా వస్తాయి? Skill is the one area which our Hon'ble Chief Minister has identified. Skilling centres are needed. పార్లమెంట్ పరిధిలో ఒక స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ పెట్టాలి. కోర్సెస్‌ను, పాఠ్య ప్రణాళికను రూపకల్పన (రీడిజైన్) చేయండి. ప్రతి కోర్సులో బిఏ, బీకాం, బిఎస్సీలలో పదినెలలు ఇంటర్న్‌షిప్ ఉండాలి. కోర్సులలో రెండు స్టేజీలు ఉండాలి. బీఏ హానర్స్, బీకాం హానర్స్, బీటెక్ హానర్స్ వంటి హానర్స్ కోర్సులు పెట్టండని సంస్కరణలు తీసుకువచ్చారు. రీసెర్చ్ డెవలప్‌మెంట్ కోసం రీసెర్చ్ వింగ్ పెట్టారు. అన్ని యూనివర్శిటీలతో అనుసంధానం చేసుకోవాలని ఒక ప్లానింగ్ బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది. Andhra Pradesh Social Welfare Residencial Educaitonal Institutions Society (APSWREIS) సొసైటీతో ఇంటరాక్షన్ చేయడం కోసం Impact of Education on Society అని బోర్డు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. These are all structural reforms. We have adopted best practices. For the first time, this year itself we have started pre-primary education in Andhra Pradesh duly confining to NEP standards. ముఖ్యమంత్రిగారు శాటిలైట్ ఫౌండేషన్ స్కూల్స్, ఫౌండేషన్ స్కూల్స్, ప్రీ హైస్కూల్స్, హైస్కూల్స్, హైస్కూల్స్ ప్లస్ పెట్టండని చెప్పారు. In one stretch, our Hon'ble Chief Minister has given six classifications of schools and even today that has become dictum for the entire pre-primary education. ఇన్ని సంస్కరణలు చేస్తుంటే తెలుగుదేశం పార్టీ వాళ్లు గ్రాంట్ ఇన్ ఎయిడ్ స్కూల్స్‌పై చేస్తున్న రచ్చ మాకు అర్థం కావడం లేదు. తెలియని వాళ్లకు తెలియజెప్పవచ్చు. నిద్రపోతున్న వాళ్లను లేపవచ్చు. నిద్రపోతున్నట్టు నటించేవాళ్లకు మనం ఏం చెప్పగలం? తెలిసి కూడా తెలియనట్టు నటించే వాళ్లకు ఏం చెప్తాం? లోకేష్ బాబు పండితుడో, పామరుడో అర్థం కావడం లేదు. ఆయన ఏ స్కూల్లో చదివారో అర్థం కావడం లేదు. మనం ఒకటి చెబితే, వారు ఇంకొకటి మాట్లాడతారు. That is a part of the reform. We have said very clearly. Even then we have come down on the grant-in-aid schools. ఒత్తిడి ఎక్కడా లేదు. నాలుగు రకాల ఆప్షన్లు ఇవ్వడం జరిగింది. ఎయిడెడ్ స్కూల్స్ తమ నియోజకవర్గంలో కూడా ఉన్నాయి. ఎయిడెడ్ స్కూల్స్, కాలేజెస్, యూనివర్సిటీస్ మంచిగా నడుస్తున్న వాటి జోలికి వెళ్లడం లేదు. We haven't put them in any trouble. అటువంటి వాటి విషయంలో సమస్య లేదు. Loyola College, St.Joseph College, A.C. College.. those are all very good colleges and they have very high standards. They are running very nicely. We have only asked them, is there any problem with assets or only with grant-in-aid. If they don't want to give, we have given the third option. Our Hon'ble Chief Minister has given fourth option also. ఇవన్నీ ఇచ్చినా ఎయిడెడ్ స్కూల్స్ వెనక్కి తీసుకోవాలంటే తీసుకోండని ముఖ్యమంత్రి గారు చెబుతున్నప్పుడు where is the question for discontentment

and agitation. విద్యార్థుల ముసుగులో స్కూల్స్‌లో తెలుగు తమ్ముళ్లు, తెలుగు నాడు స్కూల్ ఫెడరేషన్, తెలుగుదేశం కార్యకర్తలు సృష్టిస్తున్న అలజడి తప్ప ఏమీ లేదు. ఈ రోజు విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ సంతోషంగా ఉన్నారు. No other Government had given such an option. మొట్టమొదటిసారిగా మన ప్రభుత్వం నాలుగు రకాల ఆప్షన్లు ఇచ్చి, ఫ్యాకల్టీ లేకపోతే ఫ్యాకల్టీ రిక్రూట్ చేస్తామని చెప్పాం. ఈ రోజు టీచర్ రిక్రూట్‌మెంట్ గురించి అడుగుతున్నారు. మన ప్రభుత్వం వచ్చిన తరువాత ముప్పై నెలల కాలంలో 9000 టీచింగ్ పోస్టులు భర్తీ చేశాం. 2008 డీఎస్సీ లాంగ్ పెండింగ్ ఇష్యూని కూడా పూర్తి చేశాం. గత ప్రభుత్వం 2018లో నోటిఫికేషన్ ఇచ్చి వెళ్లిపోయింది. వాటికి సంబంధించిన కోర్టు కేసులన్నీ క్లియర్ చేశాం. సుమారు 7000 పోస్టులు ఫిలప్ చేశాం. 2019 లో స్పెషల్ డిఎస్సీని నిర్వహించాం. Our Hon'ble Chief Minister has said very clearly, ఎక్కడ అవకాశం ఉన్నా under Right to Education Act norms follow అవుతూ 1:20, 1:30, 1:40 teacher pupil ratioతో స్కూల్స్ ఏర్పాటు చేద్దామని చెప్పారు. We are in the process of evolving the whole system. Because, Pre-foundation, pre-primary education కింద టీచర్ల రేషనలైజేషన్ ప్రోసెస్ నడుస్తోంది. ఇవన్నీ స్టెబిలైజ్ అయిన తరువాత definitely we will arrive at vacancies and we will go for it.

టీచర్ ట్రైనింగ్ ఒక ముఖ్యమైన ఇష్యూ. ముఖ్యంగా కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో క్లాసులు జరగని పరిస్థితుల్లో ఆన్‌లైన్ క్లాస్ వర్క్ చేయాల్సి వచ్చింది. దానిపై పూర్తిగా టీచర్లకు అవగాహన లేనందున వాళ్లకు ట్రైనింగ్ ఇవ్వాల్సిన పరిస్థితి. టీచర్ ట్రైనింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా చెప్పారు. జిల్లాల్లో డైట్ ఇనిస్టిట్యూట్‌లను బలోపేతం చెయ్యండి, DIET Institutes should be converted as regular training centres and they should be integrated to the centre of training, the main university. In Andhra Kesari University specifically mentioned for developing some modules for teacher training not only for school education, in higher education also. B.Tech, M.Tech, B.Pharmacy, M.Pharmacy, MBBS, MBA చదువుకుని టీచింగ్ ప్రొఫెషన్‌లోకి వస్తున్నారు. Teaching profession is not all that simple. Teaching profession requires some amount of specified specialized skills. Information and Communications Technology (ICT) Technology tools ని వాడుకుంటూ వాళ్లకి ట్రైనింగ్ ప్రోగ్రామ్ మాడ్యూల్స్ డెవలప్ చేయాలని సైంటిఫికల్‌గా సిబిఎస్ఈ పద్ధతిలో టీచర్లకు ఇంగ్లీషు మీద పట్టు ఉండాలని ఆలోచన చేసి టీచర్ ట్రైనింగ్‌పై emphasis చేస్తూ ముందుకు పోతున్నాం. ఈ రోజు ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం ఒక్కటే. నాణ్యమైన విద్యను అందించడం, విద్యా ప్రమాణాలు పెంచడం.

మ.3.10 & 3.20

మన రాష్ట్రంలో చదివిన విద్యార్థులు ప్రపంచంలో ఎక్కడికైనా వెళ్లి విజయం సాధించి, ఉద్యోగావకాశాలను దక్కించుకోవాలన్నది ప్రభుత్వ సంకల్పం. అందుకు ప్రతి ఒక్కరికీ ఇంగ్లీషు విద్య అవసరమని ఈ ప్రభుత్వం గుర్తించింది. పేదరికం వల్ల ఏ ఒక్కరు విద్యకు దూరం కాకూడదన్నది జగనన్న లక్ష్యం.

అమ్మఒడి పథకం ద్వారా ఆదుకోవడం, జగనన్న గోరుముద్ద పథకం ద్వారా పౌష్టికాహారాన్ని అందించడం, విద్యకు సంబంధించిన ఇతర పథకాలను అమలు చేయడం ద్వారా విద్యను అందరికీ చేరువ చేయడం మా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం.

మా ప్రభుత్వం ఉన్నత విద్యలో చాలా ప్రాముఖ్యమైన సంస్కరణలను తీసుకొచ్చింది. ఇది వరకు కామన్ ఎంట్రన్స్ టెస్టులను కండక్ట్ చేసే విషయంలో ఏ యూనివర్శిటీకి ఆ యూనివర్శిటీల్లో కండక్ట్ చేస్తే అక్కడికి వెళ్లి రాయాల్సి వచ్చేది. ఏ యూనివర్శిటీలో పీజీ కోర్సును చదవాలనుకుంటే ఆ యూనివర్శిటీకి వెళ్లి ఎంట్రన్స్ ఎగ్జామ్ రాయల్సి వచ్చేది. ఒక కోర్సు ఆంధ్రా యూనివర్శిటీలో మరొక కోర్సు ఎస్వీ యూనివర్శిటీలో ఎక్కడ చదవాలనుకుంటే అక్కడికి వెళ్లి ఎంట్రన్స్ ఎగ్జామ్ రాయాల్సిన పరిస్థితి. ఈ రోజు అట్లా కాకుండా ఒక కామన్ పీజీ సెట్ ఎగ్జామ్‌ను తీసుకు రావడం ద్వారా విద్యార్థులకు వెసులుబాటును కల్పించాము. అలాగే రీసర్చ్ చేసే వారికి కూడా అన్ని యూనివర్శిటీలలో కామన్ ఎంట్రన్స్ టెస్టు విధానాన్ని తీసుకొచ్చాము.

ఇంటర్మీడియట్ విద్యను శ్రీ చైతన్య, నారాయణ విద్యా సంస్థలు కార్పొరేటీకరణ చేసి పూర్తిగా వాణిజ్య పరం చేసిన నేపథ్యంలో, న్యూ ఎడ్యుకేషన్ పాలసీలో హైస్కూల్ ప్లస్ పథకాన్ని ప్రవేశపెట్టాము. జూనియర్ కళాశాలలు కావాలా అని గౌరవ సభ్యులను అడిగితే మాకు కావాలి, మాకు కావాలని సగం మంది సభ్యులు అర్జీలు ఇస్తారు. That much of demand is there for Junior Colleges. జూనియర్ కళాశాలల విషయంలో గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు, పాపాలు ఏవైతే ఉన్నాయో, దాదాపు 80 ఇనుంచి 85 శాతం జూనియర్ కళాశాలలు మంజూరైనా ఎక్కడా పర్మినెంట్ ఉద్యోగులు లేకపోవడం, అన్ని కళాశాలల్లో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానంలో సిబ్బంది పని చేస్తున్నారు. ఇటువంటి విధానాల వలన విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైపోయిన పరిస్థితి. కాబట్టి దీనిని ఇంటిగ్రేట్ చేయాల్సిన అవసరం ఉంది. ఎక్కడైతే హైస్కూల్, ఇంటర్మీడియట్ కళాశాల మూడు కిలో మీటర్ల లోపు దూరంలో ఉంటాయో we want to club it. అలాగే ఎక్కడైతే ప్రైమరీ స్కూల్స్, హైస్కూల్స్ within one and half kilometre రేడియస్‌లో ఉంటాయో we want to club it.

రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్‌ను ఆసరాగా చేసుకొని, ఎక్కడైతే less than 20 or 10 strength ఉన్న వాటిని మూసి వేయడం జరిగిందో వాటిని బలోపేతం చేయాలి. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఒకే టీచర్ 20, 25 సబ్జెక్టులను బోధించాలి. How is it possible? న్యూ ఎడ్యుకేషన్ పాలసీలో భాగంగా ప్రీప్రైమరీ ఎడ్యుకేషన్‌లో, ఫర్ ద ఫస్ట్ టైమ్ పిపి–1, పిపి–2, ఎల్‌కేజీ, యుకేజీ కోర్సులను ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశ పెడుతున్నాము. ఒకటి, రెండు తరగతులను కలిపి ఫౌండేషన్ స్కూల్స్ అంటున్నాము. పిపి–1, పిపి–2 స్కూల్స్‌ను శాటిలైట్ ఫౌండేషన్ స్కూల్స్ అంటున్నాము. వీళ్లకు కనీసం ఇద్దరు టీచర్లు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నాము. మూడవ తరగతి నుంచి హైస్కూళ్లకు మర్జ్ చేయడం వలన సబ్జెక్ట్ వైజ్ ఎక్స్‌పర్ట్స్ ఉండే అవకాశం ఉంది. ఈ విధంగా ప్రీఫౌండేషన్ స్కూల్స్‌ను

తీసుకొస్తున్నాము. ఫౌండేషన్ స్కూల్స్, ఫౌండేషన్ ప్లస్ స్కూల్స్‌ను తీసుకురావడం ద్వారా స్పెషలైజ్డ్ టీచర్లు అందుబాటులో ఉంటారు. Students will be more benefited. This is one of the most important reforms which our Government has introduced this year. వీటితోబాటు రెండు స్టాట్యుటరీ కమీషన్లను ఏర్పాటు చేశాము. Regulatory and Monitoring Commission for School Education and Regulatory and Monitoring Commission for Higher Education.

గత ప్రభుత్వం అందరికీ ఫీజు రీయింబర్స్ చేస్తామని చెప్పి, అప్పుడున్న ట్యూషన్ ఫీజు రూ.70 వేలు, లక్షా, లక్షా పది వేలును రూ.30 వేలకు కుదించి చేతులు దులుపుకున్న వైనం మనం చూశాము. అట్లా కాకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ, ముఖ్యమంత్రిగారు ఎన్నికల మేనిఫెస్టోలో ఫుల్ ఫీజు రీయింబర్స్ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు ఆయా కళాశాలల నాణ్యతను బట్టి ఫీజు రీయింబర్స్‌మెంటు రూ.60 వేలు, రూ.70 వేలు పూర్తిగా ఇవ్వడం ద్వారా ఈ రోజు బెస్ట్ ఆఫ్ ది బెస్ట్ ర్యాంక్స్ వస్తున్నాయి. Cut of Ranks now improved. ఇంతకు ముందు టాప్ కళాశాలల్లో ఎక్కడైతే ఫీజులు ఎక్కువ ఉన్నాయో, ఫీజు రీయింబర్స్‌మెంటు సమస్య వల్ల కేవలం రూ.35 వేలకు కుదించడం వలన మంచి ర్యాంకులు వచ్చిన వాళ్లు కూడా వెనకబడే పరిస్థితి. 16 వేలు, 17 వేలు, 20 వేల వరకు పోయేవి. ఇప్పుడు అట్లా కాకుండా ఫుల్ ఫీజు రీయింబర్స్‌మెంటు విధానం వచ్చింది కాబట్టి Top rankers are getting admission in this type of Colleges. We are giving complete benefit to the students. పేదరికం విద్యకు అడ్డు కాకూడదనే ఉద్దేశంతో ఫుల్ ఫీజు రీయింబర్స్‌మెంటు విధానాన్ని మా ప్రభుత్వం అమలు చేస్తున్నది.

హైస్కూల్స్, జూనియర్ కళాశాలలు ఫీజులు ఇష్టం వచ్చినట్లు ఇబ్బడి ముబ్బడిగా బాదేసి, ప్రజల మానాన ప్రజలు, విద్యార్థుల మానాన విద్యార్థులను ఒదిలేసి పట్టించుకోని పరిస్థితుల్లో ఈ రోజు మేము రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్‌ను తీసుకొచ్చాం. ఈ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ పర్యవేక్షణలో భాగంగా ఫీజులను నియంత్రించడం జరిగింది. గ్రామ పంచాయితీల్లో ఒకటి నుంచి 5వ తరగతి వరకు బోధించే పాఠశాలలకు రూ.10 వేలు, 6 నుంచి 10వ తరగతి వరకు బోధించే పాఠశాలలకు రూ.12వేలు, మునిసిపాలిటీల్లో ఒకటి నుంచి 5వ తరగతి వరకు బోధించే ప్రభుత్వ పాఠశాలలకు రూ.11 వేలు, 6 నుంచి 10వ తరగతి వరకు బోధించే పాఠశాలలకు రూ.15 వేలు, మునిసిపల్ కార్పోరేషన్లలో ఒకటి నుంచి 5వ తరగతి వరకు బోధించే పాఠశాలలకు రూ.15 వేలు, మునిసిపల్ కార్పోరేషన్లలో 6 నుంచి 10వ తరగతి వరకు బోధించే ప్రభుత్వ పాఠశాలలకు రూ.18 వేలు. ఈ విధంగా ఫీజులను పూర్తిగా నియంత్రించి, దీనిని ఎవరైనా అతిక్రమిస్తే కఠిన శిక్షలను అమలు చేయడంతోబాటు 3 నుంచి 7 సంవత్సరాల వరకు కఠిన కారాగార శిక్ష విధించి జైలుకు పంపించే విధంగా చట్టం తీసుకొచ్చాము. గ్రాంట్ ఇన్ ఎయిడ్ పోవడం వలన ప్రైవేటు స్కూల్స్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ అవుతాయి, ఫీజులు పెరుగుతాయని బయట కొందరు మాట్లాడుతున్నారు. ఏవైతే ఫీజులను మేము ఫిక్స్ చేశామో అవి మూడు సంవత్సరాలపాటు అమల్లో ఉంటాయి. మూడు సంవత్సరాల వరకు

ఫీజులు పెంచడానికి ఆస్కారం లేదు. ఆ ఫీజులను కూడా ప్రభుత్వం నిర్దేశించిన దాని ప్రకారం వసూలు చేయాలి.

చివరిగా ఒక్క విషయం చెప్పి ముగిస్తాను. ధనవంతుడిగా పుట్టడమా, పేదరికంలో పుట్టడమా అనేది మన చేతుల్లో ఉండదు. పేదవాడిగా పుట్టడం మన తప్పు కాదు. కానీ పేదవాడిగా చనిపోవాలనుకుంటే అది నీ చేతిలోనే ఉంది. లేదూ మంచి చదువులు చదువుకొని ఉన్నత స్థానంలో ఉండి, గొప్పగా జీవించాలనంటే అది కూడా నీ చేతిలోనే ఉంది. అందుకే పేదరికం నుంచి బయట పడేందుకు చదువుకుందాం. విద్య ద్వారానే అభివృద్ధిని సాధించగలం, ఉన్నత శిఖరాలను అధిరోహించగలం. జగనన్న ప్రభుత్వం విద్య కోసం అమలు చేస్తున్న పథకాలను అందిపుచ్చుకుంటూ మన భవిష్యత్తు కోసం పరితపిస్తున్న మేనమామ లక్ష్యం నెరవేరేలా చేద్దాం. మన పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్ది ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దామని పిలుపునిస్తున్నాను.

విద్య యొక్క ఆవశ్యకతను గురించి చాలా గొప్పగా చెప్పిన వాళ్లు చాలా మంది ఉన్నారు. విద్య వల్లనే సమాజం అభివృద్ధి చెందుతుందని డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు, నెల్సన్ మండేలా గారు, అబ్దుల్ కలాం గారు చెప్పారు. విద్య వల్లనే అభివృద్ధి జరుగుతుందని మేధావులందరూ చెబుతున్నారు. విద్య వల్లనే అభివృద్ధి అనే విషయంలో అనేక కొటేషన్స్ కూడా ఉన్నాయి. కానీ వీటిని అమలు చేసిన పాలకులు, ముఖ్యమంత్రులు ఎవరైనా ఉన్నారా అని ప్రశ్నిస్తే, ఎవరు చేశారబ్బా అని తడుముకోవాల్సిన పరిస్థితి ఉంది. కానీ మా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంస్కరణలు కానివ్వండి, ఈ 30 నెలల కాలంలో మేము చేసిన పనులు కానివ్వండి, రాబోయే రోజుల్లో చేయబోయే బెస్ట్ ప్రాక్టీసెస్ కానివ్వండి, పేదరికం విద్యకు అడ్డు కాకూడదనే కాన్సెప్ట్ కానివ్వండి, విద్యార్థులకు మేమిచ్చే ఆస్తి చదువు అని చెప్పే ఒక నాయకుడు కానివ్వండి. ఈ సంస్కరణలన్నీ దేశ వ్యాప్తంగా గుర్తుండి పోయేలా సజీవ సాక్షాలుగా నిలబడతాయని, అప్పుడు విద్యా పరంగా మంచి సంస్కరణలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేసిన ముఖ్యమంత్రి ఎవరయ్యా అని రాబోయే రోజుల్లో అడిగితే ఒక్క వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారని చెప్పడం జరుగుతుందని మనవి చేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కిలారి వెంకట రోశయ్య (SRI KILARI VENKATA ROSAIAH) (పొన్నూరు): ధన్యవాదాలు అధ్యక్షా. గౌరవ ముఖ్యమంత్రి గారు విద్య విషయంలో పెను మార్పులను తీసుకొచ్చారు. వారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత విద్య, వైద్యం, వ్యవసాయం పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, రాష్ట్ర అభివృద్ధికి పునాదులు వేసుకుంటు వచ్చారనే విషయంలో ఎవరూ కదనేది లేదు. కానీ అక్షరాస్యత పరంగా దేశంతో పోల్చుకున్నప్పుడు మన రాష్ట్రం వెనుకంజలో ఉంది. 2011 సెన్సెస్ ప్రకారం మన రాష్ట్రంలో 67 శాతం అక్షరాస్యతను, 33 శాతం నిరక్షరాస్యతను కలిగి ఉంది. నిరక్షరాస్యత పరంగా నేషనల్ యావరేజ్ 27 శాతం. నేషనల్ యావరేజ్ కన్నా ఎక్కువ నిరక్షరాస్యత మన రాష్ట్రంలో ఉంది. అంటే చదువుకు దూరంగా ఉన్న పిల్లలు చాలా ఎక్కువ మంది ఉన్నట్లు 2011 సెన్సెస్ ద్వారా తెలుస్తుంది.

గౌరవ ముఖ్యమంత్రి గారు విద్య పరంగా ఒక పునాది వేయాలనే ఉద్దేశంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, రాష్ట్రంలో ఉన్న పేద మధ్య తరగతి కుటుంబాలను ఏ విధంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవాలి, ఏ విధంగా ఆయా కుటుంబాల విద్యార్థులను చదివించాలని ఎన్నో కార్యక్రమాలను ప్రవేశ పెట్టడం జరిగింది. అందులో భాగంగా అమ్మ ఒడి కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. అమ్మ ఒడి కార్యక్రమం ఏ విధంగా సక్సెస్ అయ్యిందో మనకు తెలుసు. ఈ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులుండి చాలా మంది పిల్లలు చదువుకు దూరంగా ఉన్నారు. అంతేకాదు చాలా వరకు స్కూల్స్‌లో సరైన సదుపాయాలు లేకపోవడం వలన కూడా చదువుకు దూరంగా ఉన్నారు. ముఖ్యంగా బాలికలు, స్కూల్స్‌కు వెళ్లాలంటే అక్కడ సరైన మరుగుదొడ్ల సౌకర్యాలు లేకపోవడం వలన ప్రభుత్వ పాఠశాలల్లో చేరకుండా ప్రైవేటు పాఠశాలల వైపు పరిగెత్తుతున్నారు.

గత ప్రభుత్వం విద్యను వ్యాపారంగా మార్చింది. ప్రైవేటు స్కూల్స్, ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలకు ఊతమిస్తూ, ప్రైవేటు విద్యా సంస్థలను వ్యాపారంగా మార్చి, వేలకు వేలు ఫీజులు దండుకునే విధంగా, పిల్లలందర్నీ వాళ్ల స్కూళ్లకు పంపించే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో సరైన సదుపాయాలు లేకుండా చేశారు. కానీ గౌరవ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి నిమిత్తం నాడు–నేడు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి పాఠశాలలన్నింటినీ బాగు చేసే విధంగా, పిల్లలు మళ్లీ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విధంగా అన్ని సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నారు. ఆయా సదుపాయాల గురించి ఏ విధంగా స్కూల్స్‌ని బాగుచేశారనే వివరాలను గౌరవ మంత్రిగారు ఇంతకు ముందే వివరించారు. ఇవాళ మనం చూస్తున్నాం ప్రతి స్కూల్లో బ్రహ్మాండమైన గ్రానైట్ ఫ్లోరింగ్‌తో కొత్త బెంచీలు, మంచి గ్రీన్ బోర్డు, మరుగుదొడ్ల సౌకర్యం, మంచినీరు, మోటర్ సౌకర్యం ఇలా అన్ని సదుపాయాలను కల్పిస్తున్నారు. పేద విదార్థులను చదివించడానికి డబ్బులు చెల్లించడం మాత్రమే కాదు, వారికి అవసరమైన అన్ని సదుపాయాలను అక్కడ కల్పించి, మంచి విజ్ఞానవంతులైన యువతగా వారిని తయారు చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.

గత బడ్జెట్‌లో విద్య నిమిత్తం రూ.26 వేల కోట్లను కేటాయించడం జరిగింది. అంటే 16 శాతం బడ్జెట్‌ను కేవలం విద్యకు కేటాయించడం చాలా గొప్ప విషయం. నిజంగా ఏ ప్రభుత్వం కూడా ఈ విధంగా కేటాయింపులు చేయలేదు. గత ప్రభుత్వం రూ.6 వేల కోట్లను మాత్రమే కేటాయించింది. ఎన్నో సంవత్సరాల నుండి పాడుబడినట్లున్న ప్రభుత్వ పాఠశాలలను ఎవరూ పట్టించుకోలేదు. ఆ బిల్డింగుల్లో అసాంఘిక కార్యకలాపాలు జరిగే పరిస్థితులున్నాయి. ఈ రోజు అదే భవనాల నిమిత్తం రూ.16 వేల కోట్లను కేటాయించి రాష్ట్రంలో ఉన్న 44 వేల పాఠశాలలను మూడు దఫాలుగా నాడు నేడు కార్యక్రమం క్రింద బాగు చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది.

దీంతో బాటు ఆ పాఠశాలల్లో చదువుకునే పేద పిల్లలకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా, అవసరమైన మూడు జతల బట్టలు, బూట్లు, సాక్సులు, బెల్టు, చదువుకోవడానికి మంచి పాఠ్య పుస్తకాలను ఉచితంగా ఇవ్వడంతోబాటు వాటన్నింటినీ గౌరవ ముఖ్యమంత్రిగారే దగ్గరుండి ఎంపిక చేయడం నిజంగా ఎక్కడా ఏ రాష్ట్రంలో ఇంతకు ముందు జరగలేదు. గత ప్రభుత్వ హయాంలో మనం చూశాము. టెక్నాలజీని నేనే కనిపెట్టాను, టెలిఫోన్ నేనే కనిపెట్టానని గొప్పలు చెప్పుకున్నారు. కానీ క్రింది స్థాయిలో ఉన్న పాఠశాలలను బాగు చేద్దాం, పేద పిల్లలకు మంచి చదువు చెప్పిద్దామని ఎప్పుడూ ఆలోచన చేయలేదు. కానీ ఇవాళ గౌరవ ముఖ్యమంత్రి గారు ఎంతో శ్రద్ధ తీసుకొని, బట్టలు, బూట్లు, సాక్సులు, బెల్టు, చదువుకోవడానికి పాఠ్యపుస్తకాలను ఇవ్వడంతో బాటు, జగనన్న గోరు ముద్ద కార్యక్రమం ద్వారా మంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందజేయడం, ఆ మెనూను కూడా గౌరవ ముఖ్యమంత్రిగారే ఎంపిక చేసి క్షేత్ర స్థాయిలో అమలు చేయడం చాలా గొప్ప విషయం. ఇటువంటి మంచి సంస్కరణలను ప్రవేశపెట్టాలంటే చేయాలనే మనసు ఉండాలి. మనసు ఉంటేనే ఏదైనా సాధ్యమవుతుంది.

ఇవాళ రాష్ట్రంలో అక్షరాస్యతను పెంచాలి, అక్షరాస్యత పరంగా మన రాష్ట్రం దేశంలో ముందుండాలి. ఏ రాష్ట్రమైన అక్షరాస్యతలో ముందుంటేనే అభివృద్ధి సాధ్యమవుతుంది. ఉదాహరణకు మన ప్రక్క రాష్ట్రమైన కేరళలో దాదాపు 90 శాతం పైగా అక్షరాస్యతలో ముందుంది. అందుకనే ఆ రాష్ట్రం అక్షరాస్యత పరంగానూ, అభివృద్ధి పరంగానూ దేశంలో ముందుంది. కానీ మనం కేవలం 67 శాతం అక్షరాస్యతను కలిగి ఉన్నాము. ఆ 67 శాతాన్ని పెంచాలంటే దానికి గట్టి పునాది వెయ్యాలి. ఆ పునాదిని వేసే కార్యక్రమంలో భాగంగా ఇవాళ గౌరవ ముఖ్యమంత్రి గారు ఇన్ని రకాల కార్యక్రమాలను ప్రవేశపెట్టి, ప్రతి అడుగు చాలా జాగ్రత్తగా పరిశీలిస్తూ ముందుకెళుతున్నారు. ఇందాక గౌరవ విద్యాశాఖ మంత్రిగారు మాట్లాడుతూ చెప్పారు. ఈ 30 నెలల్లో దాదాపు 75 సార్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్య పైన సమీక్ష చేయడం సామాన్యమైన విషయం కాదు. ఎంతో మనసు పెట్టి రాష్ట్రంలోని కొన్ని లక్షల మంది పిల్లల్ని విద్యావంతుల్ని చేసే కార్యక్రమాన్ని చేపట్టడమనేది హర్షించాల్సిన విషయం.

ఇవాళ ఇంగ్లీషు మాధ్యమాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టడం చాలా మంచి కార్యక్రమం. ఎవరైతే తెలుగు మీడియంలో చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులు ఉద్యోగాలకు వెళితే మహా అయితే హైదరాబాద్ వరకు వెళ్లగలుగుతారు. కానీ ఇంగ్లీషు మాట్లాడటం రాకపోవడం వలన మిగతా రాష్ట్రాలకు, ఇతర దేశాలకు వెళ్లలేని పరిస్థితి. అదే ఇంగ్లీషు మీడియంలో చదువుకుంటే ఉద్యోగరీత్యా దిల్లీ వెళ్లినా, ఇతర రాష్ట్రాలకు వెళ్లినా, ఇతర దేశాలకు వెళ్లినా ఎక్కడైనా స్థిరపడటానికి ఆస్కారం ఉంటుంది. ఆ విధంగా మన విద్యార్థులు ప్రపంచంలో ఎక్కడికైనా వెళ్లి సెటిలయ్యే విధంగా ప్రభుత్వం ఇంగ్లీషు మాధ్యమాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశ పెట్టడం జరిగింది. అది కూడా నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో సీబీఎస్ఇ సిలబస్‌ను ప్రవేశపెట్టడం చాలా గొప్ప విషయం. ఎందుకంటే ఈ దేశంలో హయ్యస్ట్ స్టాండర్డ్స్

ఆఫ్ ఎడ్యుకేషన్ సీబీఎస్ఇ. పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో ఇవాళ సీబీఎస్ఇ సిలబస్‌ను ప్రవేశపెట్టడం ఈ రాష్ట్ర ప్రజల అదృష్టంగా భావిస్తున్నాను.

మ.3.30

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిగారు పేద విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్సుమెంటు పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకాన్ని గత ప్రభుత్వం సరిగా అమలు చేయలేదు. ఈ రోజు జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన కార్యక్రమాల ద్వారా 40లక్షల మంది విద్యార్థుల కోసం దాదాపు రూ.14వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంటు కోసం ఖర్చు చేయడం జరుగుతోంది. గతంలో చంద్రబాబు నాయుడు గారు విద్యను వ్యాపారంగా మార్చి, గ్రాఫిక్స్ చూపించి అమరావతిని అద్భుతమైన నగరంగా నిర్మిస్తానని ప్రజలను మోసగించారు. ఆర్థికంగా, బలంగా ఉన్న కుటుంబాలకు చెందిన విద్యార్థులకు మాత్రమే ఆయన విద్యను అందుబాటులోకి తీసుకువచ్చాడు తప్ప పేద మరియు మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారికి సరైన సదుపాయాలు కల్పించకుండా వారు ఎప్పుడూ చదువుకు దూరంగా ఉండే విధంగానే చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ రాష్ట్రంలో 70శాతానికి పైగా పేద, మధ్యతరగతికి దిగువున ఉన్న ప్రజలే ఎక్కువగా ఉన్నారు. ఇటువంటి ప్రజలందరినీ చంద్రబాబు నాయుడు గారు ఏనాడూ పరిగణనలోకి తీసుకోలేదు. వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వచ్చిన తర్వాత ఈ 70శాతం మంది పేద ప్రజల జీవనశైలిలో మార్పు తీసుకురావాలని సంక్షేమ పథకాలను అందిస్తూ, వారి పిల్లలకు మంచి విద్యను అందిస్తే భవిష్యత్తులో వారి కాళ్లపై వారు నిలబడి ఆ పేద కుటుంబాలు కూడా సంతోషంగా ఉంటాయనే ఉద్దేశంతో విద్యారంగంపై ఎంతో శ్రద్ధ చూపిస్తున్నారంటే ఇది ఈ రాష్ట్ర ప్రజల అదృష్టంగా భావించాలి. మరో 10 సంవత్సరాల తర్వాత నేటి విద్యార్థులు మంచి ఉద్యోగాల్లో స్థిరపడి ఆర్థికంగా బలపడి ప్రభుత్వ పథకాలపై ఆధారపడకుండా వారి కుటుంబాలను వారు పోషించుకోగలుగుతారు. అప్పుడు ప్రభుత్వంపై కూడా ఆర్థిక భారం తగ్గుతుంది. కేరళ రాష్ట్రంలో మాదిరిగా మన రాష్ట్రంలో కూడా 90శాతానికి పైగా అక్షరాస్యతను సాధించి అభివృద్ధి వైపు పయనించడానికి అవకాశ ముంటుంది. అభివృద్ధి అంటే చంద్రబాబు నాయుడు గారి లాగా టెక్నాలజీని తానే కనిపెట్టానని చెప్పడం కాదు. విద్య విషయంలో పిల్లలకు మంచి పునాది వేయడం ద్వారా రాష్ట్రాభివృద్ధి జరుగుతుందనే ఉద్దేశంతో విద్యా రంగంలో అనేక నూతన కార్యక్రమాలను ప్రవేశపెట్టినందుకు విద్యార్థులందరి తరఫున గౌరవ ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

శ్రీ గంగుల బ్రిజేంద్ర రెడ్డి (నాని) (SRI GANGULA BRIJENDRA REDDY)(NANI)(ఆళ్ళగడ్డ): అధ్యక్షా, నాకీ అవకాశమిచ్చిన మీకు, ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యా రంగంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంస్కరణలను మనమంతా చూస్తూనే ఉన్నాము. గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలన్నీ మాటలకే పరిమితమైనాయి. ఈ రోజు దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా విద్యా రంగానికి పెద్దపీట వేసి అనేక నూతన సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టామని గౌరవ విద్యా శాఖ

మంత్రి గారు చెప్పారు. గత ప్రభుత్వం ఆనాడు అధికారం కోసం ఎన్నో హామీలిచ్చింది. వాటిలో భాగంగా విద్యా రంగంలో కెజీ నుంచి పీజీ వరకూ ఉచిత విద్యను అందిస్తామని ఆనాడు వారు చెప్పారు. విద్యార్థులకు చదువుపై ఆసక్తి కలగడం కోసం వారు ఎటువంటి కార్యక్రమాలు చేయలేదు. స్కాలర్‌షిప్పుల కోసం కూడా విద్యార్థులు ధర్నాచేసే పరిస్థితిని తీసుకొచ్చారు. ఈ రోజు మన ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యార్థులకు చదువుపై ఆసక్తి కలగడం కోసం, వారి తల్లిదండ్రులకు ఆర్థిక భారం కలగకుండా అనేక కార్యక్రమాలను చేపట్టిన విషయాన్ని మనమంతా గమనిస్తూనే ఉన్నాము. అమ్మ ఒడి, జగనన్న గోరుముద్ద, నాడు–నేడు, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా దీవెన వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టడం ద్వారా నేడు రాష్ట్రంలో విద్యారంగం పట్ల గౌరవ ముఖ్యమంత్రి గారు ఎంత శ్రద్ధ వహిస్తున్నారో మనమంతా అర్థం చేసుకోవచ్చు.

అధ్యక్షా, జగనన్న అమ్మ ఒడి కార్యక్రమంలో భాగంగా గత రెండు సంవత్సరాల్లో దాదాపు 44లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో సుమారు రూ.26వేలకోట్లు జమ చేయడం జరిగింది. మన బడి నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా రూ.11360కోట్లు, 57వేల పాఠశాలలకు దశలవారీగా మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతోంది. మొదటి దశలో సుమారు 15వేల పాఠశాలలకు రూ.3669 కోట్లతో మరమ్మతులు చేయించడం జరిగింది. గత ప్రభుత్వం మాదిరిగా శాసనసభలో చెప్పడానికే పరిమితం కాకుండా ఈ రోజు కంటికి కనిపించే విధంగా ప్రభుత్వం పనిచేస్తూ ఉంది. ఈ విషయాలను రాష్ట్ర ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారు. ఈనాటి ప్రభుత్వం కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా మన ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం జరిగింది. నేడు కార్పొరేట్ పాఠశాలలకు, ప్రభుత్వ పాఠశాలలకు ఉన్న ఒకే ఒక వ్యత్యాసం ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన ఒక్కటే అని చెప్పవచ్చు. ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధనను ప్రభుత్వ పాఠశాలల్లో కూడా తీసుకువస్తే కార్పొరేట్ పాఠశాలలు మూసివేయ వలసి వస్తుందని, విద్యార్థుల కోసం ప్రభుత్వం చేస్తోన్న మంచి పనులకు కూడా ప్రతిపక్ష నాయకులు ఏ విధంగా అడ్డుపడ్డారో సభ్యులంతా గమనించారు.

అధ్యక్షా, జగనన్న విద్యా కానుక పథకంలో భాగంగా గత రెండు సంవత్సరాల్లో దాదాపు రూ.2800కోట్లు ఈ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించింది. జగనన్న విద్యా దీవెన పథకం కోసం రూ.4200కోట్లు మన ప్రభుత్వం కేటాయించింది. గత ప్రభుత్వానికి చెందిన బకాయిలు కూడా సుమారు రూ.1774కోట్లను ఈ ప్రభుత్వం చెల్లించడం జరిగింది. ఈ విధంగా ప్రతి కార్యక్రమాన్ని ఎంతో పారదర్శకంగా చేపడుతూ, విద్యార్థుల చదువు కోసం నేరుగా తల్లుల ఖాతాల్లో నగదును గౌరవ ముఖ్యమంత్రి గారు జమ చేస్తుంటే, ఇవన్నీ చూడలేక నేటి ప్రతిపక్ష సభ్యులు శాసనసభకు కూడా రాకుండా వెళ్లిపోయిన పరిస్థితి ఉంది.

అధ్యక్షా, జగనన్న విద్యా దీవెన పథకంలో విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను ఇవ్వడం కోసం ఆప్షన్ ఇస్తే, దాదాపు 1.10లక్షల మంది విద్యార్థులు ఆ ల్యాప్‌టాప్‌లను తీసుకోవడానికి ముందుకొచ్చారు.

గతంలో ఎంతమంది రాయలసీమ నాయకులు అధికారంలో ఉన్నా ఆళ్లగడ్డకు ఒక డిగ్రీ కళాశాల కూడా తీసుకు రాలేదు. నేను శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి గారిని అడిగిన వెంటనే ఆయన సానుకూలంగా స్పందించి ఆళ్లగడ్డలో ఒక కళాశాలను మంజూరు చేశారు. ఆ కళాశాలకు పోస్టులు కూడా మంజూరు చేస్తే ఈ సంవత్సరం లేదా వచ్చే సంవత్సరంలో ఆ కళాశాలను ప్రారంభించడానికి వీలుంటుంది. ఇంత పెద్దఎత్తున విద్యా సంస్కరణలు ప్రవేశపెట్టి ప్రభుత్వం పనిచేస్తుంటే ఏ విధంగా ప్రభుత్వంపై బురద చల్లుదామనే విధంగా ప్రతిపక్షం పని చేస్తోంది. నిర్మాణాత్మకంగా వ్యవహరించవలసిన ప్రతిపక్షం ప్రజల సంక్షేమం కోసం ఆలోచించకుండా గుడ్డ కాల్చి ముఖం మీద వేసి ఎలా తుడుచుకుంటారనే విధంగా వ్యవహరిస్తోంది. నాకు ఈ అవకాశం ఇచ్చిన తమరికి మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.**3.40**

శ్రీ కుందూరు నాగార్జున రెడ్డి (SRI KUNDURU NAGARJUNA REDDY) (మార్కాపురం): అధ్యక్షా, ఈ రోజు ఎడ్యుకేషన్ మీద మాట్లాడే అవకాశం ఇచ్చిన మీకు ప్రత్యేక ధన్యవాదాలను తెలుపుకుంటున్నాను. ప్రస్తుత ప్రపంచంలో చదువు చాలా అవసరం. చదువు లేకపోతే ఏమీ చేయలేని పరిస్థితి. ప్రతి అడుగులోనూ, ప్రతి పనికీ చదువు అవసరం. చదువు లేకపోతే దాదాపు పూర్తిగా పక్కన పెట్టినట్టే లెక్క. ఈ పరిస్థితి అర్థం చేసుకుని మన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు తన 3,648కిలోమీటర్ల పాదయాత్రలో టీచర్లు, లెక్చరర్లు, విద్యార్థులు, చిన్న పిల్లలు, తల్లిదండ్రులు, ఎంతోమందితో మాట్లాడి ఇప్పుడున్న పరిస్థితిని పూర్తిగా అర్థం చేసుకుని దీనికి basic building blocks అవసరం, ప్రస్తుత పరిస్థితుల్లో ఏ ఐటమ్స్ తీసుకుంటే ఇప్పుడున్న పరిస్థితి పూర్తిగా మార్చగలమో ఆలోచన చేసి ఈ రోజు విద్యాశాఖ మంత్రి సురేష్‌గారు పూర్తిగా అన్ని వివరాలు చెప్పారు. వాటిలో ఏ విధమైన ఆలోచనతో మొదట ముందుకెళ్లారనేది చూస్తే, basic building blocks మనకు అవసరం అని, చదువుకు కావలసిన సంక్షేమం, మౌలిక వసతులు, స్కిల్ ట్రైనింగ్, హెల్త్ కేర్, స్కూల్ ఎడ్యుకేషన్‌లో ఏమైనా మార్పులు చేయాలా, ఉపాధి కల్పనలో ఏమైనా మార్పులు అవసరమా, ఈ basic building blocks ఏవైతే ఉన్నాయో వీటిమీద దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ప్రతి ఒక్క అంశాన్ని సరైన రీతిలో ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని, ఒక్కొక్క ఐటమ్ గురించి మంత్రిగారు చాలా సుదీర్ఘంగా వివరించారు. దాదాపు 75సమావేశాల్లో వీటన్నింటినీ చర్చించి చాలా మంచి సంస్కరణలను ముందుకు తీసుకొచ్చారు. కర్నూలు శాసనసభ్యులు అబ్దుల్ హఫీజ్ ఖాన్ గారు చెప్పినట్టు we need a reformer, to reform the complete Department, complete State and each and everything. ఈరోజు స్కూల్ ఎడ్యుకేషన్‌లో ఆ సంస్కర్త ఎవరైతే ఉన్నారో, he has brought many changes, many reforms. ఆ సంస్కరణల్లో భాగంగానే ఈ రెండున్నర సంవత్సరాల తరవాత దాదాపు రెండు, మూడు పుస్తకాలను విద్యా శాఖ మంత్రి సురేష్‌గారు విడుదల చేశారు. స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాల తరవాత ప్రపంచం చాలా మారింది. మనం 1950లో లేము,

1970లో లేము, 1985వరకు చదివితే చాలు ఉద్యోగం వచ్చేది. కానీ 1985 తరవాత ఇప్పటివరకూ పెను మార్పులొచ్చాయి. 1990తరవాత మనం ఇంటర్నెట్ యుగంలోకి ఎప్పుడైతే ఎంటర్ అయ్యామో ఈ రోజు వరకూ ప్రతి సంవత్సరం మల్టిపుల్ టైమ్స్ చేంజ్ అవుతూ వచ్చింది. ఇప్పుడు మనం 2021లో ఉన్నాము. 2021లో దానిని అర్థం చేసుకుని దాంట్లో సంస్కరణలు తీసుకొచ్చే వ్యక్తి మనకు అవసరం. ఈ రోజు 74 సంవత్సరాల తరవాత ఏవైతే పెను మార్పులు మనం చూస్తున్నామో, గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు ప్రతి ఒక్కటీ ఆలోచించి he is for this State and he is for his word. He is the correct person. The education needs a dire change. ఆ సిట్యుయేషన్‌లో ఉన్నాం. ఆ సిట్యుయేషన్‌లో we have got the right person, right reformer. ఇది ఏ ఒక్క ప్రభుత్వంతో, ఏ ఒక్క వ్యక్తితో పోల్చేది కాదు. He is one of his kind and this change is one of its kinds. One by one each and every item మనం ఒకసారి తీసుకుంటే, సంక్షేమంలో మనకు అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా కానుక. ప్రతి ఒక్కటీ చాలా లోతుగా ఆలోచించి ఈ సంక్షేమ కార్యక్రమాలన్నీ ముందుకు తీసుకొచ్చారు. ఇప్పుడు తల్లిదండ్రులు తమ పిల్లలను స్కూల్‌కు పంపించి, వాళ్ల చదువులు మరియు వారి భవిష్యత్తును పూర్తిగా ముఖ్యమంత్రిగారు చూసుకుంటున్నారనే ఆలోచనతో పిల్లలను ఆనందంతో స్కూల్‌కు పంపిస్తున్నారు. ఇవన్నీ చాలా ముఖ్యమైనవి.

వీటిలో ముఖ్యంగా మనకు విద్యా దీవెన అనే పదం వినగానే మనకు ఫీజు రీయింబర్స్‌మెంట్ గుర్తు వస్తుంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ గుర్తుకు రాగానే మనకు దివంగత నేత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు గుర్తుకొస్తారు. ఆయన మొదలుపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను పూర్తిగా మార్చేసింది. గతంలో ఏ కొద్ది మందికి మాత్రమే సీట్లు వచ్చేవి. మిగతా సీట్లన్నీ మేనేజ్‌మెంట్ కోటాలో ధనికులకు మాత్రమే పూర్తిగా అందుబాటులో ఉండేవి. ఒకసారి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం వచ్చిన తరవాత చాలా కుటుంబాలు ట్రాన్స్‌ఫార్మ్ అయి, ఎంతోమంది జీవితాలు మారాయి. దాదాపు 2008 నుంచి 2021వరకు ప్రపంచం మొత్తం ఎన్నో దేశాల్లో, రాష్ట్రాల్లో పనిచేస్తున్నారో వారందర్నీ వైఎస్సార్ ఫ్రూట్స్ అనాలి. ఈ మంచి పథకాన్ని ప్రవేశపెట్టిన రాజశేఖరరెడ్డిగారికి పాదాభివందనం. దానితోపాటు మౌలిక వసతులు, ప్రతి ఒక్క సంక్షేమ పథకం గురించి గౌరవ విద్యా శాఖ మంత్రి వివరించారు. ఈ సంక్షేమ పథకాలు చాలా ముఖ్యమైనవి. వీటితోపాటు మౌలిక వసతులు అయిన నాడు-నేడు ద్వారా దాదాపు 45,000 పాఠశాలలను మూడు సంవత్సరాల్లో సంవత్సరానికి 15,000చొప్పున అభివృద్ధి చేస్తామని చెప్పడం వేరు, అభివృద్ధి చేసి చూపించడం వేరు. ఆల్‌రెడీ 15,000స్కూల్స్ డెవలప్ అయ్యాయి. ఇంకో 15,000స్కూల్స్ డెవలప్ అవుతున్నాయి. వచ్చే సంవత్సరం మరో 15,000 స్కూల్స్ డెవలప్ అవుతాయి. Definite period.. ఈ definite period చాలా చాలా ముఖ్యం. ఎందుకంటే ప్రతి ఒక్కరూ ఆ డెఫినిట్ పీరియడ్ కోసమే చూస్తుంటారు. ఎంత కాలమో కాదు ఇప్పుడు అయిపోతున్నాయి. స్కూల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మారడం

పిల్లలకు చాలా అవసరం. ఇంతకుమునుపు చాలామంది అప్పులు చేసి మరీ తమ పిల్లలను ప్రైవేటు స్కూల్స్‌కు పంపించేవారు. కానీ ఈ రోజు చూస్తే ప్రభుత్వ పాఠశాలలు పట్టడం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో సీటు కావాలని మరీ రికమెండ్ చేసుకుని వెళ్తున్నారు. ఇంత పెను మార్పు తీసుకొచ్చిన గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు. నాడు–నేడు కార్యక్రమం ద్వారా స్కూల్స్‌తో పాటు డిగ్రీ కళాశాలలు కూడా మారుతున్నాయి.

హెల్త్ డిపార్ట్‌మెంట్: మెడికల్ కాలేజీలు దాదాపు 16 శాంక్షన్ అయ్యాయి. మార్కాపురం నియోజకవర్గంలో కూడా మెడికల్ కాలేజ్ శాంక్షన్ చేసినందుకు ముఖ్యమంత్రిగారికి ప్రత్యేక ధన్యవాదాలు.

వైఎస్సార్ కంటి వెలుగు: దీని గురించి గత రెండు మూడు రోజుల నుంచి సుదీర్ఘంగా ఎన్నో విధాలుగా చర్చించాము.

స్కిల్ యూనివర్సిటీ: ప్రస్తుతమున్న సిట్యుయేషన్‌లో చాలామంది గ్రాడ్యుయేట్స్ బయటకు వస్తున్నారు. వీళ్లందరికీ స్కిల్ డెవలప్‌మెంట్ అవసరం. ఒకసారి వాళ్లు సరైన మార్గంలో స్కిల్‌ను అక్వయిర్ చేసుకోగలిగితే మంచి మంచి జాబ్స్ వస్తాయి. దీనికోసం ప్రతి జిల్లాలో స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసే దిశలో అడుగులు ముందుకు వేస్తున్నాం. స్కిల్ యూనివర్సిటీని పెట్టి గ్రాడ్యుయేట్స్ అందరినీ స్కిల్ ట్రైనింగ్ దిశగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ బేసిక్ ప్రోబ్లం స్కూల్ ఎడ్యుకేషన్‌లో ఉంది. స్కూల్ ఎడ్యుకేషనే చేంజ్ చేసి ఎడ్యుకేషన్‌లో సంస్కరణలు రావాలి.

స్కూల్ ఎడ్యుకేషన్‌లో ఎన్నో మార్పులు తీసుకురావాలనే ఆలోచనతో నేడు ఇంగ్లీషు మీడియంను ప్రవేశపెట్టారు. డిగ్రీ, ఇంజనీరింగ్, మాస్టర్ డిగ్రీ చేసిన తరవాత ఎన్నో విధాలుగా వారు చదువుకున్న చదువును ఎక్స్‌ప్రెస్ చేయలేకపోతున్నారు. ఆ చదువుకున్న చదువును ఎక్స్‌ప్రెస్ చేసేందుకు స్కూల్ ఎడ్యుకేషన్‌లోనే ఆరవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఇంగ్లీషు మీడియాన్ని ఎస్టాబ్లిష్ చేసి చిన్నగా సీబీఎస్ఈ సిలబస్‌ను ముందుకు తీసుకువెళ్లాలి. ఎందుకంటే ఇంటర్మీడియట్ తరవాత నీట్, ఐఐటి, జెఈఈ మెయిన్స్ ఇవన్నీ రాయడానికి సీబీఎస్ఈ చాలా అవసరం. అందుకోసమే చిన్నగా సీబీఎస్ఈకు మూవ్ అవుతున్నాము. (బెల్) వాటితోపాటు 6 levels of schools గురించి ఆల్‌రెడీ వివరించడం జరిగింది.

మ.3.50

దీనితోపాటు కీలకమైన అంశమేమంటే పిల్లలకు ఎనిమిదవ సంవత్సరం నుంచి additional help teachers అవసరం. దానికిగాను third standard నుంచి high schools కు move చేస్తున్నారు. ప్రతి సబ్జెక్ట్‌కు additional help అవసరం. చాలా లోతుగా ఆలోచన చేసి classification of schools చేయడం జరిగింది. ఎనిమిదవ సంవత్సరం నుంచి పిల్లలకు ఏకాగ్రత అవసరం. నేను ప్రతి రెండు

వారాలకు ఒకసారి స్కూల్‌కు వెళ్లి విద్యార్థులతో మాట్లాడి సెషన్ తీసుకుంటాను. విద్యార్థులు చాలా ఆనందంగా ఉన్నారు.

పిల్లలకు సరైన విద్య ఇవ్వగలిగితే అది మంచి విత్తనం. ఆ విత్తనం మంచి పువ్వుగా, పండుగా మార్పు కావాలంటే పది నుంచి పదిహేను సంవత్సరాలు పడుతుంది. మనందరికీ పిల్లలున్నారు, ఐదో సంవత్సరం నుంచి ఇరవై ఐదు సంవత్సరాల వరకు మంచి భవిష్యత్ ఉండాలని పిల్లలను చదివించుకుంటాం. మన ఇంట్లో పిల్లల విద్యాభ్యాసం కోసం ఇరవై సంవత్సరాలు వేచి చూస్తున్నాం. విద్యా సంస్కరణలు ఏవైతే ఉన్నాయో fruit and flower గా మారడానికి కనీసం పది నుంచి పదిహేను సంవత్సరాలు పడుతుంది.

ఉపాధి గురించి మాట్లాడాలంటే ప్రభుత్వ రంగంలో ఇప్పటికే గ్రామ సచివాలయ, వాలంటీర్లతో కలిపి ఆరు, ఏడు లక్షల మందికి జాబ్స్ ఇచ్చాం. ఉపాధికి మౌలిక సదుపాయాలు చాలా అవసరం. మనకు అందుబాటులో ఉన్న వనరులు ఉపయోగించుకునే విధంగా ఆలోచన చేసి ముందుకు పోవాల్సిన అవసరం ఉంది. మన రాష్ట్రానికి కోస్తాతీర ప్రాంతం ఎక్కువగా ఉంది. దానిని దృష్టిలో పెట్టుకొని fishing harbours, ports గురించి ముఖ్యమంత్రి గారు ఆలోచన చేసి ముందుకు వెళ్లారు. ఇందులో ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షల సంఖ్యలో జాబ్స్ ఉంటాయి. ఇందులో యువత ఉపాధి కోసం మన ప్రభుత్వం ఏ విధంగా అడుగులు ముందుకు వేస్తుందో ఆలోచన చేయాల్సి ఉంది.

ఉన్న పెట్టుబడిని సరైన పద్ధతిలో, సరైన ప్లేస్‌లో పెట్టాలి, గాలిలో మేడలు కట్టరాదు. మన రాష్ట్రానికి ఉన్న సహజ వనరులు, అందుబాటులో ఉన్న నగరాలను దృష్టిలో పెట్టుకొని పెట్టుబడి పెట్టాలి. మన రాష్ట్రానికి విశాఖపట్నం ఉంది, అక్కడ Electronics, IT companies ఉన్నాయి. ఆ ప్రాంతానికి కొద్దిగా సమయం, పెట్టుబడి కేటాయించగలిగితే ఉపాధిని చాలా పెంచుకోగల అవకాశాలు ఉన్నాయి. కనుక విశాఖపట్నంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

మార్కాపూర్ నియోజక వర్గానికి ఏమి కావాలని ముఖ్యమంత్రి గారు అడిగితే, రెండు, మూడు లక్షల కోట్ల రూపాయలు మార్కాపూర్‌కే కావాలని అడుగుతాను. విశ్వ విద్యాలయాలన్నీ, పరిశ్రమలన్నీ మార్కాపూర్‌కే కావాలని అడుగుతాను. కాకపోతే ఇందాక ముఖ్యమంత్రి గారు చెప్పిన విధంగా రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబం, ప్రతి ఇల్లు నాకు ముఖ్యమే, ప్రతి ఒక్కరూ బాగుపడాలని చెప్పారు. దానికి గాను ప్రతి జిల్లా బాగు పడాలి, పదమూడు జిల్లాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నాను.

విద్య, ఉపాధి రంగాల్లో మా ప్రభుత్వం ప్రాపర్ ట్రాక్‌లో ఉంది. తల్లిదండ్రులందరూ చాలా దీర్ఘంగా ఆలోచన చేయాలి. మన పిల్లల గురించి ముఖ్యమంత్రి గారు ఎన్నో ఆలోచనలు చేసి, ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి వారికి చదువు నుంచి ఉద్యోగం దాకా ఒక మంచి మార్గాన్ని వేయాలని చూస్తున్నారు. ఆ మార్గంలో మనం ప్రయాణించాలి. తల్లిదండ్రులందరూ, రాష్ట్ర ప్రజలందరూ జగనన్న ఏ

దారిలోనే నడిస్తే మేము ఆ దారిలో పూర్తిగా నడుస్తాం, మీతోపాటు మేమున్నాం, మా పిల్లల్ని చదువు నుంచి ఉద్యోగం వరకు తీసుకువెళ్లే బాధ్యత మీకు ఇస్తున్నాం, అంత వరకు మీకు తోడుగా ఉంటామని ప్రతి ఒక్కరూ వాగ్దానం చేయాలని కోరుతున్నాను.

Education to Development - A proper road has to be laid from education to employment, ఈ మార్గాన్ని క్రియేట్ చేసి, డిజైన్ చేసి ముందుకు తీసుకువెళుతున్న సంస్కరణకర్త, ఈ రాష్ట్రాన్ని పూర్తిగా మార్చేసిన మన ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బియ్యపు మధుసూదన్ రెడ్డి (SRI BIYYAPU MADHUSUDHAN REDDY)(శ్రీకాళహస్తి): నమస్కారాలు అధ్యక్షా, కుప్పంలో 2016-17లో 14,280 మంది బడిలో చేరారు. 2017-18లో తొమ్మిది శాతం తగ్గింది, 2018-19లో 0.6 శాతం తగ్గింది. అదే జగనన్న ప్రభుత్వం వచ్చిన తరవాత 2020-21లో 4.6 శాతం పిల్లలు స్కూల్స్‌లో చేరారు. 2021-22లో 7.98 శాతం పిల్లలు బడుల్లో చేరారు. పిల్లలు ఎక్కువగా ప్రభుత్వ బడుల్లో చేరడం కుప్పం నుంచి ప్రారంభమైంది. ఎందుకంటే నలభై సంవత్సరాలు ఇండస్ట్రీ అని చంద్రబాబు నాయుడు గారు అంటుంటారు. సొంత నియోజకవర్గంలో స్కూల్స్ కూడా కట్టించుకోలేదు. అందుకే కుప్పం జనాలు మొన్న ఎన్నికల్లో కూడా పసుపు-కుంకుమ పూసి పంపించారు.

ఈనాడు ప్రతి ఒక్కరికీ ఇంటర్‌నెట్ సౌకర్యం ఉంది, అన్ని వస్తువులు నెట్‌లో నుంచే తెచ్చుకుంటున్నారు. కానీ జగనన్న క్వాలిటీ సీఎంలా కూర్చొనే బల్లలు, షూస్, బెల్టు, బ్యాగ్ ప్రతి వస్తువును చెక్ చేస్తూ విద్యార్థులకు కావలసినవన్నీ ఇస్తున్నారు.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఒకప్పుడు గ్రామాల్లో పిల్లలు కాన్వెంట్‌కు వెళుతున్నారంటే పక్క పిల్లవాళ్లు చాలా బాధ పడేవారు, ఫీల్ అయి చదివేవారు. కాన్వెంట్‌కు వెళుతున్న పిల్లల డ్రెస్, షూ, బ్యాగ్ బాగుందని బాధ పడేవారు. మేమంతా గ్రామాల నుంచి వచ్చాం, ఆ విషయాలు మాకు తెలుసు.

ఇప్పుడు ప్రైవేట్ స్కూల్స్ కన్నా ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే పిల్లలు బాగున్నారు, అందంగా తయారవుతున్నారు. దానివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ మంది పిల్లలు చేరడం జరుగుతోంది. ప్రైవేట్ స్కూల్స్‌లో గ్రౌండ్, గాలి వెలుతురు ఉండదు, ఏదో పిల్లలను బలవంతంగా తోసేసి చదివించినట్లుగా ఉంటుంది. కానీ ప్రభుత్వ పాఠశాలల్లో మంచి వాతావరణం, గ్రౌండ్, పాఠశాల భవనాలు కలర్‌ఫుల్‌గా ఉన్నాయి, ఇప్పుడే మంత్రి గారు నాడు-నేడు కార్యక్రమం అని స్కూల్స్ ఫోటోలు చూపించారు. బ్లాక్ అండ్ వైట్ సినిమాకు, కలర్ సినిమాకు ఉన్నంత తేడా ఉంది. ఈనాడు రాష్ట్రంలో పిల్లలందరూ ఆనందంగా ఉన్నారు.

(సభలో నవ్వులు)

నేను చదివే రోజుల్లో స్కూల్స్‌లో బాత్రూములు ఉండేవి కావు, అబ్బాయిలు చెట్ల కింద పోయి పోసేసి వచ్చే వాళ్లు. అమ్మాయిలు మాత్రం ఉదయం స్కూల్‌కు వస్తే సాయంత్రం దాకా చాలా ఇబ్బంది, బాధ పడేవారు. దాని వల్ల కొందరికి జబ్బులు కూడా వచ్చేవి. ఈనాడు బాత్రూములు గానీ, ఏ ఇతర సదుపాయాలు గానీ సరిగా లేకుంటే ఫోటో తీసి డిపార్ట్‌మెంట్‌కు ప్రతిరోజూ పంపుతున్నారు. సాధారణంగా ఫైవ్ స్టార్ హోటల్స్‌ల్లో ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం బాత్రూములను చెక్ చేస్తుంటారు.

స్కూల్స్‌ల్లో బాత్రూముల విషయంలో ఎంత పరిశుభ్రంగా నిర్వహిస్తున్నారన్న విషయంలో దేశం మొత్తం మన రాష్ట్రం వైపు చూస్తోంది. ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే విద్య అనేది దొంగతనం చేసే వస్తువు కాదు, విద్య అనేది సొంతం. ఒకరికి విద్య నేర్పిస్తే కనీసం పది, పదిహేను కుటుంబాలు బాగుపడతాయి. కనుక నాడు–నేడు అనేది మంచి కార్యక్రమం.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్య చాలా బాగుందని, నాడు–నేడు కార్యక్రమం కూడా బాగుందని దేశ రాజధాని Delhi, Deputy Chief Minister Manish Sisodia గారు మెచ్చుకున్నారు. పక్క రాష్ట్రాలు కూడా మెచ్చుకుంటున్నాయి. కానీ చంద్రబాబు నాయుడు గారికి ఎందుకో అసలు.... ఆయన గురించి మాట్లాడితే నాకు కేటాయించిన సమయం కూడా అయిపోతుంది. ఆయన ఏదో ఒక సాకు పెట్టి.. ఎలా అంటే తెల్లారితే బిడ్డ ఏదో ఒక సాకు పెట్టి ఏడుస్తుంటాడు, ఏమీ లేకపోయినా అది చూసి తల్లిదండ్రులు కూడా ఏడుస్తారు. ఆ విధంగా చంద్రబాబు నాయుడు గారు ఏమీ లేకపోయినా ఏదో ఒకటి మనసులో పెట్టుకొని ఓడిపోయాం అనే ఉద్దేశం మనసులో పెట్టుకొని సభ నుంచి పారిపోయారు. జగనన్న పాలన చూసి ఆయన తట్టుకోలేక పోయాడు. గతంలో ఉన్న నాయకుల లాగా అనుకున్నారు కానీ జగనన్న శైలి వేరు. జగనన్న ఏమి చేసినా క్వాలిటీగా, ప్రజల కోసం చేస్తారు. రాష్ట్ర ప్రజలందరూ ఎంతో ఆనందంగా ఉన్నారు.

కాళహస్తిలో వర్షాల వల్ల బ్రిడ్జి పారింది, ఎన్నో వందల సంవత్సరాల ముందు అలా పారిందని అంటున్నారు. ఏరులో అక్రమాలు జరిగి ఆ ఏరు చాలా చిన్నగా అయిపోయింది. మొన్న వర్షాలు రావడంతో మూడింతలు ఏరు పెరిగింది. సర్వం దేవుడే చేస్తున్నాడేమో అని అనిపించింది. గతంలో ఏరును ఆక్రమించారు. కానీ దేవుడి దయ వల్ల, జగనన్న పుణ్యాన వరదలు వచ్చినా చావులు లేవు. మా జిల్లాలో దేవుడి దయ వల్ల అధికారులు ఆఫీసులకు ముందుగా వచ్చి వరదల గురించి ముందుగా చెప్పడం వల్ల ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఎందుకంటే కాళహస్తిలో చిన్న వరద వచ్చినా ముగ్గురు, నలుగురు చనిపోతారు. కాళహస్తిలో నది చివరగా ఉంది కనుక దానిలో అన్ని ఏరులు పారుతాయి.

సా.4.00

నదికి మేము చివరలో ఉంటాం మాకు ఎక్కువగా వరదలు వచ్చి అన్నీ కొట్టుకు పోయాయి కానీ ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. అందుకు సంతోషం. బాధిత కుటుంబాలకు డబ్బులు ఇచ్చాం. చంద్రబాబునాయుడు గారు చిత్తూరు జిల్లా పాపానాయుడు పేటలో మీటింగ్ పెట్టారు. వరద బాధితుల కష్టాల గురించి అడిగి ఓదార్చాలి, లేకపోతే పరిహారం అందిందో లేదో తెలుసుకోవాలి గానీ అక్కడ ప్రభుత్వాన్ని తిట్టే కార్యక్రమం పెట్టారు. చంద్రబాబునాయుడుగారు రోజూ తిడుతూనే ఉన్నారు. ఆయన రోజు ఏడవడం అది ప్రజలకు సీరియల్‌గా మారింది. అందుకు ప్రజలు కూడా రివర్స్ అయ్యారు.

మన రాష్ట్రంలో ఉండే సిఎస్ఆర్ నిధులను దుర్వినియోగం చేస్తున్నారు. సిఎస్ఆర్ నిధులను నాడు–నేడు పనుల కింద వాడుకోగలిగితే చాలా ఉపయోగకరంగా ఉంటుంది. సిఎస్ఆర్ నిధులు 2శాతం ఉంటాయి. మన రాష్ట్రంలో శ్రీసిటీ ఉన్నప్పటికి చాలా కంపెనీలు మద్రాసు రాష్ట్ర పరిధిలో ఉన్నాయి కాబట్టి పన్నులన్నీ మద్రాసు రాష్ట్రానికి వెళుతున్నాయి. జగనన్న వేసిన ఇంగ్లీషు మీడియం విత్తనం ద్వారా రాబోయే రోజుల్లో పది, ఇరవై సంవత్సరాలలో చైనా దేశస్తుల వలే మన రాష్ట్రంలో కూడా ప్రజలు వస్తువులు తయారు చేసే స్థాయికి ఎదుగుతారు. మన రాష్ట్రంలో విద్యార్థులు ఇంగ్లీషు భాషలో వెనుకబడి ఉన్నారు. చైనాలో దాదాపు లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఇంగ్లీషు నేర్పించడం వలన అన్నింటిలో చైనా ముందుంది. దేశంలో, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో పిల్లలను ఇంగ్లీషు మీడియంలో చదివించాలని మీ అందరినీ రిక్వెస్టు చేస్తున్నాను. ఇంగ్లీషు మీడియం చాలా ముఖ్యం. Five star, six star hotels కి వెళ్లినప్పుడు అక్కడ బాత్‌రూం డోర్ పైన ఇంగ్లీషులో రాసి ఉంటుంది. ఇంగ్లీషు చాలా ముఖ్యం. చిన్నప్పటి నుంచి లంగాలు, లుంగీలు వాడతాం. ఇప్పుడు జీన్స్ పాంట్లు వచ్చాయి అవి కూడా వాడుతున్నాం. అయినా లుంగీ, ప్యాంటు రెండూ అవసరం. కాబట్టి మాతృభాష అయిన తెలుగు, ఇంగ్లీషు రెండూ అవసరం.

(అధికార పక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేశారు)

తల్లి లాంటి తెలుగు అవసరం, తెలుగు లాంటి అమ్మ కావాలి. అదే విధంగా ఇంగ్లీషు లాంటి భార్యనూ చూడాలి, అమ్మనూ చూడాలి. శాసనసభలో ప్రశ్నను తెలుగులో అడిగితే తెలుగులో సమాధానం చెబుతున్నారు. కానీ న్యాయస్థానాల్లో ఇంగ్లీషులో చెబుతారు. టైపు కూడా ఇంగ్లీషులోనే చేస్తారు. ఇంగ్లీషు రాకపోతే ఎలా? స్కూల్ పిల్లలు ఇంగ్లీషులో చదవకపోతే ఎలా? కమలా హారిస్ గారు తమిళనాడులో పుట్టి ఇంగ్లీషు నేర్చుకొని అమెరికాకు వెళ్లి వైస్ ప్రెసిడెంట్‌గా పని చేస్తున్నారు. వారిని గూర్చి బీబీసీ ఛానల్‌లో కూడా చూపించారు. చంద్రబాబునాయుడుగారికి ఇంగ్లీషు మీడియం చాలా ముఖ్యమని తెలియజేస్తున్నాను.

సిఎస్ఆర్ ఫండ్స్‌ని దుర్వినియోగం చేస్తున్నారు. సిఎస్ఆర్ ఫండ్స్‌ని సపరేట్‌గా తీసుకుంటే బాగుంటుంది. ఈరోజు మనల్ని చూసి మన పక్క రాష్ట్రాలు కూడా నాడు-నేడుని ప్రారంభిస్తున్నాయి. మన రాష్ట్రాన్ని చూసి నేర్చుకుంటున్నారు. చంద్రబాబునాయుడుగారు జనాల్లో సానుభూతి కోసం ప్రయత్నిస్తున్నారు. నాకు సానుభూతి చూపించడం రాదు. నన్ను చూస్తే ఎవరూ సింపతీగా ఫీల్ కారు. నేను ఒరిజనల్‌గానే ఉంటాను. చంద్రబాబునాయుడుగారికి సానుభూతి రావాలని కోరుకుంటున్నారు. ప్రజల్లో సానుభూతి లేనందు వలన గతంలో ఓడిపోయారు. ఇప్పుడు కూడా సింపతీ కోసం యాక్షన్ చేశారు. సానుభూతి ఎప్పుడూ పనిచేయదు. ఏ నాయకుడికైనా రియాల్టీ ఉండాలి. ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ అర్థం చేసుకున్నారు కాబట్టి మన జగనన్న చల్లగా ఉండాలని, ఎన్ని కష్టాలు ఉన్నా జగనన్న ఒక బటన్ నొక్కితే, కరోనాలో కూడా, కొన్ని కోట్ల మంది ప్రజలు భోజనాలు చేశారు. మన పక్క రాష్ట్రాలు కూడా మెచ్చుకుంటున్నాయి. "మీ జగన్ సర్ ఎట్లా చేస్తున్నారో అర్థం కావడం లేదని, ఆటో వాళ్ల దగ్గర నుంచి ప్రతి ఒక్కరికి పథకాలు అందుతున్నాయని" అంటున్నారు.

గ్రీకులో ఒక సామెత ఉంది. మూడవ శతాబ్దంలో గ్రీకులు సంక్షేమ పథకాల గురించి అనుకునేవారు. అది మన దేశంలో జగనన్న చేయడం చాలా సంతోషం. మీరు తెలుసుకోవాలంటే గూగుల్ ఓపెన్ చేసి చెక్ చేయండి. ఆరోజు సంక్షేమ పథకాల గురించి గ్రీకులు ఆలోచించారు. గ్రీకుల తరవాత దేశంలో సంక్షేమ పథకాల గురించి ఆలోచించింది ఒక్క జగనన్న మాత్రమే అని తెలియజేస్తున్నాను. నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేశారు)

(జై జగన్, జై జై జగన్)

శ్రీ వై. ఎస్. జగన్మోహన్‌రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY) ఃఅధ్యక్షా, ఎడ్యుకేషన్ రంగంలో గడచిన రెండున్నర సంవత్సరాలలో మన పిల్లల చదువుల కోసం అడుగులు ఏవిధంగా పడ్డాయి, మార్పు ఏ రకంగా తీసుకురాగలిగామన్న అంశాల మీద చర్చ జరుగుతోంది. ఈ రోజు బడిలో ఉన్న ప్రతి పాప, బాబు, ప్రతి ఒక్కరూ ప్రీ-ప్రైమరీ నుంచి డిగ్రీ వరకు ఒక హక్కుగా చదువుకునే వాతావరణం రాష్ట్రంలో కల్పిస్తున్నామని సగర్వంగా తెలియజేస్తున్నాను.

ఈ తరం, వచ్చే తరంలో పిల్లలు పోటీ ప్రపంచంలో నిలబడి, ఎదిగేందుకు అవసరమైన వాతావరణాన్ని ఈ రోజు విద్యారంగంలో నెలకొల్పడానికి అడుగులు వేస్తున్నాం. ఒకటవ తరగతి చదువుతున్న పాప లేదా బాబు ఇరవై ఏళ్ల తరవాత అప్పటి ప్రపంచంలో నిలబడడానికి కావాల్సిన చదువులు మనం ఇవ్వలేకపోతే వాళ్ల పరిస్థితి ఏమిటని ఆలోచన చేయాల్సిన అవసరముంది.

ప్రపంచంలో ఎలాంటి పోటీ నైనా తట్టుకుని నిలబడే విధంగా వారికి చదువులు చెప్పించాలి. మనం రేపు, ఎల్లుండి, ఒక సంవత్సరం గురించి మాట్లాడటం లేదు. ఈ రోజు మనం వేసే బీజం ఒకటవ తరగతి పిల్లాడు నుంచి ఇరవై ఏళ్ల తరవాత పోటీ ప్రపంచంలో తట్టుకొని నిలబడతాడా అన్న ఆలోచన చేయకపోతే వాళ్ల జీవితాలు ఎప్పటికీ బాగుపడవు. అందుకోసం రైట్ టు ఎడ్యుకేషన్ మాత్రమే కాదు రైట్ టు ఇంగ్లీషు మీడియం ఎడ్యుకేషన్‌ను ఈ రోజు రాష్ట్రంలో అమలు చేస్తున్నాం. ఈ రైట్ టు ఇంగ్లీషు మీడియం ఎడ్యుకేషన్ ఉండాలని పాలకులు తీసుకున్న నిర్ణయం కాదు. ఆశ్చర్యమేమిటంటే, విద్యా శాఖ ద్వారా ప్రతి తల్లిని మీ పిల్లలకు ఏ మీడియం చదువులు కావాలని వారిని అడిగిన పిమ్మట, 96శాతం మంది తల్లలు వారి పిల్లలకు ఇంగ్లీషు మీడియంలో చదువులు చెప్పించమని కోరారు. వారి సమ్మతితో వారి సంతకాలు చేసిన కాపీలు లారీ నిండా ఉన్నాయి.

సా.4.10

రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 నుంచి 32 వరకు ప్రతి ఒక్కరికి లభించే ప్రాథమిక హక్కుల వివరణ గురించి ఉంది. అందులో ప్రత్యేకించి వెనుకబడిన కులాలు, వర్గాల వారిని సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన వెనుకుబాటుతనం నుంచి బయటికి తీసుకువచ్చేందుకు ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేసుకోవచ్చని ఉంది. ఈ రోజు దేశమంతా ఇంగ్లీషు మీడియం వైపు వెళ్తోంది. ప్రైవేట్ స్కూల్స్ అన్నీ ఇంగ్లీషు మీడియం వైపు వెళ్తున్నాయి. డబ్బులున్న ప్రతి ఒక్కరు వారి పిల్లలను ప్రైవేట్ స్కూల్స్‌లో చేర్పించి ఇంగ్లీషు మీడియం చదివిస్తున్నారు. మన రాష్ట్రంలో గవర్నమెంట్ స్కూల్స్ ఏ మాత్రం రూపం మార్చుకున్నా, అంటరానితనం వల్ల ఇంగ్లీషు మీడియంను పక్కన పెట్టి కేవలం తెలుగు మీడియంలోనే ఇంతకాలం బోధిస్తూ వచ్చాం. మన స్కూల్స్‌లో ఎంతసేపు ఇంగ్లీషు భాష నేర్చుకోకూడదు, అణిగిమణిగి ఉండాలన్న ఒక దిక్కుమాలిన ఆలోచనలతో, అణగదొక్కబడిన పరిస్థితులలో మన పిల్లలు చదవడం చూస్తున్నాం. మనం రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయం దిశగా అడుగులు వేశాం. ఆ అడుగులతోపాటు విద్యా పరంగా సామాజిక న్యాయం చెయ్యడానికి గ్రామంలో ఉన్న మొత్తం బడులన్నింటినీ రీస్ట్రక్చర్ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. విద్యా వ్యవస్థ నిర్మాణంలో అవసరమైన మార్పులన్నింటినీ పూర్తిగా గ్రామ స్థాయి నుంచి తీసుకురావడం మొదలు పెట్టాం. అందులో భాగంగా ఈ రోజు 57,000 స్కూల్స్‌ని ఆరు కేటగిరీల స్కూల్స్‌గా మార్పు చేయడం జరిగింది. పిల్లలు అంగన్‌వాడీ స్కూల్స్ నుంచి ఇంగ్లీషు మీడియం వైపు అడుగులు వేయించే కార్యక్రమం జరగాలి. పిల్లలకు ఆరేళ్ల వయసు వచ్చే లోపే 85శాతం మెదడు వృద్ధి చెందుతుందని మన స్టడీలు చెబుతున్నాయి. కాబట్టి అంగన్‌వాడీ స్థాయి నుంచే పిల్లలను ఇంగ్లీషు మీడియం వైపు అడుగులు వేయించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఇందులో భాగంగా ఈ రోజు మొత్తం అంగన్ వాడీ స్కూల్స్‌ని ప్రీప్రైమరీ స్కూల్స్ కింద మార్పు చేసే కార్యక్రమం చేస్తున్నాం. స్కూల్స్‌తో అనుసంధానం చేసే కార్యక్రమం కూడా చేస్తున్నాం. ఇందులో భాగంగా స్కూల్స్ అన్నీ పూర్తిగా గ్రాస్‌రూట్ లెవెల్ నుంచి గ్రామ స్థాయి నుంచి క్లాసిఫికేషన్స్ కూడా మార్చాం. ఇక మీదట శాటిలైట్ ఫౌండేషన్ స్కూల్స్ మొట్టమొదట కేటగిరీలో ఉంటాయి. It is PP1, PP2. గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ స్కూల్స్

శాటిలైట్ ఫౌండేషన్ స్కూల్స్ కింద ఆవిర్భావం చెందుతాయి. ఇక్కడ పిపి–1, పిపి–2 చదువులు చెబుతారు. ఈ శాటిలైట్ ఫౌండేషన్ స్కూల్స్ ఫౌండేషన్ స్కూల్స్‌తో అనుసంధానం అయి ఉంటాయి.

రెండవ కేటగిరి ఫౌండేషన్ స్కూల్స్. ఈ ఫౌండేషన్ స్కూల్స్‌లో పిపి–1 నుంచి రెండవ తరగతి వరకు క్రోడీకృతమై ఉంటాయి.

మూడవ కేటగిరి ఫౌండేషన్ ప్లస్ స్కూల్స్. వీటిలో పిపి–1 నుంచి ఐదవ తరగతి వరకు అంతా ఒకే చోట ఉండడం జరుగుతుంది.

తరువాత ప్రీ హైస్కూల్స్. వీటిలో మూడవ తరగతి నుంచి ఏడు లేదా ఎనిమిదవ తరగతి వరకు ఒకే చోట చదువులు చెప్పడం జరగుతుంది.

తరువాత హైస్కూల్స్, మూడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఒకేచోట చదువులు చెబుతారు.

హైస్కూల్ ప్లస్ అని ఆరవ కేటగిరీని కూడా తీసుకువచ్చాం. మూడవ తరగతి నుంచి పన్నెండవ తరగతి వరకు ఒకే చోట ఉంటాయి. ఇవన్నీ ఎందుకు చెయ్యాల్సి వస్తోందంటే పిల్లలకు సమర్థవంతమైన చదువు చెప్పించడానికి స్టూడెంట్, టీచర్ రేషియో మెయిన్‌టెయిన్ కావాలి. స్కూల్స్ అన్నీ ఇంగ్లీషు మీడియం స్కూల్స్‌గా రూపాంతరం చెందుతున్నాయి. సిబిఎస్ఈ సిలబస్‌ను తీసుకువస్తున్నాం. మూడవ తరగతి నుంచి ప్రతి సబ్జెక్ట్‌కు ఒక ప్రత్యేక టీచర్ ఉండేట్టుగా మార్పుకు శ్రీకారం చుడుతున్నాం. ఒకటి, రెండవ తరగతుల్లో ఇరవై మంది పిల్లలకు ఒక టీచర్. ఇరవై మంది పిల్లలు దాటితే రెండవ టీచర్ ఉండేట్టుగా మార్పులు తీసుకువస్తున్నాం. ఇవన్నీ కూడా పిల్లలు ఇంకా బాగా చదవగలగాలి, పోటీ ప్రపంచంలో మన పిల్లలు నిలబడగలగాలి. ఇరవై సంవత్సరాల తరువాత మన పిల్లాడు మంచి ఉన్నతస్థాయిలో ఉండాలన్న ఆలోచనతో అడుగులు ముందుకు వెయ్యడం జరుగుతోంది.

పిల్లలు చదువుకునేందుకు కావలసిన వాతావరణాన్ని కల్పిస్తూ మొట్టమొదటిసారిగా ఈ గొప్ప యజ్ఞంలో జగనన్న అమ్మ ఒడి ద్వారా తల్లులను కూడా భాగస్వాములను చెయ్యడం జరుగుతోంది. అక్షరాలా 44,50,000 మంది తల్లులకు మేలు జరిగేలా 85,00,000 పిల్లలకు మంచి జరిగేలా తల్లులను మోటివేట్ చేస్తూ పిల్లలను ఒకటి నుంచి పన్నెండవ తరగతి వరకు చదివిస్తున్న ప్రతి పేద తల్లికి సంవత్సరానికి రూ.15,000చొప్పున జగనన్న అమ్మ ఒడి పథకాన్ని అందిస్తున్నాం. ఈ జగనన్న అమ్మ ఒడి పథకం ద్వారా సంవత్సరానికి రూ.6,500కోట్ల చొప్పున ఈ రెండు సంవత్సరాల కాలంలో అక్షరాలా

రూ.13,023కోట్లు అందించాం. ప్రతీ పిల్లాడికి కచ్చితంగా 75 శాతం హాజరు ఉంటే ఆ తల్లి అమ్మ ఒడి పథకానికి అర్హురాలవుతుందని ఆదేశాలు ఇచ్చాం. ఇందులో భాగంగా ఇప్పటికే రెండు సంవత్సరాలు రూ.6,500కోట్ల చొప్పున రూ.13,023కోట్లు ఇచ్చాం.

సా.4.20

ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెల చివరి వరకు స్కూల్స్ జరుగుతాయి. మే నెలలో పిల్లల హాజరు శాతాన్ని చూసి జూన్‌లో విద్యార్థులు బడికి వచ్చే సమయానికి 'జగనన్న విద్యా కానుక', తల్లులకు 'అమ్మ ఒడి' రెండింటినీ అందించే గొప్ప పథకాలకు శ్రీకారం చుట్టాం.

అధ్యక్షా, పిల్లలను మంచి చదువులు చదివించే పరిస్థితులను తీసుకొచ్చే విధంగా, పిల్లలను, తల్లులను ప్రేరేపించి పిల్లలను బడి బాట పట్టించేందుకు, వారిని బాగా చదివేంచేందుకు 'జగనన్న గోరుముద్ద' అనే పథకాన్ని రూపకల్పన చేశాం. గత ప్రభుత్వ హయంలో ఈ పథకం ఎలా జరిగిందో చూస్తే గతంలో ఎనిమిది నుంచి తొమ్మిది నెలల సరకుల బిల్లులు బకాయిలు ఉండేవి. విద్యార్థులకు తిండి పెట్టే ఆయాలకు ఇచ్చే గౌరవ వేతనం రూ.1,000లు కూడా ఎనిమిది, తొమ్మిది నెలల దాకా ఇవ్వకుండా బకాయిలు పెట్టేవారు. ఇలా ప్రతీదీ బకాయిలు పెడితే క్వాలిటీ అనేది ఎవరైనా ఎలా మానిటర్ చేయగలుగుతారు? నాణ్యత కు ఎలా భరోసా ఇవ్వగలుగుతారు? నాణ్యత గురించి పట్టించుకునే పరిస్థితులు గతంలో ఎప్పుడూ లేవు. గతంలో మధ్యాహ్న భోజన పథకానికి రూ.515 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు, ఈనాడు 'జగనన్న గోరుముద్ద' అనే పథకానికి సంవత్సరానికి రూ.1,600 కోట్లు ఖర్చు అవుతున్నది. ఎక్కడ రూ.515 కోట్లు ఎక్కడ రూ.1,600 కోట్లు అని ఒకసారి గమనించాలని కోరుతున్నాను.

(సభ్యులు హర్షం వ్యక్తం చేశారు)

మార్చిన మెనూ ద్వారా పిల్లలకు వారంలో ప్రతి రోజూ వేరు వేరు ఆహార పదార్థాలతో పిల్లలకు భోజనం పెడుతున్నాం. అన్నం, పప్పుచారు, ఆకుకూర పప్పు, ఎగ్ కర్రీ, పులిహోర, టమోట పప్పు, ఉడికించిన గుడ్డు, కూరగాయల అన్నం, కిచిడీ, చట్నీ, చిక్కీ వంటి ఆహార పదార్థాలతో రోజుకొక మెనూతో 'జగనన్న గోరుముద్ద' అనే పథకం గొప్పగా జరుగుతోంది. దీనివల్ల నాణ్యతతో కూడిన భోజనం, మంచి పౌష్టికాహారం పిల్లలకు అందుతోంది. పిల్లలు కూడా సంతోషంగా బడులకు వస్తున్నారు ఈ పథకాన్ని పర్యవేక్షించేందుకు ఒక యాప్‌ను కూడా అభివృద్ధి చేశాం. ఈ పథకాన్ని సూపర్‌వైజ్ చేసేందుకు హెడ్ మాస్టర్లకు బాధ్యతలను అప్పగించాం. వీటిలో పేరెంట్స్ కమిటీలను కూడా భాగస్వామ్యం చేశాం. నాణ్యతను పరిశీలించేందుకు కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు అక్కడే తింటారు. విద్యాశాఖ కార్యదర్శులు కూడా ఆదర్శప్రాయంగా గోరుముద్ద పథకాన్ని టెస్ట్ చేసి, క్వాలిటీ చెక్ చేసే కార్యక్రమం ప్రతిచోటా జరుగుతున్నది.

అధ్యక్షా, జగనన్న విద్యాకానుక అని ఇంకో కార్యక్రమం కూడా తీసుకొచ్చాం. పిల్లలను బడుల వైపుకు ఆకర్షించేందుకు, పిల్లలకు మంచి విద్యను ఇచ్చేందుకు, తల్లిదండ్రులు పిల్లలకు మంచి చదువులు చెప్పించేందుకు ఇబ్బందిపడే పరిస్థితి రాకుండా చూసేందుకు దీనిద్వారా ప్రభుత్వ స్కూళ్లల్లో ఒకటి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న పిల్లలందరికీ కుట్టుకూలీతో సహా మూడు జతల యూనిఫామ్స్, స్కూలు బ్యాగు, బైలింగ్వల్ టెక్ట్స్ బుక్స్ మొట్ట మొదటిసారిగా గతంలో ఎప్పుడూ ఇవ్వని విధంగా ఒకే పుస్తకంలో తెలుగు, ఇంగ్లీషు రెండూ భాషల్లో బైలింగ్వల్ టెక్ట్స్ బుక్స్, నోట్ బుక్స్, వర్క్‌బుక్స్ ఇవ్వడం జరుగుతోంది. ఇంతకు ముందు వర్క్‌బుక్స్ కూడా ఉండేవి కావు. ఇప్పుడు వర్క్ బుక్స్ బెల్టు, షూస్, సాక్సులు వీటితోబాటు ఇంతకు ముందు నా సోదరుడు సురేష్ చెప్పినట్లుగా ఇంగ్లీషు టు తెలుగు డిక్షనరీ కూడా ప్రతి పిల్లవాడికి ఇచ్చి, ఉచితంగా ప్రతి పిల్లవాడికి నాణ్యతతో కూడిన బ్యాగులో ఇవన్నీ పెట్టి ఇస్తున్నాం.

విద్యా కానుక పేరుతో ఈ రెండు సంవత్సరాల్లో అక్షరాలా రూ.1437 కోట్లు ఖర్చు చేశాం. గోరుముద్ద, విద్యా కానుక, ఇంగ్లీషు మీడియంలో బోధన, సిబిఎస్ఇ సిలబస్ , నాడు-నేడు కార్యక్రమం, ఇంకా మనం చేస్తున్న అమ్మ ఒడి వీటన్నింటి ద్వారా ఒక్కసారి ఎన్‌రోల్‌మెంటు అనేది స్కూళ్లల్లో ఏ విధంగా జరిగిందనేది గమనించినట్లైతే ఈ చర్యలన్నీ తీసుకున్న ఫలితంగా ఒకటి నుంచి పదవ తరగతి వరకూ చదివే పిల్లల సంఖ్య 2018-19లో ప్రైవేట్, గవర్నమెంటు రెండూ కలిపి మొత్తం 70,43,000 మంది అయితే ఈ రోజు 72,27,000 మంది పిల్లలు చదువుతున్నారు. ప్రభుత్వ స్కూళ్లల్లో 2018-19లో ఎన్‌రోల్‌మెంటు 37,21,000 మంది ఉంటే ఈ రోజు 44,39,000 మంది చదువుతున్నారు. అంటే ప్రభుత్వ బడుల్లో చేరేవారి సంఖ్య 7,18,000కి పెరిగింది. ఇదే సమయంలో ప్రైవేటు బడుల్లో చదివే వారి సంఖ్య గతంలో 31,14,000 నుంచి తగ్గి 26,25,000కి పడిపోయింది. అంటే 4.89 లక్షల మంది పిల్లలు ప్రైవేటు నుంచి ప్రభుత్వ బడులకు బదిలీ అయిన పరిస్థితులు లెక్కల్లో కనిపిస్తున్నాయి.

అధ్యక్షా, ఇంతకు ముందు నేను ఏవైతే పలు కార్యక్రమాల గురించి చెప్పానో అవన్నీ మంచిగా మోటివేట్ చేసే కార్యక్రమాలు. నాడు-నేడు అనేది ఒక గొప్ప కార్యక్రమం. పిల్లలు చదువుకుంటున్నారు అన్న పరిస్థితి నుంచి 2009 నుంచి 2019 వరకు పది సంవత్సరాల కాలంలో మన పాలకులు చదువుని కొంటున్నారనే పరిస్థితికి తీసుకు వచ్చారు. పిల్లలకు చదువు రావాలంటే చదువు కొనుక్కునే పరిస్థితికి తీసుకువచ్చారు. ప్రభుత్వ పాఠశాలలను పూర్తిగా నిర్వీర్యం చేశారు. ప్రైవేటుకి పట్టం గట్టారు. మనం ఇటువంటి పరిస్థితులను మారుస్తున్నాం.

సా.4.30

అధ్యక్షా గవర్నమెంటు స్కూల్స్‌ను కార్పొరేట్ స్కూల్స్‌కు దీటుగా తీర్చిదిద్దే విధంగా నాడు–నేడు అనే గొప్ప కార్యక్రమాన్ని అవిర్భవింపజేశాము. రాష్ట్రంలో ఉన్న 57,189 పాఠశాలు, 3,280 ఇతర విద్యకు సంబంధించిన ప్రభుత్వ వసతి గృహాలు వీటన్నింటినీ నాడు–నేడు కార్యక్రమం ద్వారా పూర్తిగా మారుస్తున్నాము. మొదటి విడతగా 15,715 స్కూళ్ల కోసం ఇప్పటికే రూ.3,669 కోట్లను ఖర్చు చేశాం. మన బడి నాడు–నేడు అనే కాన్సెప్టుతో ప్రతి బడిలో కూడా పది రకాల వసతులను మార్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము. వెరీ ఫోకస్‌డ్‌గా స్కూల్స్‌ను అప్‌గ్రేడ్ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము. మొదటి విడతలో ఫర్నీచర్ లేక విద్యార్థులు, టీచర్లు నానా ఇబ్బందులు పడుతూ బండల మీద కూర్చొని పాఠాలు చెప్పడం వినడం వంటి పరిస్థితిని పూర్తిగా మార్చేసి, అన్ని పాఠశాలలకు మంచి బల్లలతో కూడిన ఫర్నిచర్‌ను అందిస్తున్నాము. ప్రతి స్కూల్లోనూ రక్షిత త్రాగునీరు అందించే కార్యక్రమం చేస్తున్నాము. మూడవది, ప్రతి స్కూల్‌కు పెయింటింగ్ వేయించే కార్యక్రమం. నాలుగవది, పాఠశాలల్లో అవసరమైన మరమ్మతులన్నీ పూర్తి చేసే కార్యక్రమం. అయిదవది, ప్రహరీ గోడను ఏర్పాటు చేసే కార్యక్రమం. ఆరవది, నిరంతర నీటి వసతితో కూడిన మరుగుదొడ్లను నిర్మిస్తున్నాము. ఏడవది, ప్రతి క్లాస్ రూమ్‌లోనూ గ్రీన్ చాక్‌బోర్డ్స్‌ను ఏర్పాటు చేస్తున్నాము. ఎనిమిదవది, ప్రతి క్లాస్ రూమ్‌లోనూ ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నాము. తొమ్మిదవది, పరిశుభ్రమైన వాతావరణంలో వంట గది ఉండేలా చూస్తున్నాము. పదవది, ప్రతి స్కూల్లోనూ ఒక ఇంగ్లీషు ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తున్నాము. ఆ ఇంగ్లీష్ ల్యాబ్ ఒక లైబ్రరీ మాదిరిగా ఉంటుంది. అక్కడ ఒక టీవీ ఉంటుంది. ఇంగ్లీషు భాషను పిల్లలకు ఎక్కువగా పరిచయం చేసే విధంగా, ఇంగ్లీషు మూవీస్ ప్రదర్శించడం, ఆ భాష వారికి సులభంగా అర్థమయ్యే విధంగా నేర్పించే ఒక ఇంగ్లీషు ల్యాబ్‌ను కూడా ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేస్తున్నాము.

నాడు–నేడు కార్యక్రమంలో మరొక గొప్ప మార్పు ఏమంటే, ఒక వైపు ప్రతి స్కూల్‌లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను పెంచుకుంటూ, మరోవైపు ఈ స్కూల్స్ అన్నీ సీబీఎస్ఇ ఇంగ్లీషు మీడియం స్కూళ్లగా పూర్తిగా మార్చే కార్యక్రమం కూడా ఇందులో భాగంగా జరుగుతోంది. గవర్నమెంటు స్కూల్స్ అన్నింటినీ ఈ విధంగా వాటి రూపు రేఖలను మార్చి ఇంగ్లీషు మీడియం వైపు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నాం. సీబీఎస్ఇ సిలబస్‌ను తీసుకొస్తూ పాఠశాలల రూపు రేఖలను మార్చే కార్యక్రమం ఒక వైపు జరుగుతుంటే, మరో వైపు తల్లిదండ్రులెవ్వరు ప్రైవేటు స్కూళ్లలో వారి పిల్లలను పంపించేటప్పుడు, ఆ పిల్లలను వారి తల్లిదండ్రులను ప్రైవేటు యాజమాన్యాలు ఎక్స్‌ప్లాయిట్ చేసే పరిస్థితి రాకుండా చూసుకునేందుకు అడుగులు ముందుకు వేశాము.

మన రాష్ట్రంలో మొట్టమొదటిసారి నియంత్రణా కమీషన్‌ను ఏర్పాటు చేశామని సగర్వంగా తెలియజేస్తున్నాను. దీని వల్ల పంచాయతీల్లో, మునిసిపాలిటీలలో ఫీజు ఎంత ఉండాలి? కార్పొరేషన్ స్థాయిలో ఫీజు ఎంత ఉండాలనేది పూర్తిగా నిర్ధారించి అంతకన్నా ఎక్కువ ఫీజులు చార్జ్ చేస్తే, అది పనిషబుల్ క్రైమ్ క్రింద ట్రీట్ చేసే విధంగా చట్టాన్నే తీసుకొచ్చాం. కేజీ నుంచి డిగ్రీ వరకు విద్యా

సాధికారకతను ప్రతి ఒక్కరూ ఒక హక్కుగా పొందేలా అడుగులు వేస్తున్నాము. నాడు–నేడు కార్యక్రమంలో మరొక గొప్ప మార్పు ఏమంటే, ఈ కార్యక్రమం ద్వారా నిర్మించిన/ రెన్నోవేషన్ చేసిన భవనాలను మెయిన్‌టెయిన్ చేసే ఏర్పాట్లు చేస్తున్నాము. ఇందులో టాయిలెట్ల నిర్వహణ అన్నది మోస్ట్ ఇంపార్టెంటు యాస్పెక్ట్. అందుకనే నాడు–నేడు కార్యక్రమం ద్వారా మొత్తం బడి రూపాన్ని మార్చేయడమే కాకుండా, బడికి వచ్చిన పిల్లలు ముఖ్యంగా ఆడపిల్లలు మరియు మహిళా టీచర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు, ప్రతి గవర్నమెంటు స్కూల్లోనూ, కాలేజీలోనూ విద్యార్థుల సంఖ్యను బట్టి, కొత్త టాయిలెట్లను నిర్మించడమే కాకుండా, వాటి నిర్వహణ కోసం అమ్మ ఒడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ఇస్తున్న రూ.15 వేలలో ఒక వెయ్యి రూపాయలు ఆ తల్లులే వారి పిల్లల్ని ఎక్కడైతే చదివిస్తున్నారో ఆ చదువుల బడికి మరుగుదొడ్ల మెయిన్‌టెయిన్స్ కోసం ఫండ్‌గా ఇచ్చే విధంగా మార్పులను తీసుకొచ్చాము. తద్వారా వారి పిల్లలు చదువుకునే బడుల్లో టాయిలెట్లు పరిశుభ్రంగా ఉన్నాయా లేదా అనేది తల్లులకు ప్రశ్నించే అవకాశం ఉంటుంది. తద్వారా జవాబుదారీతనం, ప్రశ్నించే పరిస్థితి రెండు ఏర్పడతాయి. దీని వల్ల మరుగుదొడ్ల మెయిన్‌టెనెన్స్ బాగా జరుగుతుందనే ఉద్దేశంతో ఈ విధంగా చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో టాయిలెట్ల మెయిన్‌టెనెన్స్ ఫండ్ ఉండేలా ఏర్పాటు చేశాము. హెడ్ మాస్టర్ ఆధ్వర్యంలో స్కూల్ కమిటీ సూపర్‌విజన్‌లో బడిలో ఉన్న టాయిలెట్లను మెయిన్‌టెయిన్ చేయడం జరుగుతుంది. ఈ టాయిలెట్ల గురించి ఎందుకు ఇంతగా చెప్పాల్సి వస్తోందంటే, బడుల్లో సరైన టాయిలెట్లు లేకపోవడం వల్లే ఆడపిల్లల్లో 12 నుంచి 23 శాతం మంది చదువులు మానేస్తున్నారని యూనిసెఫ్, డబ్ల్యుహెచ్ఓ అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. అలాగే మరుగుదొడ్ల నిర్వహణ మీద ఖర్చు చేసే ప్రతి ఒక్క రూపాయి వల్ల రూ.34 ఫలితం ఉంటుందని ప్రపంచ బ్యాంకు నివేదికల రూపంలో ఇస్తోంది. టాయిలెట్ల మెయిన్‌టెనెన్స్‌కు ఇంత సిగ్నిఫికెన్సు ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదువులు దాటిన తర్వాత ఇంకా పెద్ద చదువుల్లో కూడా మార్పు రావాలి. ఆ విధంగా హయ్యర్ ఎడ్యుకేషన్‌లో మార్పులు వచ్చే దిశగా అడుగులు వేయడం మొదలు పెట్టాము. పాఠ్యప్రణాళిక మొత్తాన్ని మార్చి జాబ్ ఓరియంటెడ్ కరిక్యులంగా మార్పులు తీసుకొస్తున్నాం. Compulsory apprentice ship తీసుకొచ్చే కార్యక్రమాన్ని కరికులంలో పెడుతూ, స్కిల్ డెవలప్‌మెంట్ కళాశాలలను అనుసంధానం చేస్తూ జిల్లాలో ఉన్న పరిశ్రమలను అనుసంధానం చేస్తూ, ఇవన్నీ జాబ్ ఓరియంటెడ్ కోర్సుల క్రింద మార్చే గొప్ప ప్రయత్నం జరుగుతోంది. డిగ్రీ కళాశాలల్లో చదువులన్నీ ఇంగ్లీషు మీడియం వైపు దారి పట్టేలా మార్పులు తీసుకొస్తున్నాం. ఫస్ట్ టైమ్ ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లో 1వ తరగతి నుంచి డిగ్రీ వరకు బైలింగ్వల్ టెక్ట్స్ బుక్స్‌ను తీసుకొస్తున్నాము. అంటే ఒక చోట ఇంగ్లీషు, ఒక చోట తెలుగు ఉండే టెక్ట్స్ బుక్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చి ఆ దిశగా కరిక్యులమంతా మార్పు చేస్తూ క్రమక్రమంగా కరిక్యులమ్ మొత్తాన్ని మారుస్తున్నాము. ఇదిగాక ఖచ్చితంగా పిల్లలందరూ చదవాలి. 10వ తరగతి, ఇంటర్మీడియట్ స్థాయిల్లో చదవులు మానేస్తే వారి జీవితాలు బాగుపడవు. ఆ చదువులు డిగ్రీ రూపంలోకి మారాలి. డిగ్రీ రూపంలోకి ఆ పిల్లల చదువులు మారితేనే, వాళ్ల బ్రతుకులు

మారతాయి, పేదరికం నుంచి బయటపడే పరిస్థితి వస్తుందనే ఒక గొప్ప ఆలోచనతో, ఏకంగా అప్పట్లో నాన్నగారు పూర్తి ఫీజు రియింబర్స్‌మెంటు అనే విధానాన్ని తీసుకు రావడం, నాన్నగారు చనిపోయిన తర్వాత ఆ పథకాన్ని పూర్తిగా నీరుగారుస్తూ తర్వాత అధికారంలోకి వచ్చిన పాలకులు భ్రష్టు పట్టించే కార్యక్రమం చేసిన పరిస్థితులను పూర్తిగా మారుస్తూ నాన్నగారు ఒక అడుగు ముందుకేస్తే నేను నాలుగడుగులు ముందుకేసే విధంగా ప్రయత్నిస్తున్నాను.

సా.4.40

దీనిలో భాగంగా జగనన్న విద్యా దీవెన పథకాన్ని రూపొందించాము. ఉన్నత చదువులు చదివే విద్యార్థుల కోసం జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా నూటికి నూరు శాతం ఫీజు రీయింబర్స్‌మెంటు చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము. అంతేగాక, విద్యా దీవెన పథకం ద్వారా చేసిన గొప్ప మార్పు ఏమిటంటే, గతంలో కళాశాల యాజమాన్యాలకు ఒక సంవత్సరానికి పైగా బకాయిలు పెట్టేవారు. సంవత్సరానికి పైగా బకాయిలు పెడితే ఆ కళాశాలల్లో పనిచేసే లెక్చరర్లకు ఆయా యాజమాన్యాలు జీతాలు ఎలా చెల్లిస్తాయి? ఆ లెక్చరర్ల క్వాలిటీ ఏ విధంగా ఉందని ఎవరు పర్యవేక్షిస్తారు? గతంలో ఆ కళాశాలల్లో ల్యాబ్‌లు, కంప్యూటర్లు లేకపోయినా ప్రశ్నించేవారు కూడా ఎవరూ ఉండేవారు కాదు. ప్రభుత్వం నుంచి కళాశాలలకు ఫీజులే సంవత్సరం తర్వాత చెల్లించేవారు కాబట్టి దేని గురించీ ప్రశ్నించే హక్కు కూడా ఎవరికీ ఉండేది కాదు. ఏ కళాశాలకూ ఎటువంటి బకాయిలు లేకుండా ప్రతి మూడు నెలలకు ఒకసారి విద్యార్థుల తల్లుల ఖాతాల్లోనే డబ్బును జమచేసి, ఆ తల్లులే నేరుగా వెళ్లి ఫీజును చెల్లించే గొప్ప పరిస్థితిని మనం తీసుకువచ్చాము. విద్యార్థి తల్లి డైరక్టుగా ఆ కళాశాలకు వెళ్లి ఫీజు చెల్లిస్తుంది కాబట్టి ఆ కళాశాలలో ఉన్న పరిస్థితుల గురించి, వసతుల గురించి ఆ తల్లి స్వయంగా ప్రశ్నించగలుగుతుంది. అక్కడ ఏదైనా బాగా లేకపోతే ఆమె స్వయంగా అడగగలుగుతుంది. పిల్లలు ఎలా చదువుతున్నారని ఆమె స్వయంగా వాకబు కూడా చేయగలుగుతుంది. ఈ విధమైన గొప్ప మార్పును విద్యా దీవెన పథకం ద్వారా మనం తీసుకువచ్చాము. దీనిలో భాగంగా చివరి త్రైమాసికానికి సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంటును కూడా తేది.29.11.2021నాటికి చెల్లిస్తామని సగర్వంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ ఒక్క జగనన్న విద్యా దీవెన పథకానికే రూ.5573కోట్లు ఖర్చు చేశాం. జగనన్న వసతి దీవెన పథకాన్ని ప్రవేశపెట్టి గతంలో కంటే ఇంకా మెరుగ్గా అమలు చేస్తున్నాము. నాన్న గారు ఒక అడుగు వేస్తే, జగన్ రెండడుగులు వేస్తాడని చెప్పడానికి ఇదొక నిదర్శనం. ఉన్నతమైన చదువులు చదవాలంటే పాఠశాలలు, కళాశాలలు గ్రామాల్లో లేదా వారి ఇంటి వద్ద ఉండవు. విద్యార్థులు ఎక్కడికో వెళ్లి చదువుకోవలసిన పరిస్థితి ఉంటుంది. ఒక ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే విద్యార్థికి హాస్టల్ వసతి మరియు మెస్ ఛార్జీల కోసం సంవత్సరానికి రూ.20వేలు కూడా చెల్లించలేని తల్లిదండ్రుల పరిస్థితిని గమనించి విద్యార్థుల హాస్టల్ మరియు వసతి ఛార్జీలు భరించడం కోసం జగనన్న వసతి దీవెన

పథకాన్ని అమలు చేస్తున్నాము. 15.57లక్షల మంది విద్యార్థులకు మేలుచేస్తూ ఇప్పటివరకూ రూ.2270కోట్లు ఈ పథకం ద్వారా ఖర్చు చేశామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి సంవత్సరం రెండు వాయిదాల్లో ఐ.టి.ఐ. విద్యను అభ్యసించే విద్యార్థులకు రూ.10వేలు, పాలిటెక్నిక్ విద్యను అభ్యసించే విద్యార్థులకు రూ.15వేలు, ఇంజనీరింగ్, డిగ్రీ మరియు ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు రూ.20వేల చొప్పున హాస్టల్ వసతి, భోజన ఖర్చుల కోసం జగనన్న వసతి దీవెన పథకాన్ని ఈ రోజు అమలు చేస్తున్నాము. ఒక కుటుంబంలో ఎంత మంది చదువుకున్నా ఒక్కరిని కూడా వదిలి పెట్టకుండా అందరికీ వసతి దీవెన మరియు విద్యా దీవెన పథకాలను అమలు చేస్తున్నాము. ఈ మొత్తాన్ని తల్లుల ఖాతాల్లోనే నేరుగా జమ చేస్తున్నాము.

అధ్యక్షా, అమ్మ ఒడి లేదా వసతి దీవెన పథకం ద్వారా ఇచ్చే డబ్బులను తల్లులు వారి పిల్లలకు మరింత ఉపయోగపడే విధంగా వారు ల్యాప్‌టాప్‌ల కోసం కన్‌వర్ట్ చేసుకోవాలనుకుంటే ఆ అవకాశం కూడా కల్పించాము. వచ్చే సంవత్సరం నుంచి మరో ప్రత్యామ్నాయాన్ని కూడా ఇవ్వబోతున్నాము. 9 నుంచి 12వ తరగతి వరకూ లేదా ఇంజనీరింగు, డిగ్రీ చదివే పిల్లలు వచ్చే సంవత్సరం అమ్మ ఒడి డబ్బులకు బదులుగా ల్యాప్‌టాప్ కావాలని అడిగితే మనం చెప్పిన స్పెసిఫికేషన్ల ప్రకారం ఒక ల్యాప్‌టాప్ మార్కెట్‌లో రూ.25వేల నుంచి రూ.27వేల ధర ఉంది. మనం బల్క్ ఆర్డర్ ఇస్తాము కాబట్టి ఆ రేటు సుమారు రూ.18500లకు వస్తుందని భావిస్తున్నాము. టెండర్లు, రివర్స్ టెండర్ల ప్రక్రియ ద్వారా తక్కువ ధరకే మనం ల్యాప్‌టాప్‌లు కొనుగోలు చేసే అవకాశముంది. వాటి నాణ్యత విషయంలో కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఏదైనా ల్యాప్‌టాప్ సరిగా పనిచేయకపోతే ఆ ల్యాప్‌టాప్‌ను ఆ విద్యార్థి గ్రామ సచివాలయంలో ఇస్తే వారం రోజుల్లోనే ఆ ల్యాప్‌టాప్‌ను రీప్లేస్ చేసే విధంగా షరతులు విధిస్తున్నాము. కాబట్టి తక్కువ రేటులో మంచి నాణ్యత కలిగిన ల్యాప్‌టాప్‌లు వస్తాయి.

అధ్యక్షా, 4 జిబి ర్యామ్, 500 జిబి స్టోరేజి, ఇంటెల్ లేదా దానికి సమానమైన ప్రాసెసర్, విండోస్ 10 ఆపరేటింగ్ సిస్టమ్, విండోస్ 365 స్టూడెంట్ వెర్షన్ మొదలైన స్పెసిఫికేషన్లు ఉన్న ల్యాప్‌టాప్‌ల కోసం టెండర్ల ప్రక్రియను ప్రారంభించాము. ఇవే స్పెసిఫికేషన్లు కలిగిన ల్యాప్‌టాప్‌ల కోసం అమెజాన్‌లో చూస్తే సుమారు రూ.25వేల నుంచి రూ.27వేల వరకూ రేటు కనపడుతోంది. మనకు రూ.18,500లకే వస్తుందని ఆశిస్తున్నాము. విద్యా రంగంలో ఇటువంటి గొప్ప మార్పులను మన ప్రభుత్వం తీసుకురావడం వల్ల భవిష్యత్తులో ప్రతి పిల్లవాడు పోటీ ప్రపంచంలో తట్టుకుని నిలబడి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యువతీ యువకులు ఎక్కడికి వెళ్లినా ఉద్యోగం సంపాదించుకోగలరనే గొప్ప ఆశతో, నమ్మకంతో ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగింది.

అధ్యక్షా, ఇటీవల ఎయిడెడ్ విద్యా సంస్థల గురించి కొంతమంది రకరకాలుగా ప్రచారం చేస్తున్నారు. మనం మంచి చేయడానికి ప్రయత్నిస్తుంటే ఆ మంచిని వక్రీకరించి, అన్యాయం చేస్తున్నట్లుగా, తప్పు జరుగుతున్నట్లుగా ఒక తప్పుడు ప్రచారం చేయడం జరుగుతోంది. చంద్రబాబు నాయుడు గారికి ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలు, TV5 వంటి టెలివిజన్ ఛానల్ ఉన్నాయి. కాబట్టి ఒకే అబద్ధాన్ని వీరందరితో పదే పదే చెప్పిస్తూ అది వాస్తవమే అన్నట్లుగా చంద్రబాబు నాయుడు గారు నమ్మించగలడు.

సా.4.50

అధ్యక్షా, ఎయిడెడ్ విద్యా సంస్థల విషయంలో మనం మంచి చేయడం కోసం తీసుకొచ్చాము. ఎయిడెడ్ స్కూల్స్, కాలేజీలు నడుపుతున్న యాజమాన్యాలకు మంచి జరగాలని, అక్కడ పనిచేస్తున్న టీచర్లకు, అక్కడ చదువుతున్న పిల్లలకు కూడా మంచి జరగాలనే ఒక దృక్పథంతోనే తీసుకురావడం జరిగింది తప్ప చెడు చేయాలనే ఆలోచన ఎప్పుడూ చేయలేదు. వీటి విషయంలో క్లారిటీ ఇవ్వడం కోసం కాస్త సమయం తీసుకుంటాను. ఎయిడెడ్ విద్యా సంస్థల యజమానులు, టీచర్లు, విద్యార్థులు, వీళ్లందరికీ మంచి చేసేందుకు, ఎయిడెడ్ విద్యా సంస్థల స్థాపన లక్ష్యాలను చేరుకునేందుకు మన ప్రభుత్వం తరఫున వారికి ఆపన్న హస్తం అందించి సహాయ పడుతుందంటే దానిని కూడా ప్రతిపక్షం తప్పు పట్టి అపోహలను, సత్యదూరమైన మాటలను ప్రచారం చేసింది. ఆ సంస్థలకు ప్రభుత్వం వ్యతిరేకం అని రాజకీయాలు కూడా మొదలుపెట్టారు. ఇక్కడ ఎయిడెడ్ సంస్థలకు సంబంధించిన వాస్తవాలను మరోసారి సభ ముందు ఉంచుతున్నాను. గతంలో ఈ ఎయిడెడ్ సంస్థలు ఏవైతే ఉన్నాయో, డబ్బు ఉన్నవారు, ఆస్తిపాస్తులున్నవారు తమ పేర్లు చిరస్థాయిగా నిలబడిపోవాలని చారిటీ కింద వాళ్ల పేర్లతో భవనాలు నిర్మించారు. It could be for generations together. దశాబ్దాలుగా ఆ పెద్దవాళ్లు, వాళ్ల పేరు చిరస్థాయిగా నిలబడిపోవాలని, అప్పట్లో ఆస్తిపాస్తులు బాగా ఉన్నవాళ్లు ఈ భవనాలు కట్టారు. వాటిలో ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలలు పెట్టడం జరిగింది. తరవాతి కాలంలో భవనాలు పాతపడిపోవడం, వాటిని చూసుకోవడం కూడా కష్టమైన పరిస్థితుల్లో, ఈ పాఠశాలలు, కళాశాలలు నడపాలన్నది ఖర్చుతో కూడిన వ్యవహారంగా మారింది. భవనాలను మెయిన్‌టెయిన్ చేయకపోతే శిథిలావస్థకు చేరుకుంటాయి.

ఇంకో వైపు ప్రభుత్వాలు కూడా గడిచిన 20, 25సంవత్సరాలుగా ఎయిడెడ్ పోస్టులను భర్తీ చేయడం లేదు. 20, 25సంవత్సరాలుగా various Governments have stopped funding further aid to anybody who is wanting fresh aid. So, aided posts అయిపోతే ఆ పోస్టులను మళ్లీ ఇవ్వడం ప్రభుత్వం మానేసింది. ఆ పోస్టులో మళ్లీ టీచర్‌ను పెట్టుకోవాలంటే ఆ టీచర్‌కు ఈ యాజమాన్యాలే జీతాలిచ్చి, వాళ్లతో చదువులు చెప్పించాలి. ఆ భారం కూడా ఒక వైపు పెరుగుతూ వస్తుంది. యాజమాన్యాలే టీచర్లను నియమించుకుని ఎయిడెడ్ స్కూల్స్‌ను నడపాల్సిన పరిస్థితి

వచ్చింది. ఎందుకంటే 20, 25సంవత్సరాల నుంచి ప్రభుత్వం నిధులు ఇవ్వడం ఆపేసింది, ఆ టీచర్లు రిటైర్ అయిపోతున్న కొద్దీ ప్రభుత్వం కొత్త పోస్టులను ఇవ్వడం లేదు కాబట్టి యాజమాన్యాలు టీచర్లను వాళ్లంతట వాళ్లే నియమించుకుని ఎయిడెడ్ పాఠశాలలను నడుపుకొనే పరిస్థితి వచ్చింది. ఈ దశలో ఎయిడెడ్ పాఠశాలలను, కళాశాలలను నడపడానికి మళ్లీ డబ్బులు పెట్టాల్సిన పరిస్థితి. ఇవి చారిటీ విద్యా సంస్థలు కాబట్టి ఈ విద్యా సంస్థలను నడిపేందుకు అవసరమైన సమయాన్ని యాజమాన్యంలోని వ్యక్తులు కేటాయించాలన్నా కూడా కష్టమైన వ్యవహారమే. పిల్లలను చూసుకోండని చెప్పడం సులభం. కానీ, ఆ పిల్లలు కూడా దీంట్లో నిధులు వచ్చేవి కాదు కాబట్టి వాళ్ల సమయాన్ని దీని కోసం కేటాయించడం కష్టం. అటువంటి పరిస్థితులు చాలాచోట్ల కనిపిస్తున్నాయి.

అధ్యక్షా, ఇటువంటి పరిస్థితిలో ఒక విధానపరమైన నిర్ణయం తీసుకున్నాము. ఈ సంస్థల వ్యవహారాలను దగ్గరుండి చూసుకుంటేనే ఆ స్కూల్స్ బాగా నడుస్తాయి, చూసుకోకపోతే అవి కూడా నడవని పరిస్థితి. ఒక వైపున చారిటీ చేస్తూ, ఖర్చులు పెరుగుతూ, మరొక వైపున ఆదాయం లేకుండా భారమైన పరిస్థితుల్లో ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలలు నడుస్తోన్న పరిస్థితులు. ఈ కారణాలే ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలలు పూర్తిగా నిర్వీర్యం అయ్యేందుకు దారి తీశాయి. భవనాలన్నీ శిథిలావస్థకు చేరాయి. రిటైర్డ్ టీచర్ల స్థానంలో కొత్తవారిని నియమించుకోవడం కూడా యాజమాన్యాలకు ఖర్చుతో కూడిన వ్యవహారంగా మారింది. ఒకవేళ టీచర్లను పెట్టినా క్వాలిటీ లోపిస్తుంది.

మరో వైపు ఇదే ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లు తమను ప్రభుత్వంలో భాగంగా గుర్తించి విలీనం చేయాలని చాలా కాలంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. ఎయిడెడ్ పాఠశాలలన్నీ శిథిలావస్థకు చేరుతున్నాయి కాబట్టి ప్రభుత్వంలో భాగం కానీయకుండా తమ కడుపులు కొడతున్నారని ఆ టీచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితులు. ఈ నేపథ్యంలో, ఎయిడెడ్ విద్యా సంస్థల వెనుక ఉన్న ఉద్దేశం ఏమంటే వాళ్ల పేర్లు చిరస్థాయిగా ఆ భవనాల మీద ఉండిపోవడం. That is what anybody would want. ఆ వెనుక ఉన్న ఉద్దేశాల రక్షణకు, ఎయిడెడ్ యాజమాన్యాలకు సహాయకారిగా, స్వచ్ఛందంగా కొన్ని అవకాశాలను ప్రభుత్వం కల్పించింది. నడపలేని పరిస్థితిలో ఉన్న విద్యా సంస్థలను ఉన్నది ఉన్నట్టుగా ప్రభుత్వానికి అప్పగిస్తే, వారి పేరే పెట్టి నాడు–నేడులో భాగంగా శిథిలావస్థకు చేరుకున్న ఆ పాఠశాలలను, కళాశాలలను బాగుచేసి, విద్యార్థులకు సరిపడా టీచర్లను కూడా భర్తీ చేసి, చారిటీ కింద పెట్టిన విద్యా సంస్థల దాతల పేర్లను కూడా అదే పాఠశాలల్లో కొనసాగించి, ఎయిడెడ్ విద్యా సంస్థల స్థాపన లక్ష్యాలను చేరుకునేందుకు అందిస్తున్న తోడ్పాటులో భాగమే ఇది.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఈ సంస్థలను నడుపుతున్నవారికి సహాయంగా నిలిచే కార్యక్రమం ఇది. ఎయిడెడ్ టీచర్లను ప్రభుత్వంలో భాగం అయ్యేలా చూడాలంటూ డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో వారి డిమాండ్‌ను కూడా పరిగణలోకి తీసుకుని, వారిని సరెండర్ చేసి ప్రైవేటుగా నడుపుకోవచ్చు, రెగ్యులేటెడ్ ఫీ స్ట్రక్చర్ ఎలాగూ ఉంది. ఆ రెగ్యులేటెడ్ ఫీ స్ట్రక్చర్ ద్వారా వారు ప్రైవేటుగా కూడా నడుపుకోవచ్చు. లేదా, ఇప్పుడు ఉన్నది ఉన్నట్టుగా యథాతథంగా కూడా వాళ్లు నడుపుకోవచ్చు. There is no force from the Government. ఇప్పటికే ప్రభుత్వంలో విలీనానికి అంగీకారం తెలిపిన ఎయిడెడ్ విద్యా సంస్థలకు కూడా ఇంకొక ఆప్షన్ ఇచ్చాం. "పొరపాటున మేము ఇచ్చాం, వెనుకకు తీసుకోవాలనుకుంటున్నామని చెబితే కూడా, దానికి కూడా మాకేం అభ్యంతరం లేదని, తిరిగి వాళ్ల నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటామంటే అది కూడా వారు చేయొచ్చు" అని కూడా చెప్పాము. ప్రభుత్వం దీనికి కూడా అవకాశం కల్పించింది. యథాతథంగా వాళ్ల విద్యా సంస్థలను వారు నడుపుకోవచ్చని కూడా చెప్పాము. ఎయిడెడ్ విద్యా సంస్థల యజమానులకు, అందులో పనిచేస్తున్న టీచర్లకు, విద్యార్థులకు మంచి చేయాలని, మెరుగైన స్కూల్స్‌గా వాటిని తీర్చిదిద్ది నడపాలనే ఉద్దేశంతో ఆప్షన్ వారు వినియోగించుకోవచ్చునని వారికి అందుబాటులోకి తీసుకొచ్చాం. ఇదీ దీని ఉద్దేశం మరియు మార్గదర్శకం అని చెబుతున్నాను. దీంట్లో ఎక్కడ తప్పుందని అడుగుతున్నాను. మంచి చేయడానికి సంకల్పించినా దానిని కూడా వక్రీకరించి, రాజకీయాలు చేసి, అధ్వాన్నమైన పరిస్థితిలో ఈ వ్యవస్థ ఉంటే రాష్ట్రం ఏ రకంగా బాగుపడుతుందో ఒకసారి ఆలోచన చేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, రెండు మాటలతో నా ప్రసంగాన్ని ముగిస్తాను. చదువే అసలైన ఆస్తి – చదువే నిజమైన సంపద. వచ్చే తరం నిలబడడానికి, గెలవడానికి కావాల్సిన చదువును ప్రతి ఒక్క పాపకు, బాబుకు ఇవ్వాలన్న ఉద్దేశంతో, వచ్చే తరం పోటీ పడాల్సింది ప్రపంచంతోనే అన్న నిజాన్ని గుర్తు పెట్టుకుని విద్యా విధానంలో ఈ మార్పులు తీసుకొస్తున్నాం. దేవుడి దయతో, ప్రజలందరి చల్లని దీవెనలతో ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో మంచి చేయగలిగాము. ఎంతమంది ఎన్ని కుళ్లు, కుతంత్రాలతో పన్నాగాలు పన్నినా మంచే జరుగుతుంది. దేవుడు ఆశీర్వదిస్తాడని చెప్పి సంపూర్ణంగా నమ్ముతూ సెలవు తీసుకొంటున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరుస్తూ, జై జగన్ అన్నారు)

సా.5.00

MR.SPEAKER: Now, I would like to make some announcements.

ANNOUNCEMENT-1

"I am to announce to the House that I have received the following message from the Hon'ble Chairman, Andhra Pradesh Legislative Council.

In accordance with Rule-147 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I return herewith a copy of the following

Bills as passed in the Andhra Pradesh Legislative Assembly at its sitting held on 25th and 26th November, 2021 and transmitted to the Andhra Pradesh Legislative Council for its consideration.

I also state that the Andhra Pradesh Legislative Council has passed the said Bills on 26th November, 2021 without any amendments".

a) The Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2021. (L.A.Bill No.29 of 2021)
b) The Andhra Pradesh Goods and Services Tax (Amendment) Bill, 2021. (L.A.Bill No.30 of 2021)
c) The Andhra Pradesh Road Development Corporation (Amendment) Bill, 2021. (L.A.Bill No.31 of 2021)
d) The Andhra Pradesh Appropriation (No.4) Bill, 2021. (L.A. Bill No. 32 of 2021) (Money Bill)
e) The Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2021. (L.A.Bill No.33 of 2021) (Money Bill)

ANNOUNCEMENT-2

"I am to announce to the House that the Answers pertaining to 21 starred questions and 2 unstarred questions which were not included in the Business till 26th November, 2021 the last day of the present session are placed on the Table of the House and they shall form part of the proceedings of the House".

ANNOUNCEMENT-3

"I am to announce to the House that the Ministers concerned are hereby directed to furnish the replies directly to the Members for the remaining Starred and Unstarred questions and to the notice under Rule-344 which were admitted and communicated to the Departments for which answers have not been furnished".

Now, I would like to present the current session statistics.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
STATISTICS FOR THE SEVENTH SESSION
FROM 18-11-2021 TO 26-11-2021

1.	No. of days for which the Assembly sat	::	7
2.	No. of Hours for which the Assembly worked	::	34 Hours 50 Minutes
3.	Starred Questions answered orally	::	41
4.	Starred Questions placed on the Table of the House	::	21
5.	Unstarred Questions placed on the Table of the House	::	02
6.	Short Notice Questions placed on the Table of the House	::	Nill
7.	Statements made by the Minsters	::	02
8.	No. of Bills Introduced	::	26
9.	No. of Bills Passed	::	26

10.	No. of Speeches made by the Members	::	96
11.	Reports presented C&AG	::	01
12.	Short Discussions	::	05
13.	Government Resolutions	::	02

PARTY POSITION IN THE ASSEMBLY AS ON 26.11.2021

1.	YSR Congress Party	:::	151
2.	Telugu Desam Party	:::	23
3.	Janasena Party	:::	01
	Total	**:::**	**175**

Now, with the consent of the House, I adjourn the House sine die.

(Then the House adjourned at 5.05 p.m. sine die.)